ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
3-7-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 153, పేజీలు : 10+4 వెల : 6.50

నేడు మోడీ అధ్యక్షతన పూర్తి కేబినెట్ సమావేశం 5లో

మొసలితో మేయర్ వివాహం: దక్షిణ మెక్సికోలో వింత ఆచారం

## సన్నకారు రైతులకు

# ప్రభుత్వ ఖర్చుతో బోర్లు

### పవన విద్యుత్‌ను వినియోగించే దిశగా చర్యలు

### వ్యవసాయానికి భారీ విద్యుత్ రాయితీలు

### బోరుబావులకు ఉచిత విద్యుత్ మోటార్లు: సిఎం జగన్



**విజయవాడ, జులై2, పభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే క్రమంలో పలు చర్యలు చేపట్టింది. తొమ్మిదిగంటలపాటు వ్యవసాయ అవసరాల కోసం విద్యుత్తు సరఫరాను అందిస్తోంది. దీంతో పాటుగా బోరు బావులకు ఉచితమోటార్లు ఏర్పాటు చేస్తోంది. రైతులకు భారీగా విద్యుత్తు రాయితీలు అందిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనుబంధసేద్యపు పథకాలను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ క్రమంలో వ్యవసాయానికి సాగునీటి అవసరాలకు అనుగుణంగా బోరు బావుల ఏర్పాటుకు పూర్తి సహకారాన్ని అందిస్తోందన్నారు. వ్యవసాయబావులకు ఉచిత విద్యుత్తును అందించే విషయంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి పనిచేస్తోందని సిఎం జగన్ వెల్లడించారు. ఖరీఫ్ సీజనులో వ్యవసాయ అవసరాలకు సంబంధించి విద్యుత్తు సరఫరాకు ఎటువంటిఆటంకం ఉండకూడదన్నారు. వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్తు, బోరుబావుల ఏర్పాటు ఇతర ప్రయోజిత అంశాలపై సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసినట్లు ప్రభుత్వ సమాచార,ప్రసార మాధ్యమాల శాఖ. తొమ్మిది గంటలపాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని కచ్చితంగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.

ఇప్పటికే అమలులోకి వచ్చిన ఈ వాగ్దానాన్ని నిరాటంకంగా ముందుకు తీసుకుని పోతామన్నారు. ఈ దశలోనే నాణమైన విద్యుత్తును అందించడానికి కీలక చర్యలు చేపట్టామన్నారు. ఉచిత విద్యుత్తు, మోటార్లు బిగింపు, రైతులకు అవగాహన తదితర అంశాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా వ్యవహరించాలని అధికారులకు సీఎం జగన్ కీలక ఆదేశాలను జారీ చేసారు. 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ పనులు వేగవంత కావాలన్నారు. పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు, రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు. ≫2



ఆదివారం మహారాష్ట్ర డిప్యూటీ సిఎంగా ప్రమాణంచేసిన అజిత్ పవార్‌తో గవర్నర్ రమేష్ బైస్, సిఎం షిండే, డిప్యూటీ సిఎం ఫడ్నవీస్

### శరద్ పవార్‌పై అజిత్ తిరుగుబాటు

# షిండే కేబినెట్‌లో డి.సిఎంగా ప్రమాణం

మరో 8 మంది అజిత్ గ్రూపు ఎన్సీపి ఎమ్మెల్యేలకు సైతం మంత్రి పదవులు

మహారాష్ట్రలో ఆకస్మిక రాజకీయ పరిణామాలు

అజిత్‌ను ద్రోహిగా అభివర్ణించిన శరద్ 2లో

# తెలంగాణలోనూ కర్ణాటక ఫలితాలు ఖాయం




- బిఆర్ఎస్ ముమ్మాటికి బిజెపి బి టీం
- ఆ పార్టీని పిలిస్తే మేం రామని ముందే చెప్పాం
- అందుకే విపక్ష భేటీకి కెసిఆర్‌ను ఆహ్వానించలేదు
- కాంగ్రెస్ రాగానే రూ. 4వేలు పింఛన్
- పార్టీని వీడినవారు తిరిగి రావచ్చు
- ఖమ్మం జనగర్జన సభలో రాహుల్

**ఖమ్మం, జులై 2, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ముమ్మాటికీ బిజెపికి బంధువుల పార్టీనేనని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. బిజెపికి బీ టీమ్‌గా బీఆర్ఎస్ మారిందని అందుకే ఇటీవల జరిగిన విపక్షాల సమావేశానికి ఆ పార్టీని ఆహ్వానించలేదని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన తెలంగాణ జనగర్జన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన విపక్షాల సమావేశానికి బిఆర్ఎస్‌ను ఆహ్వానిస్తే ఆ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ హాజరుకాబోదని తేల్చి చెప్పామని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని తన జాగీరుగా మార్చుకొని రాజుగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన ప్రతీ అక్రమానికి ప్రధాని మోడీ ఆశిస్సులు మెండుగా ఉన్నాయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాల నుండి లిక్కర్ స్కామ్ వరకు అన్నీ తెలిసి కూడా మోడీ కెసిఆర్‌ను కాపాడుతుండడం వారి స్నేహానికి నిదర్శనమన్నారు. మోడీ చేతిలో రిమోట్‌లా కెసిఆర్ మారారని రైతు బిల్లు విషయంలో పార్లమెంట్ సాక్షిగా ఇది రుజువైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేయూత పేరుతో వృద్ధులకు, వితంతువులకు రూ.4వేలు పింఛను ఇస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. పోడు భూములన్నీ పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కర్ణాటకలో మాదిరిగా తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. భారత్ జోడో యాత్ర తర్వాత తెలంగాణకు రావడం సంతోషంగా ఉందన్నారు. దేశాన్ని ఏకం చేసేందుకు జోడో యాత్ర చేశానని, ప్రజల్లో విద్వేషం తొలగించే ప్రయత్నం చేశానని తెలిపారు. అది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమన్నారు. బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన పొంగులేటి శ్రీనివాసరెడ్డిని స్వాగతిస్తున్నామన్నారు. పొంగులేటి పులిలా పోరాడుతున్నారని కొనియాడారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఖిల్లా అని, ఇక్కడి ప్రజల మనసుల్లో , రక్తంలో కాంగ్రెస్ ఉందన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకున్న భట్టి విక్రమార్కకు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కావాలని తెలంగాణ.. పేదలు, రైతులందరికీ స్వప్నమన్నారు. తొమ్మిదేళ్ల పాటు ఆ కలను బీఆర్ఎస్ ధ్వంసం చేసిందన్నారు. బిఆర్ఎస్ అంటే బిజెపి ≫2

# 12న రాష్ట్ర కేబినెట్ భేటీ

**విజయవాడ, జులై 2, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం ఈనెల12న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన జరుగుతుంది, సచివాలయంలోని మంత్రివర్గ సమావేశ ప్రాంగణంలో ఉదయం 11గంటలకు మంత్రి వర్గం బేటీ అవుతుంది.

సమావేశంలో అజెండాలో చేర్చాల్సిన అంశాలకు సంబంధించిన ప్రతిపాదనల్ని ఈ నెల 10 ఉదయం 11గంటల్లోగా సాధారణ పరిపాలనాశాఖలోని సంబంధిత విభాగానికి అందజేయాలని వివిధ శాఖ ముఖ్యకార్యదర్శులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసారు. ఈ అంశాలలో గత నెల 7వ తేదిన జరిగిన పలు తీర్మానాలకు సంబంధించి ఆర్డినెన్స్ జారీతో పాటు, వివిధ నూతన సంక్షేమ పథకాలకు సంబంధించిన తీర్మానాలను చేసే అవకాశం ఉందంటున్నారు. పాలనా పరంగా పలు అంశాలపై చర్చించే అవకాశం ఉంది.






## నడక మార్గంలో భక్తులకు

# మరింత భద్రత

### చిరుతలకదలికలపై 500 సిసి ట్రాప్‌కెమెరాలు

### భక్తులు గుంపులుగా నడిచేలా చర్యలు

**పి.పద్మనాభమ్/తిరుమల:** నిత్యం కాలినడకన తిరుమలకు వచ్చే భక్తుల భద్రతకు తిరుమల తిరుపతి దేవస్థానం పూర్తిస్థాయి రక్షణ చర్యలు చేపట్టింది. తిరుమలకు చేరుకునే నడకమార్గాలు శేషాచలం అటవీప్రాంతంలో కొండలకు ఆనుకుని వుండటంతో ఏనుగులు, చిరుత పులుల సంచారంతో భక్తులు హడలిపోతున్నారు. తరచూ భక్తులపై దాడిచేస్తున్న సందర్భాలు ఉన్నాయి. గతనెలలో కర్నూలు ఆదోనిపట్టణానికి చెందిన మూడేళ్ల కౌశిక్ తల్లి దండ్రులు, కుటుంబసభ్యులతోకలసి అలిపిరి మెట్లమార్గంలో నడచివస్తుండగా ఏడవ మైలు వద్ద అటవీప్రాంతం నుండి వచ్చిన ఏడాదివయస్సున్న చిరుతపులిపిల్ల బాలుడిపై దాడిచేసి లాక్కెళ్ళడం, స్థానికులు, పోలీసులు కేకలతో రాళ్లతో దాడిచేస్తూ వెంబడించడంతో చిరుత బాలుడ్ని వదిలిపరారైన విషయం సంచలనం రేకెత్తించింది. చిరుత దాడిలో తీవ్రంగా గాయపడిన బాలుడికి టిటిడి పద్మావతి హృదయాలయంలో మెరుగైన వైద్యం అందించి డిశ్చార్జ్ చేశారు. బాలుడిపై దాడిచేసిన చిరుతను కొన్ని గంటల వ్యవధిలోనే బంధించారు. అయితే కాలినడక మార్గంలో చిరుతపులుల బారి నుండి భక్తులను రక్షించడానికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేకచొరవ తీసుకున్నారు. గతంలో చిరుతలు దాడిచేసిన ఘటనలు, ఏసందర్భంలో, ఎటునుంచి వచ్చాయనేది అధ్యయనం చేశారు. తరచూ చిరుతలు దాడిచేయడాన్ని తీవ్రంగా ≫2

## నేడు బెంగళూరుకు

# రాష్ట్రపతి రాక

### గిరిజన మహిళలతో భేటీ

**బళ్లారి, జూలై2, ప్రభాతవార్త:** భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్మ సోమవారం కర్ణాటక పర్యటనకు రానున్నారు. రాష్ట్రపతి రాక కోసం ఇప్పటికే అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలో విశేష దుర్భర గిరిజన సముదాయాల అభివృద్ధికై కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు, చామరాజనగర్, కొడగు, ఉడిపి, దక్షిణ కన్నడ జిల్లాలలో ఉన్న గిరిజనతెగకు చెందిన మహిళలతో వారు సాధించిన సాధనల గురించి భేటీలో రాష్ట్రపతి పాల్గొంటారని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి, యువజనసేవలు, క్రీడాశాఖ మంత్రి, బళ్లారి జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. బెంగళూరులోని రాజభవన్ బ్యాంక్వెట్ హాలులో సోమవారం సాయంత్రం 7 గంటల నుంచి 7.30 గంటల వరకు రాష్ట్రపతి ద్రౌపదిముర్మ గిరిజన మహిళామణులతో సంవాద కార్యక్రమంలో పాల్గొని వారి సంప్రదాయం, ఆచార వ్యవహారాలు, జీవనవిధానం, ప్రకృతి, పరిసరాలు కాపాడేతీరు గురించి రాష్ట్రపతి తెలుసుకుంటారని మంత్రి నాగేంద్ర తెలిపారు. ఇదొక విశిష్ట కార్యక్రమం అని, స్వయంగా రాష్ట్రపతి కర్ణాటకలోని గిరిజనులతో మమేకమై వారితో ఇష్టపూర్వకంగా కలిసిమెలిసి సమాలోచనలు జరుపుతారని, కర్ణాటక గిరిజన ప్రజలకు ఇదొక సువర్ణావకాశమని తెలిపారు. ఇదే సందర్భంలో కర్ణాటక రాష్ట్ర గిరిజన పరిశోధన సంస్థ నుంచి పలు విశేషతలను రాష్ట్రపతికి వివరిస్తారని, జేనుకురుబ, కొరగ సమాజానికి చెందిన కొందరిని కూడా ఈ రాష్ట్రపతితో జరిగే చర్చాగోష్టిలో పాల్గొనేందుకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం అతి దుర్భర సముదాయాలైన జేనుకురుబ, కొరగ సమాజానికి చెందిన సుమారు 50,870 మంది ఉన్నారు. వారి సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర యోజనలతో ఎస్టీవర్గాల సంక్షేమశాఖ అనేక యోజనలు రూపొందించడం జరిగిందన్నారు.



ఆదివారం సబర్మతివద్ద 'అక్షర్ రివర్ క్రూయిజ్'ను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# విజయవాడ డివిజన్‌లో 23 రైలు స్టేషన్లు మూసివేత

**విజయవాడ,జులై2,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో 23 రైలు స్టేషన్లు మూతపడ్డాయి. దక్షిణ మధ్య రైల్వే స్టేషన్లు నుంచి కనీస స్థాయిలో ప్రయాణికులు రాకపోవడం,తగిన ఆదాయం తగ్గిపోవడంతో రైల్వేశాఖ ఈ నిర్ణయం తీసుకుంది.ఈ నిర్ణయంతో ఎన్టీఆర్ విజయవాడ, కృష్ణా,ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని 23 స్టేషన్లు మూతపడ్డాయి. వీటిలో విజయవాడ డివిజన్‌లో ఎన్ఎస్‌జి-6 సిక్స్ క్యాటగిరిలో 16 స్టేషన్లు ఇప్పటికే మూతపడ్డాయి. తేలప్రోలు,వట్లూరు, శ్రీవెంకటేశ్వరపురం, తలమంచి, పెన్నాడ అగ్రహారం, అల్లూరురోడ్డు, ముస్తాబాద్, చాగల్లు, బయ్యవరం, నవాబు పాలెం, రావికంపాడు,పెద్దఔటుపల్లి, దెందులూరు,బాదంపూడి,వానపర్తి, రైల్వేస్టేషన్లు ఇప్పటికే మూసేసారు.తాజాగా నేటి నుంచి చింతపర్రు, కొలనుకొండ, బలభద్రపురం, వీరవల్లి, ఉంగుటూరు, తిమ్మాపురం, బ్రాహ్మణగూడెం రైల్వేస్టేషన్లు మూసివేసారు.గతంలో మాదిరిగా మూసివేసిన రైల్వే స్టేషన్లలో పాసింజరు రైళ్ల ఆగవు.ఈ స్టేషన్లు అన్నీ ఆయా గ్రామాలకు కనీసంగా రెండు కిలో మీటర్ల దూరంగా ఉండటంతో పాటు ప్రతి గ్రామానికి రోడ్డు రవాణా సదుపాయాలు విస్తృతం కావడంతో ప్రయాణికులకు రైలు ప్రయాణంపై ఆసక్తి తగ్గింది.ఈ పరిస్థితుల నడుమ మే1 నుంచి జూన్1 వరకు విజయవాడ డివిజన్ పరిధిలోని 23 రైల్వే స్టేషన్లు డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ చేసారు.వచ్చిన అభ్యంతరాలు చాలా,చాల తక్కువగా ఉన్నాయి.రైల్వే అధికారులు రైల్ స్టేషన్లు మూసివేయాలని నిర్ణయం తీసుకున్నారు.



ఆదివారం న్యూఢిల్లీలో బాలల హక్కులపై సదస్సును జోతి వెలిగించి ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ

# ప్రభుత్వ ఖర్చుతో బోర్లు

≫ పగటి పూట నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు,నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు.దీని వలన క్షేత్ర స్థాయిలో లోపాలు చోటుచేసుకుంటే గుర్తించవచ్చు నన్నారు. ఉచిత సరఫరా,మీటర్లు అమరిక తదితరఅంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు,నాలుగు దశాబ్దాల పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు. 10వేల మోగా వాట్ల సౌరవిద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళిక, ఏర్పాట్లు మరుగు ముందుకు సాగాలన్నారు.మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడదన్నారు.తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తు సరఫరా చేస్తుందన్నారు.

గత ప్రభుత్వం రైతులకు రాత్రి సమయాల్లో వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరా చేస్తాన్ని ప్రకటించి అందుకు విరుద్ధంగా వ్యవహరించిందన్నారు.. చిన్న, మధ్య తరహా రైతులకు 1.5లక్షల పంప్‌సెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.దీని వలన మూడు లక్షల రైతులు ప్రయోజనం పొందుతారని అంచనా అన్నారు.5లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.బోర్ వేయాలని ఏ రైతు దరఖాస్తు చేసినా,ఎప్పుడు ఆ బోర్ వేస్తామన్నది స్పష్టంగా చెప్పాలన్నారు.అందుకోసం ఎస్ఓపీ ఖరారు చేయాలన్నారు.ఇచ్చిన తేదిని ఖచ్చితంగా బోరు వేయాలన్నారు.ఆ తేదీ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోను తప్పిపోకూడదన్నారు.

బోరు వేయడంతోనే సరిపోదన్నారు.నీరు పడిన తరువాత ఖచ్చితంగా నెల రోజుల లోపు విద్యుత్తు కనెక్షన్ ఇచ్చి, పంపుసెట్ బిగించాలన్నారు. సొంతంగా బోర్లు వేసుకున్న రైతులు ఎవరైనా పంప్‌సెట్లు కోరితే వారికి ఇవ్వాలన్నారు.ఆ మేరకు పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇంధన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. బోర్లు లోతుపై ఉన్న నిబంధనలు సడలించి,జియాలజిస్టులు పరీక్ష చేయాలన్నారు. ఎంత లోతు వరకు బోరు వేయవచ్చు అంటే,అంత వరకు వెళ్లండన్నారు. ప్రతి నియోజకవర్గంలో నెలకు కనీసం 20 బోర్లు వేయాలన్నారు.ఆదే అధికారులు లక్ష్యంగా తీసుకోవాలన్నారు. గ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థలో జలజీవన్ మిషన్ (జెజెఎం) ద్వారా చర్యలు చేపట్టాలన్నారు.జగనన్న కాలనీల్లో కూడ మంచినీటి వసతి ముఖ్యం కావాలన్నారు. వ్యవసాయాన్ని రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా భావిస్తోన్నాం.అందుకే రైతు భరోసా కేంద్రాలు,వాటి అనుసంధానంగా బహుళ ప్రయోజన కేంద్రాలను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. పార్లమెంటు నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటిన్నింటి కార్యాచరణలో సఫలీకృతం చేసే దిశలో అధికారులు సహకరించాలన్నారు.

## కర్ణాటక ఫలితాలు ఖాయం

≫ రెష్టిదార్ పార్టీ(బిజెపి బంధువుల పార్టీ) ధ్వజమెత్తారు. సీఎం కేసీఆర్ తెలంగాణకు రాజుగా భావిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ జాగీర్ అనుకుంటున్నారన్నారు. ధరణితో భూములు ఎలా దోచుకుంటున్నారో భారత్ జోడో యాత్ర సందర్భంగా ప్రజలు చెప్పారని వివరించారు. ఈ భూములు కేసీఆర్ కావన, ప్రజలవన్నారు. మిషన్ భగీరథలో రూ.వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు దోచుకున్నారన్నారు. సమాజంలో అన్ని వర్గాలను కేసీఆర్ దోచుకున్నారని తెలిపారు. పార్లమెంట్‌లో బిజెపికి బీఆర్ఎస్ బీ టీంగా పనిచేసిందన్నారు. రైతుల బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకిస్తే.. బీఆర్ఎస్ మద్దతు పలికిందని తెలిపారు. కేసీఆర్ రిమోట్ ప్రధాని మోదీ చేతిలో ఉందని ఆరోపించారు. వరంగల్‌లో కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్, హైదరాబాద్‌లో యూత్ డిక్లరేషన్ ప్రకటించిందన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఒక అవినీతి పార్టీని ఓడించిందని తెలిపారు.

కర్ణాటకలో రైతులు, ఆదివాసీలు, పేదలు అందరూ కాంగ్రెస్ పక్షాన నిలిచారన్నారు. తెలంగాణలో కూడా ఇదే జరగబోతోందని చెప్పారు. తెలంగాణలో బిజెపి పని అయిపోయిందన్నారు. మొదట్లో ఇక్కడ ముక్కోణపు పోటీ అనుకున్నారని కానీ, బీజేపీ బీటీమ్ బీఆర్ఎస్, కాంగ్రెస్‌మధ్యే పోటీ ఉందన్నారు. కర్ణాటకలో బిజెపిని ఓడించిన విధంగానే తెలంగాణలో బిజెపి బీటీమ్‌ను ఓడించబోతుందని తెలిపారు. బీఆర్ఎస్‌తో కాంగ్రెస్‌కు ఎలాంటి ఒప్పందమూ ఉండదని స్పష్టం చేశారు.

## శరద్ పవార్‌పై అజిత్ తిరుగుబాటు

# షిండే కేబినెట్‌లో డి.సిఎంగా ప్రమాణం

**ముంబయి,జులై 2:** మహారాష్ట్ర రాజకీయాల్లో పెనుప్రకంపనలు సంభవిస్తున్నాయి. మొదటిసారి విఫలం అయిన ఎన్సీపీ సీనియర్‌నాయకుడు మాజీ మంత్రి డిప్యూటీ సిఎంగాపనిచేసిన అజిత్‌పవార్ ఎన్సీపీ అధినేతపై తిరుగుబాటు ప్రకటించారు. జటిలం పార్టీని ప్రక్షాళన చేస్తే క్రమంలో రాష్ట్ర అధ్యక్షపదవిని తనకు కేటాయించకపోవడంపై తాను గుర్రుగానే ఉన్నారు. పార్టీపదవి ఇవ్వాలని, శాసనసభ పక్షనేతపదవి తనకు వద్దని బాహాటంగానే చెప్పిన అజిత్‌పవార్ రెండోసారి తిరుగుబాటును ప్రకటించారు. తన వర్గం ఎమ్మెల్యేలుగా మొత్తం 29 మందిని తనతోపాటు తీసుకునివెళ్లి గవర్నర్‌ను కలిసారు. ఎన్సీపీలో చీలిక తెచ్చేందుకు బిజెపిచేసిన ప్రయత్నాలు మళ్లీ ఫలించాయి. విపక్ష కూటమిలో చేరడం పవార్ రాజకీయంగా వ్యూహాలు వేయడం, పార్టీ విపక్ష కూటమి యంత్రాంగానికి సహకరిస్తుండటం వంటివి బిజెపికి సుతరామూ నచ్చడంలేదు. పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఏ పార్టీకి సొంత మెజార్టీరాని సమయంలో ఎన్సీపీలో చీలిక తెచ్చి అజిత్‌పవార్‌తో కలిసి బిజెపి సిఎంగా ప్రకటించి పదవీప్రమాణం కూడా చేయించారు. కానీ తన వర్గంమద్దతును కూడగట్టడంలో విఫలం కావడంతో ఎంవిఏ కూటమి నేతృత్వంలో ఉద్ధవ్‌థాకరే సీఎంగా పదవీప్రమాణంచేయడం ఆ తర్వాత ఎంవిఏనుంచే ఏక్‌నాథ్‌షిండే తిరుగుబాటుప్రకటించి బిజెపికి మద్దతుప్రకటించి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేయడం చకచకా జరిగిపోయిన సంగతి తెలిసిందే.ఇపుడు మళ్లీ రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలోపెట్టుకుని బిజెపి తన వ్యూహాలకు పదునుపెట్టింది. శరవేగంగా మారే రాజకీయాలకు పెట్టిందిపేరు మహారాష్ట్ర. అందులోనూ రాజకీయాల్లో ఉద్దండపిండితులందరూ మహారాష్ట్రనుంచి వచ్చినవారే. పాతాళ్లూగా ఆదివారం అజిత్‌పవార్‌తోపాటు ఆయన వర్గం ఎమ్మెల్యేలు తొమ్మిది మంది మహారాష్ట్ర ప్రభుత్వంలోచేరారు. డిప్యూటీ సిఎంగా అజిత్‌పవార్ ప్రమాణస్వీకారం చేయడంతోపాటు, తొమ్మిదిమంది కీలక నాయకులు, శరద్‌పవార్‌కు విధేయులుగా ఉన్నవారు కూడా మహారాష్ట్ర కేబినెట్‌లో మంత్రులుగా ప్రమాణస్వీకారంచేసారు. ముఖ్యమంత్రి షిండేతో భేటీ అనంతరం తన మద్దతుదారులు తొమ్మిది మందితోకలిసి గవర్నర్‌ను కలిసారు. వెంటనే మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా ప్రమాణంచేసారు. ఆయనతోపాటే చగన్‌భుజబల్, దిలీప్‌వాల్సే పాటిల్, దర్మారావ్ అత్రాం, సునీల్ వాల్సడే, అదితి తాక్రే, హసన్ ముష్రీఫ్ ధనుంజయ్ ముండే, అనిల్‌పాటిల్‌లు మంత్రులుగా ప్రమాణ స్వీకారంచేసారు. అంతకుముందు పార్టీ ఎమ్మెల్యేలునాయకులతో విడివిడిగా అజిత్‌పవార్ తన స్వగృహం దేవగిరిలో చర్చలుజరిపారు. ఈ సమావేశంలో శరద్‌పవార్‌కుమార్తె సుప్రియాసూలే, ప్రఫుల్‌పటేల్‌సహా పలువురుఎన్సీపీ నాయకులు కూడా పాల్గొన్నారు. సమావేశంనుంచి సుప్రియా అర్థాంతరంగా వెళ్లిపోయారు. అనంతరం అజిత్‌పవార్ రాజ్‌భవన్‌కు తరలివెళ్లగా సిఎం ఏక్‌నాథ్‌షిండేసైతం అక్కడికి చేరారు. ఈ క్రమంలోనే అజిత్‌కు ఉపముఖ్యమంత్రిపదవిని కట్టబెడతారన్న వార్తలకు వాస్తవరూపం లభించింది. ఎన్సీపీకి కీలకనేతగా ఉన్న అజిత్‌పవార్ 2019 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత బిజెపితో చేతులుకలిపారు. దేవేంద్రఫడ్నవిస్ సీఎంగాను, అజిత్‌పవార్ డిప్యూటీ సిఎంగాను ఆఏడాది నవంబరు 23న ఉదయాన్నే గవర్నర్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారంచేయడం అందరినీ షాక్‌కు గురిచేసింది. ఈ వ్యవహారం మహారాజకీయాల్లో సంచలనంగా మారింది. తర్వాత కొద్దిరోజులకే ఆ ప్రభుత్వం కుప్పకూలింది. ఈ క్రమంలో విపక్షనేతగా ఉన్న అజిత్ అనూహ్యనిర్ణయంతో ప్రభుత్వానికి మద్దతు తెలపడం విశేషం.మహారాష్ట్ర అసెంబ్లీలో ఎన్సీపీకి ప్రస్తుతం 53 మంది సభ్యులున్నారు. వారిలో దాదాపు 30 మంది అజిత్‌పవార్‌కు మద్దతు తెలుపుతున్నట్లు అజిత్‌ప్రకటించుకున్నారు.

**షిండే రియాక్షన్**

అజిత్‌పవార్ తన మద్దతుదారులతో తమ ప్రభుత్వంలో చేరడంపై మహారాష్ట్ర సిఎం షిండే స్పందించారు. మహారాష్ట్రకు మేలు జరుగుతుందన్నారు. అధికారంలో ఉన్న బిజెపి ఏక్‌నాథ్‌షిండే సారథ్యంలోని శివసేనకి ప్రజావ్యతిరేకత ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రధానంగా ఏక్‌నాథ్‌షిండే వ్యవహారశైలి ప్రజలకు నచ్చడం లేదని తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో గతంలో శివసేనను కలిగి ఉన్న ఉద్ధవ్‌థాక్రేవైపు ప్రజలుచూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సమయంలో బిజెపితో కలిసి ముందుకెళ్లేందుకు ఎన్సీపీనేత అజిత్‌పవార్‌కూడా కసరత్తులు చేస్తున్నట్లు తేలింది. అయితే శరద్‌పవార్‌కి నచ్చలేదని తెలుస్తోంది. ఈ వివాదమే పార్టీలో ఇపుడు చిచ్చు రేపింది. అజిత్‌పవార్ మరోసారి తిరుగుబాటుకు దారితీసింది. ఒకదశలో ఎన్సీపీ అధినేత పార్టీఅధ్యక్ష పదవికి రాజీనామా చేయాలనినిర్ణయించారు. ప్రతి ఒక్కరూ రాజీనామా నిర్ణయాన్ని వ్యతిరేకించారు. ఆయన రాజీనామా వెనక్కితీసుకోవాలని పార్టీ బాధ్యతలుచేపట్టాలని డిమాండ్‌చేయడంతో పవార్ తన రాజీనామా వెనక్కితీసుకున్నారు. తర్వాత వర్కింగ్‌ప్రెసిడెంట్లుగా సుప్రియాసూలే, ప్రఫుల్‌పటేల్‌లను నియమించారు. తనకు ప్రాధాన్యత లేదని తేలిపోవడంతో అజిత్‌పవార్ ఇక తిరుగుబాటువైపే మొగ్గుచూపించారు. అజిత్ పవార్ వాస్తవానికి శరద్‌పవార్ అన్నకుమారుడు. ఎన్సీపీ ఆరంభంనుంచే పార్టీలోక్రియాశీల బాధ్యతలు నిర్వర్తిస్తూ వచ్చారు. రానురాను తనకు ప్రాధాన్యత తగ్గిస్తున్నారన్న భావన పెంచుకున్న అజిత్‌పవార్ షిండేవర్గంలో చేరినట్లు తెలుస్తోంది.

**నాకు ఎలాంటి సమాచారంలేదు: శరద్‌పవార్**

ఎన్సీపీలో మహారాష్ట్ర రాజకీయాల్లో వేగంగా పరిణామాలుచోటుచేసుకుంటున్నా ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ చేస్తున్న వ్యాఖ్యలు విచిత్రంగా ఉంటున్నాయి. అజిత్ నివాసంతో ఎన్సీపీ నేతలు సమావేశం కావడంపై తనకు ఎలాంటి సమాచారం లేదని అన్నారు. ఎమ్మెల్యేలను అజిత్‌పవార్ ఎందుకుపిలిచారో తనకు తెలియదుకానీ మహారాష్ట్ర అసెంబ్లీలోప్రతిపక్ష నేతగా ఉన్నందున వారిని భేటీకి పిలిచే హక్కు అజిత్‌కు ఉంటుందని అన్నారు. తీరా డిప్యూటీగా ప్రమాణ స్వీకారంచేసిన సమాచారం తెలుసుకున్న అజిత్‌పవార్‌ను ఎన్సీపీ ద్రోహి అని శరద్‌పవార్ వ్యాఖ్యానించారు.



# గన్నవరంలో రాహుల్‌కు ఘన స్వాగతం

**గన్నవరం(కృష్ణా), జులై 2, ప్రభాతవార్త :** అఖిలభారత కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి గన్నవరం విమానాశ్రయంలో పలువురు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. ఖమ్మంలో ఆదివారం జరుగనున్న జనగర్జన భహిరంగసభలో పాల్గొనేందుకు న్యూఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో ఆదివారం సాయంత్రం ఆయన గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, కాంగ్రెస్‌పార్టీ తెలంగాణా కార్యదర్శి మాణిక్యరావు ఠాకరే, మాజీకేంద్ర మంత్రి జే.డి.శీలం, రాజ్యసభ మాజీ సభ్యులు కె.వి.పి.రామచంద్రరావు, ఏఐసిసి నాయకులు సుంకర పద్మశ్రీ తదితరులు గన్నవరం విమానాశ్రయంలో రాహుల్‌గాంధీకి స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక హెలికాప్టర్‌లో ఇక్కడినుండి ఖమ్మం వెళ్లారు. భహిరంగసభ అనంతరం రోడ్డుమార్గాన గన్నవరం చేరుకుని విమానంలో ఢిల్లీ వెళతారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:02/07/23

DAY - SINGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 372195
2nd Prize Rs.7000/- 70152
3rd Prize Rs.3500/-
04240 09166 51293 62462 69683
77583 79573 86707 92860 94454
4th Prize Rs.200/-
0051 0440 0811 1139 2334 3984 4022
5323 7741 8973
5th Prize Rs.100/-
1463 2042 3809 3812 3853 5370 5703
8100 9137 9608
6th Prize Rs.50/-
0333 1660 2973 4490 5490 6840 8169
0369 1853 2989 4522 5625 6974 8244
0515 1883 3038 4747 5709 6979 8248
0556 1916 3056 4806 5875 7172 8344
0793 2149 3211 4813 5894 7226 8718
0810 2153 3368 4820 5950 7241 8938
0880 2255 3444 4824 6170 7306 9117
0927 2449 3545 4840 6311 7443 9642
0940 2696 3562 4869 6331 7446 9767
1014 2713 3567 4926 6384 7522 9828
1187 2747 3583 4996 6542 7529
1259 2812 3623 5012 6546 7682
1260 2899 3884 5132 6660 7688
1372 2921 4210 5393 6805 7958
1592 2943 4489 5432 6820 7978

DAY - KUIL SERIES Dr No:193
1st Prize Rs.100000/- 751155
2nd Prize Rs.7000/- 53959
3rd Prize Rs.3500/-
01363 14126 14130 19415 44278
49820 70329 79399 80567 95555
4th Prize Rs.200/-
0521 2264 4004 5854 6777 7281 7289
7637 9260 9568
5th Prize Rs.100/-
2738 3635 4434 4597 5448 6462 6971
8266 8707 9178
6th Prize Rs.50/-
0015 1268 2900 3839 5162 7368 8663
0051 1436 2968 3843 5259 7455 8804
0093 1450 2971 4042 5662 7550 8917
0344 1462 2978 4070 5666 7633 9115
0401 1538 3060 4187 5740 7845 9215
0415 1832 3140 4224 5869 7847 9294
0826 1862 3169 4231 5973 7930 9496
0867 2094 3234 4360 6258 7949 9894
0905 2104 3241 4509 6264 8248 9921
0933 2153 3263 4697 6778 8328 9983
0934 2400 3532 4833 6828 8384
1018 2476 3632 4911 6849 8396
1093 2533 3664 4992 6919 8474
1141 2734 3815 5009 7080 8489
1265 2868 3831 5136 7206 8600

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:02/07/23

DAY - ROSA SERIES Dr No:193
1st Prize Rs.100000/- 894678
2nd Prize Rs.7000/- 11999
3rd Prize Rs.3500/-
08296 10409 19629 20572 23606
31719 44255 44973 72783 84370
4th Prize Rs.200/-
0262 2231 2357 2592 3853 5452 6811
7307 8563 9508
5th Prize Rs.100/-
1151 2630 4071 6006 6291 7040 7818
8565 9243 9298
6th Prize Rs.50/-
0035 0854 2476 4365 5886 7808 9109
0068 1038 2727 4678 5914 7856 9231
0266 1039 2815 4695 6045 7860 9317
0312 1153 3041 4714 6073 7901 9330
0411 1334 3106 4748 6174 8015 9540
0422 1485 3306 5036 6394 8067 9554
0457 1537 3359 5106 6530 8104 9580
0514 1605 3687 5245 6724 8163 9721
0553 1697 3712 5382 6741 8469 9750
0571 1748 3737 5440 6838 8499 9778
0624 1855 3971 5515 7037 8568
0660 2335 3983 5559 7496 8641
0737 2338 4074 5738 7610 8653
0818 2388 4138 5793 7645 8821
0829 2452 4279 5805 7804 9074

DAY - DEAR SERIES Dr No:193
1st Prize Rs.100000/- 693162
2nd Prize Rs.7000/- 06608
3rd Prize Rs.3500/-
15666 34781 37374 41794 45658
58121 71522 71895 78719 99240
4th Prize Rs.200/-
1898 2882 4640 4687 5467 6088 6200
7921 8615 9899
5th Prize Rs.100/-
1740 1864 1909 2907 3421 3975 4850
6316 7054 7266
6th Prize Rs.50/-
0484 1399 2932 5282 6304 7822 8766
0532 1400 3059 5285 6525 7878 9070
0568 1571 3330 5310 6582 8096 9160
0606 1783 3465 5328 6771 8231 9200
0668 1890 3562 5363 6879 8237 9307
0701 1948 3575 5435 7003 8240 9391
0807 2070 3577 5568 7088 8272 9423
0880 2122 3769 5609 7161 8402 9512
0896 2190 4397 5649 7188 8504 9622
0911 2330 4487 5702 7224 8538 9783
1019 2373 4571 5744 7387 8556
1097 2537 4691 5946 7648 8603
1125 2538 4767 6097 7715 8697
1186 2691 4878 6108 7760 8708
1343 2693 5072 6288 7795 8710

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:02/07/23

DAY - THANGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 247537
2nd Prize Rs.7000/- 35112
3rd Prize Rs.3500/-
05168 37886 47211 55116 56270
58158 71525 81196 86290 90831
4th Prize Rs.200/-
0455 3181 3679 4017 5176 5249 6459
7553 7771 9381
5th Prize Rs.100/-
0169 0494 3227 4358 4364 6497 6983
7165 7656 8346
6th Prize Rs.50/-
0040 1509 3013 5132 6229 7705 9060
0396 1677 3131 5173 6653 7808 9102
0525 1683 3151 5413 6703 7979 9233
0576 1965 3212 5443 6790 8028 9309
0634 2077 3339 5449 6826 8037 9328
0694 2175 3455 5494 6866 8251 9371
0775 2182 3461 5538 6969 8329 9630
0817 2220 3537 5589 7016 8423 9701
0839 2288 4064 5696 7109 8653 9736
0915 2321 4220 5716 7135 8800 9803
1222 2602 4301 5779 7145 8812
1225 2872 4302 5827 7335 8881
1228 2880 4318 6055 7396 8939
1236 2892 4423 6069 7574 8970
1372 2911 4969 6152 7581 8991

DAY - VAIRAM SERIES Dr No:52
1st Prize Rs.50000/- 927483
2nd Prize Rs.7000/- 48153
3rd Prize Rs.3500/-
01449 08133 15676 43583 50833
70060 78886 79550 88503 98688
4th Prize Rs.200/-
4976 5092 5808 6141 6685 8261 9222
9285 9316 9330
5th Prize Rs.100/-
0142 0285 0386 1296 2646 3189 4244
5439 5657 7360
6th Prize Rs.50/-
0139 1443 3070 4495 5946 7595 8752
0247 1480 3105 4668 6204 7802 8828
0284 1622 3215 4749 6275 7836 9049
0446 1835 3286 4914 6358 7972 9054
0545 1898 3349 5016 6652 7997 9068
0618 1974 3401 5023 6735 8139 9227
0693 2006 3715 5069 6784 8152 9504
0728 2091 3849 5145 6844 8206 9745
0782 2444 4032 5148 6866 8246 9882
0848 2457 4038 5172 7068 8284 9968
1238 2618 4062 5238 7077 8479
1256 2712 4156 5670 7365 8556
1262 2831 4168 5789 7443 8649
1275 2871 4218 5796 7563 8653
1372 2897 4314 5884 7579 8657

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:02/07/23

DAY - NALLANERAM SERIES Dr No:193
1st Prize Rs.50000/- 869445
2nd Prize Rs.7000/- 09426
3rd Prize Rs.3500/-
01416 09283 23806 27110 34405
35177 50416 59268 69212 73775
4th Prize Rs.200/-
0564 0802 2068 2624 2904 6484 6745
7681 8038 9060
5th Prize Rs.100/-
1210 2360 2966 5304 7922 7940 8123
8313 8875 9754
6th Prize Rs.50/-
0122 1496 2912 4627 5992 7914 9607
0276 1675 3026 4841 6016 8071 9629
0581 1688 3177 4902 6039 8314 9684
0654 1847 3308 5031 6388 8549 9735
0883 1978 3381 5248 6603 8668 9738
0938 1995 3523 5391 6877 8804 9772
0980 2061 3657 5512 6905 8963 9882
0993 2152 3685 5516 6911 8994 9923
1102 2259 3719 5522 7101 9024 9974
1174 2440 3732 5649 7130 9026 9993
1177 2477 4074 5654 7207 9099
1213 2741 4185 5690 7230 9107
1261 2747 4320 5778 7245 9154
1273 2819 4327 5845 7307 9251
1343 2864 4510 5919 7491 9514

DAY - MANI SERIES Dr No:52
1st Prize Rs.50000/- 849565
2nd Prize Rs.7000/- 17284
3rd Prize Rs.3500/-
05505 13763 20235 33874 38351
45164 71537 81408 95935 97826
4th Prize Rs.200/-
0156 0580 0855 2868 3711 5520 6236
6507 7407 8500
5th Prize Rs.100/-
1034 1717 2400 4690 5180 5434 7051
7831 8779 9470
6th Prize Rs.50/-
0021 1361 2920 3999 5381 7613 9432
0117 1371 3058 4089 5422 7618 9485
0129 1933 3066 4221 5824 7732 9594
0548 2035 3089 4229 5949 7761 9744
0586 2089 3131 4245 6024 7782 9745
0617 2112 3146 4267 6462 8113 9892
0659 2297 3148 4302 6597 8222 9909
0673 2337 3263 4349 6721 8288 9924
0679 2487 3303 4527 6810 8595 9991
0763 2570 3327 4554 6896 8794 9996
0792 2610 3447 4589 6985 8814
0896 2635 3496 4725 7073 8879
1001 2638 3539 4938 7317 9009
1172 2639 3792 5010 7344 9047
1202 2810 3898 5379 7548 9335

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:02/07/23

DAY - KUMARAN SERIES Dr No:193
1st Prize Rs.50000/- 334629
2nd Prize Rs.7000/- 28908
3rd Prize Rs.3500/-
19713 25868 29199 34240 37588
60711 60864 67216 86838 91440
4th Prize Rs.200/-
0376 0546 1027 3293 6316 6395 6689
6715 7344 8064
5th Prize Rs.100/-
0992 2049 3442 3892 4565 4707 5011
5499 5939 6867
6th Prize Rs.50/-
0083 1447 2565 4182 6063 7735 9443
0131 1486 2635 4197 6338 7976 9471
0257 1530 2765 4242 6416 8016 9544
0332 1620 2799 4651 6526 8091 9585
0339 1866 2815 4714 6875 8192 9636
0378 1867 2889 4753 6991 8246 9733
0431 1985 2965 4756 6998 8315 9781
0513 2038 3166 5028 7143 8440 9850
0814 2082 3224 5084 7213 8562 9938
0911 2130 3402 5181 7274 8574 9996
1019 2137 3867 5368 7420 8660
1125 2175 3894 5451 7482 8965
1154 2266 3916 5953 7525 9152
1319 2355 4137 5961 7537 9233
1389 2452 4146 6055 7558 9303

DAY - VISHNU SERIES Dr No:193
1st Prize Rs.50000/- 645738
2nd Prize Rs.7000/- 75941
3rd Prize Rs.3500/-
05499 07391 09684 32786 43793
44666 54769 61250 64090 95120
4th Prize Rs.200/-
2074 3535 4056 6343 7151 7623 8701
8758 8805 9419
5th Prize Rs.100/-
0407 2344 3206 4227 4274 4449 5564
6415 7744 9113
6th Prize Rs.50/-
0165 1722 3011 3766 5665 7467 8947
0261 1827 3072 3912 5927 7508 8961
0303 1889 3101 3939 6239 7655 9090
0377 1899 3193 3998 6288 7990 9216
0378 2352 3194 4156 6505 8005 9265
0380 2387 3279 4205 6727 8121 9523
0482 2494 3299 4313 6784 8130 9598
0556 2518 3320 4414 6961 8269 9738
0561 2585 3373 4608 6972 8284 9756
0562 2661 3381 4656 6989 8461 9958
0835 2675 3469 5000 7030 8590
0845 2711 3483 5025 7235 8639
0978 2895 3546 5164 7276 8707
1023 3002 3673 5260 7457 8709
1267 3003 3745 5598 7464 8822

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:02/07/23

SWARNALAXMI SERIES Dr No:193
1st Prize Rs.50000/- 218127
2nd Prize Rs.7000/- 42445
3rd Prize Rs.3500/-
18702 29986 31841 53694 64279
75160 86134 86917 97626 97859
4th Prize Rs.200/-
1452 1605 2165 2512 3413 3434 5701
5903 7633 9847
5th Prize Rs.100/-
1317 2228 3390 4450 4493 5407 7227
8188 8312 8379
6th Prize Rs.50/-
0033 2115 3451 4889 6382 7906 8942
0191 2349 3553 4897 6416 7907 9008
0200 2354 3555 4975 6484 8142 9086
0347 2393 3647 5085 6608 8174 9297
0478 2441 3671 5087 6950 8255 9367
0799 2566 3755 5158 7012 8317 9405
1277 2579 3770 5222 7052 8331 9699
1364 3027 3793 5451 7135 8356 9708
1386 3084 3916 5515 7273 8422 9850
1408 3091 3963 5644 7357 8449 9937
1493 3129 4055 5699 7441 8484
1832 3134 4164 5794 7521 8503
1871 3135 4632 6006 7758 8581
2044 3381 4747 6162 7807 8663
2098 3397 4825 6364 7821 8850

DAY - LION SERIES Dr No:52
1st Prize Rs.50000/- 417274
2nd Prize Rs.7000/- 41893
3rd Prize Rs.3500/-
17733 28398 39384 41305 52251
63312 74233 74975 85729 96160
4th Prize Rs.200/-
0402 0578 0959 1029 1375 2087 4443
6540 7465 8331
5th Prize Rs.100/-
0005 2057 2191 4015 4917 4981 5558
7719 9427 9541
6th Prize Rs.50/-
0115 1428 3136 4572 6187 8032 9429
0189 1474 3497 4688 6203 8039 9500
0215 1574 3514 4739 6239 8116 9600
0332 1579 3562 4758 6266 8134 9627
0463 1696 3730 4762 6366 8231 9633
0503 1835 3955 4809 6720 8390 9647
0569 2286 4007 4819 7037 8453 9731
0625 2670 4141 4935 7155 8456 9792
0761 2845 4197 4999 7214 8512 9882
0851 2935 4219 5195 7252 8618 9978
0860 2977 4268 5262 7310 8621
0867 3038 4290 5341 7329 8937
0948 3051 4379 5348 7602 9149
1040 3123 4402 5594 7822 9196
1233 3125 4550 5764 7838 9308

# నడక మార్గంలో భక్తులకు మరింత భద్రత

≫తీసుకున్నారు. ప్రతిరోజూ తెల్లవారుజామున 3గంటల నుండి అర్ధరాత్రి 12గంటల వరకు తిరుపతి అలిపిరి నడకమార్గంలో భక్తులను అనుమతిస్తున్నారు. ఈ మార్గంలో చాలావరకు అడవిలోనే భక్తులు నడకసాగించాల్సి వస్తుంది. ముఖ్యంగా గాలిగోపురం నుంచి మొదటిఘాట్‌కు అనుసంధానమయ్యే లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వరకు అడవిలోంచి చిరుతలు నడకమార్గంలోకి జొరబడే ప్రమాదం ఉందని ఇటీవల టిటిడి అధికారులు గుర్తించారు. అటవీశాఖ ఉన్నతాధికారులతో కలసి అటవీప్రాంతంలోని నడక మార్గాన్ని పరిశీలించారు. వన్యప్రాణులు భక్తుల నడకమార్గాల్లోకి రాకుండా కట్టడిచేయడానికి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేశారు. అయితే రిజర్వుఫారెస్టులో అడవిజంతువులకు గోడల ఎత్తుపెంచడం, కంచె ఏర్పాటుచేయడం వంటివిచేయలేమని స్పష్టం చేశారు. దీంతో భక్తుల భద్రతకు తిరుమల తిరుపతి దేవస్థానం మరింత ప్రత్యేక దృష్టి సారించింది.

తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునే అలిపిరి కాలినడక మార్గం సుమారు 8కిలోమీటర్లు ఉంది. ఈ మార్గంలో గాలిగోపురం నుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ఐదుకిలోమీటర్లు వరకు భక్తులకు ఇబ్బంది కలిగినా వెంటనే భద్రత, వైద్యఆరోగ్యవిభాగం అధికారులు కూడా చేరుకోవడానికి క్లిష్టంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో నడకమార్గంలో భక్తులకు వన్యప్రాణుల నుంచి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించారు. నడకమార్గాలను ఆనుకుని ఉన్న అడవిలో చిరుతల సంచారాన్ని గుర్తించేందుకు 500 ట్రాఫ్ కెమెరాలు ఏర్పాటుచేశారు. ఈ కెమెరాలను పూర్తిగా శేషాచలం అటవీప్రాంతంవైపు ఉంచారు. అడవిలో అలజడి రేగినా, వన్యప్రాణులు సంచరించినా క్షణాల్లో గుర్తించి అక్కడ భద్రత సిబ్బందిని అప్రమత్తం చేసే వీలుంటుంది. అంతేగాక నడకమార్గంలో రెండువైపులా రెండు మీటర్ల వరకు చెట్లు లేకుండా చూడటం, టిటిడి బ్రాడ్‌కాస్టింగ్ ద్వారా నిరంతరాయంగా భక్తులను అప్రమత్తం చేస్తూ సమాచారం ప్రసారం చేయడం, గాలిగోపురంనుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయంవరకు భక్తులను గుంపులుగా అనుమతిస్తుండటం, నడకమార్గంలో అటవీప్రాంతం వైపు ఫోకస్‌లైట్లు ఏర్పాటుచేసి వన్యప్రాణులు ఇటు రాకుండా చూడటం వంటి చర్యలు తీసుకుంటున్నారు. భక్తులు కూడా గుంపులు గుంపులుగా నడచివచ్చేలా చూస్తున్నారు. సాధారణరోజుల్లో నడకమార్గంలో 15నుండి 20వేలమంది వరకు భక్తులు చేరుకుంటుండగా వారాంతం,ప్రత్యేక పర్వదినాల్లో ఈ సంఖ్య 25వేలమంది వరకు కూడా ఉంటుంది. ఆ దిశగా టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి ప్రత్యేక చొరవతీసుకుని నడకమార్గం భక్తులకు భద్రత కల్పించడంలో అన్ని చర్యలు తీసుకున్నారు. భక్తులు ప్రశాంతంగా ఇష్టదైవమ్ వెంకన్నపై భక్తివిశ్వాసంతో తిరుమలకు చేరుకునే అవకాశం కలిగింది.

## వారం - వర్జ్యం

**3-7-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
పూర్ణిమ సా.05-22; మూల ఉ.11-33
వర్జ్యం ఉ.10-00 ల 11-33
తిరిగి వర్జ్యం రా.08-38 ల 10-08
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. ఉద్యోగులకు ఉన్నతాధికారం లభిస్తుంది.

**వృషభం:** ప్రయాణ సూచనలున్నాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**మిథునం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కర్కాటకం:** ఉద్యోగులకు స్థానచలనం. కుటుంబ సమస్యలు పరిష్కారం.

**సింహం:** సామాన్యంగా ఉంటుంది. పేరు ప్రతిష్టలు లభిస్తాయి.

**కన్య:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

**తుల:** భోజన సౌఖ్యం. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**ధనుస్సు:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**మకరం:** ఖర్చులు అధికం. వ్యాపారులకు సమస్యలు పరిష్కారమవుతాయి.

**కుంభం:** సంతానాభివృద్ధి సంతృప్తి నిస్తుంది. శత్రువులపై విజయం.

**మీనం:** పనులు పూర్తవుతాయి. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నేటి నుంచి రైల్వే కారిడార్ పనులు

## రైళ్ల నిర్వహణకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, జులై 2 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ, గుంటూరు డివిజన్‌లలో రైలు మార్గాల అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన రోలింగ్ క ఆరిడార్ బ్లాక్ పనులు విజయవాడ, గుంటూరు డివిజన్‌లలో ఈ నెల (నేటి) నుంచి 16 వరకు, జరుగుతున్నందున ఈ డివిజన్‌లలో రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది.

**విజయవాడ డివిజన్‌లో రద్దు చేసిన రైళ్లు :**

విజయవాడ-బిట్రగుంటల మధ్య తిరిగే నెంబర్ 07978 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 08 వరకు రద్దు చేశారు. అలాగే బిట్రగుంట- విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 07977 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 03 నుంచి 09 వరకు, బిట్రగుంట-చెన్నై-బిట్రగుంటల మధ్య తిరిగే నెంబర్ 17237/38 డైలీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 03 నుంచి 07వరకు, రాజమండ్రి- విశాఖపట్నం- రాజమండ్రిల మధ్య తిరిగే నెంబర్ 07466/67 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, కాకినాడ పోర్ట్-విశాఖపట్నం- కాకినాడ పోర్ట్‌ల మధ్య తిరిగే నెంబర్ 17267/68 మెమో ఎక్స్‌ప్రెస్ రైళ్లను, గుంటూరు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17239 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 03 నుంచి 09 వరకు రద్దు చేశారు. అలాగే విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17240 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 04 నుంచి 10 వరకు రద్దు చేశారు. విశాఖపట్నం- విజయవాడ-విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 22701/02 ఉదయ్ ఎక్స్ ప్రెస్‌ను ఈ నెల 03నుంచి 09వరకు రద్దుచేయగా, విజయవాడ- ఒంగోలు-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 07461/07576 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 03న, విజయవాడ నుంచి గూడూరు వెళ్లే నెంబర్ 07500 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 04, గూడూరు నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 07458 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 05న రద్దు చేశారు.

**దారి మళ్లించిన రైళ్లు :**

ధాన్‌బాద్ నుంచి అల్లాపూజా వెళ్లే నెంబర్ 13351 ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 04, 07, 08 తేదీల్లో హాటియ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 12835 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 04న, టాటా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 12989 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07న, హాటియ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 18637 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08న నిడదవోలు, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడల మీదుగా మళ్లించారు.

**గుంటూరు డివిజన్‌లో రద్దు చేసిన రైళ్లు :**

గుంటూరు-డోన్ (ద్రోణాచలం)-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17228/27 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటి (ఈ నెల 03) నుంచి 09 వరకు రద్దు చేశారు. అలాగే కాచిగూడ-నడికుడి-కాచిగూడల మధ్యతిరిగే నెంబర్ 07791/92 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను, విజయవాడ- గుంటూరు- విజయవాడల మధ్యతిరిగే నెంబర్ 07783/88 ప్రత్యేక పాసింజర్‌రైళ్లను, గుంటూరు-మాచెర్ల- గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 07779/80 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైళ్లను, మాచెర్ల-నడికూడి- మాచెర్ల మధ్య తరిగే నెంబర్ 07580/79 ప్రత్యేక పాసింజర్ రైళ్లను, తెనాలి-రేపల్లె-తెనాలిల మధ్య తిరిగే నెంబర్ 07875/76 ప్రత్యేక పాసింజర్ రైళ్లను, నర్సాపూర్-గుంటూరు-నర్సాపూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 17282/81 ప్రత్యేక పాసింజర్ రైళ్లను నేటి (ఈ నెల 03) నుంచి 09 వరకు రద్దు చేశారు. గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 06 నుంచి 09 వరకు, కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07 నుంచి 10 వరకు, కాచిగూడ-మెదక్-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07577/78 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 07 నుంచి 10 వరకు రద్దు చేశారు.

రేపల్లె-మార్కాపురం-రేపల్లెల మధ్య తిరిగే నెంబర్ 07889/07890 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 03 నుంచి 09 వరకు గుంటూరు- మార్కాపురం-గుంటూరుల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.



## నేడు పెదజీయర్‌స్వామి చాతుర్మాస్యదీక్ష

**తిరుమల, జులై 2ప్రభాతవార్త ప్రతినిధి:** రామానుజాచార్యుల వంశపారంపర్య ఆచారంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం హెచ్‌హెచ్ పెదజీయర్‌స్వామి చాతుర్మాస్య దీక్ష సంకల్పం సోమవారం చేపడుతున్నారు. హైందవ సనాతన వైదిక ధర్మంలో ఈ చాతుర్మాస దీక్షలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. శ్రావణ, భాద్రపద, ఆశ్వయుజ, కార్తీక పవిత్ర మాసాలలో ఆచార్యపురుషులు స్నాన, జప, హోమ, వ్రత దానాదులను లోకకల్యాణార్థం నిర్వహించడం ఆనవాయితీ.

ఇందులో భాగంగా పెద్దజీయర్‌స్వామి నేతృత్వంలో చాతుర్మాస్య దీక్ష సంకల్పం అత్యంత వైభవంగా చేపడతారు. వ్యాస పూర్ణిమ మరుసటిరోజు నుండి ఈ చాతుర్మాస్య దీక్ష సంకల్పం చేయడం విశేషం. తిరుమల క్షేత్ర సాంప్రదాయాన్ని పాటిస్తూ ముందుగా పెద్దజీయంగారు తిరుమలలో బేడి ఆంజనేయస్వామి ఆలయం పక్కన ఉన్న జీయంగారు మఠంనుంచి చిన్నజీయంగారు శిష్యబృందంతో కలసి ముందుగా వరాహస్వామి ఆలయాన్ని, స్వామిపుష్కరిణి దర్శించిన అనంతరం ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆలయానికి విచ్చేస్తారు. ఇక్కడ ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా పెద్దజీయంగారు, చిన్నజీయంగారు శిష్యులను ఆహ్వానిస్తారు.

జీయంగార్లు వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తరువాత రంగనాయకుల మండపంలో పెద జీయర్‌కి మేల్‌ఛాట్‌వస్త్రాన్ని, చిన్నజీయర్‌కి నూలుచాటువస్త్రాన్ని బహుకరిస్తారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేస్తారు. ఈ శాస్త్రోక్త కార్యక్రమంతో చాతుర్మాసదీక్ష ప్రారంభిస్తారు.



## లోకం సుభిక్షంగా ఉండాలి

### శ్రీవారి సేవలో వేదవర్ధన్నతీర్థస్వామి

**తిరుమల,జులై 2ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో లోకం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఉడిపి శిరూర్‌మఠం మఠాధిపతి వేదవర్ధన్నతీర్థస్వామి తెలిపారు. ఆదివారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు చేరుకున్న స్వామికి టిటిడి అర్చకులు, అధికారులు ఆలయ సాంప్రదాయంతో స్వాగతం పలికారు. వెంకన్న దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## షార్‌లో మళ్లీ రాకెట్ ప్రయోగాల సందడి

### పదిరోజుల వ్యవధిలో రెండు ప్రయోగాలు



చంద్రయాన్-3 బృందాన్ని ఇటీవల అభినందిస్తున్న ఇస్రో ఛైర్మన్, మాజీ ఛైర్మన్లు తదితరులు

**శ్రీహరికోట (తడ), జులై 2 ప్రభాతవార్త:** శ్రీహరికోటలో మళ్లీ రాకెట్ ప్రయోగాల సందడి నెలకొంది. ఈ నెలలోనే రెండు రాకెట్లను ప్రయోగిస్తున్నారు. ఈ నెల 13న చంద్రయాన్-3ని ఎల్‌విఎం3 రాకెట్ ద్వారా ప్రయోగిస్తుండగా, 23న పిఎస్‌ఎల్‌వి సి-56 రాకెట్‌ను షార్ నుంచి ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా సింగపూర్ తదితర దేశాలకు చెందిన కమర్షియల్ ఉపగ్రహాల ప్రయోగం ఉంటుంది. షార్‌లో రెండు కీలక ప్రయోగాల నేపథ్యంలో శాస్త్రవేత్తలు బిజీ అయ్యారు. ముఖ్యంగా చంద్రయాన్-3 ప్రయోగం సరికొత్త పరిశోధనలకు అడ్డాగా మారనుంది. చంద్రునిపై విభిన్న పరిశోధనల నేపథ్యంలో ఇప్పటికి ప్రయోగించిన చంద్రయాన్-1, చంద్రయాన్-2ల ద్వారా ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఈసారి చంద్రయాన్-3ని ప్రతిష్టాత్మక ప్రయోగంగా భావిస్తున్నారు.

ఈ ప్రయోగం విజయవంతమైతే భవిష్యత్‌లో చంద్రునిపై కాలు మోపే వ్యోమగాములను సైతం మన రాకెట్ల ద్వారా ప్రయోగించుకునే సామర్థ్యాన్ని మెరుగుపరుచుకుంటామని ఇస్రో ధీమాగ ఉంది. చంద్రయాన్-3కి సంబంధించి వివిధ పరిశోధనలు, పరీక్షలలో పాల్గొన్న దేశంలోని శాస్త్రవేత్తల బృందాన్ని ఇప్పటికే ఇస్రో ఛైర్మన్‌తో పాటు మాజీ ఛైర్మన్లు, వివిధ ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు అభినందించి ఉన్నారు.

ఈ ప్రయోగం తర్వాత సరిగ్గా పదిరోజుల్లో శ్రీహరికోట నుంచి జరగనున్న పిఎస్‌ఎల్‌వి సి-56 ప్రయోగంద్వారా ఇస్రో మళ్లీ వాణిజ్య ఆదాయానికి తెరలేప నుంది. ఇప్పటికే వివిధ దేశాల అంతరిక్ష పరిశోధన సంస్థలు ఉపగ్రహాలను రూపొందించుకొని మన రాకెట్లద్వారా ప్రయోగించడానికి ఎదురు చూస్తున్నాయి. ఇటీవల చంద్రయాన్-3, ఆదిత్య ఎల్-1, గగన్‌యాన్ వంటి ప్రయోగాలపై దృష్టిపెట్టిన ఇస్రో వాణిజ్య ప్రయోగాలను కొంత తగ్గించింది. తిరిగి పిఎస్ ఎల్‌వి-సి56 రాకెట్ ద్వారా ఆ కొరతను తీర్చుకోవడానికి ప్రయత్నిస్తోంది.

## తండ్రితో పిల్లలు ఇష్టపూర్వకంగా ఉంటే అది నిర్బంధం కాదు: హైకోర్టు

**విజయవాడ,జులై2,ప్రభాతవార్త ప్రతినిధి:** తండ్రితో పిల్లలు ఇష్టపూర్వకంగా ఉంటే అది నిర్భందం కాదని హైకోర్టు స్పష్టం చేసింది. తండ్రి పిల్లలకు సహజ సంరక్షకుడని, ఆ బాధ్యతను ఆయననుంచి బలవంతంగా తీసుకోలేమని వ్యాఖ్యానించింది. తల్లిదండ్రుల నడమ వివాదాలు తలెత్తినప్పుడు పిల్లలు తమకు సమ్మతమై తండ్రితో ఉండటానికి ఇష్టపడితే దానిని కాదనలేమని తెలిపింది. హాస్టల్‌లో ఉంచిన తన పిల్లల్ని తండ్రి కిడ్నాప్ చేసి తీసుకుని వెళ్లిపోయారని, వారిని కోర్టు ముందు హాజరపరిచేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ చిత్తూరుకు చెందిన మహిళ హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్‌ను వేసారు. ఈ సందర్భంగా హైకోర్టు విచారణ చేస్తూ హెబియస్ పిటిషన్ అక్రమ నిర్భందమే పరమావది అని పేర్కొంటూ తల్లివేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ కేసు విచారణ సందర్భంలో హైకోర్టు పిల్లలతో మాట్లాడగా తండ్రి వద్ద తాము ఇష్టపూర్వకంగా ఉంటున్నామని వారు చెప్పడంతో తల్లిదాఖలు చేసిన పిటిషన్ను కొట్టేసారు. ఆ పిల్లలను తన కస్టడీ కావాలని తల్లి భావిస్తే సివిల్ కోర్టును ఆశ్రయించాలని న్యాయమూర్తి సూచించారు. ఈ కేసు వివరాలను న్యాయస్థాన వర్గాలు వెల్లడించాయి.



## వెంకన్నను దర్శించుకున్న జస్టిస్ శ్యామ్‌సుందర్

**తిరుమల,జులై 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ శ్యామ్‌సుందర్ కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికి వెంకన్న దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ధర్మరాజుల స్వామి ఆవరణలో పోటెత్తిన భక్త జనం

### పొంగళ్లతో తీర్చుకున్న మొక్కులు



ధర్మరాజుల స్వామి ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు పెడుతున్న దృశ్యాలు

**శ్రీకాళహస్తి, జులై 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళలు, పట్టణానికి చెందిన పలు ప్రాంతాలకు చెందిన మహిళలు తండోపతండాలుగా తరలివచ్చారు. ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలంటే చుట్టపక్కల గ్రామాల ప్రజలకు తిరునాళ్ళుగా ప్రసిద్ధి చెందింది. ప్రతి ఏడాది ఇక్కడ దుర్యోధన దుశ్శాసనవధ సందర్భంగా పొంగళ్లు పెట్టడం ఆనవాయితి. ఈ ఏడాది వేలాది మంది మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. తమను చల్లంగా చూడాలని పంటలు విస్తారంగా పండి గాదెలు నిండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకుంటూ పొంగళ్ళు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా వేల సంఖ్యలో కోళ్ళను బలి ఇచ్చారు. ఆవరణలోని మైదానంలో కనీసం ఒక్కసారికి వెయ్యిమంది పొయ్యలు ఏర్పాటు చేసి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో ఆలయ ప్రాకారం అంతా రక్తసిక్తమైంది. ఈ ఏడాది సరిగ్గా వర్షాలుకురవక పోవటంతో జనం పొంగళ్ళు పెట్టటానికి సుముఖత చూపారు. పొంగళ్ల సందర్భంగా ఆలయాధికారులు ముందుజాగ్రత్తగా పలు ఏర్పాట్లు చేశారు. మహిళాభక్తులు ఇబ్బందులు ఎదుర్కొకుండా ఈ సారి వినోదాలందించుటకు వచ్చిన రంగుల రాట్నాల్ని ఆవరణకు దూరంగా ఏర్పాటు చేశారు. అడుగడునా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు జాగ్రత్తలు తీసుకున్నారు. ఎవ్వరికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసారు. భద్రతను ఏర్పాటు చేసారు. ఇక మజిలి దుకాణాల్ని ఏర్పాటు చేసుకునే వ్యాపారులకు విఎంసి సర్కిల్ నుంచి ఆలయం వరకు రోడ్డుపక్కప ఏర్పాటుకు అనుమతించారు. ఇక పోలీసు అధికారులు ముందుజాగ్రత్తగా పిచ్చాటూరు నుంచి వచ్చే బస్సుల్ని ప్రభుత్వ డిగ్రీకళాశాల గ్రౌండ్ వద్ద చెన్నై వైపు నుంచి వచ్చే వాహనాల్ని సాయిబాబా సన్నిధి నుంచి ఆర్‌టిసి బస్టాండుకు మళ్ళించారు. విఎంసి సర్కిల్ నుంచి ఎలాంటి వాహనాల్ని అనుమతించలేదు.

## అక్టోబరు2న ఎంఎస్‌ఎంఇ యూనిట్లు ప్రారంభించాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి



**విజయవాడ,జూలై 2,ప్రభాతవార్త ప్రతినిధి:** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎం)ల యూనిట్లను క్లస్టర్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా అక్టోబరు2 నుంచి ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది 50వేల ఎంఎస్‌ఎంఈ యూనిట్లు నెలకొల్పి 7.50 లక్షల మందికి ఉపాధి కల్పించే దిశలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందుకు సంబంధించి తమ క్యాంపుకార్యాలయంలో ఎంఎస్‌ఎంఈ అధికారులతో సీఎస్ జవహర్‌రెడ్డి సమీక్షను నిర్వహించారు. ఇందుకు సంబంధించిన సమాచార పత్రాన్ని ఐఅండ్‌పీఆర్ అధికారులు విడుదల చేసారు. ఈ పరిశ్రమలు ఏర్పాటుకు అవసరమైన భూములను గుర్తించాలన్నారు. మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలని అధికారులను సీఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. 'ఒక జిల్లా, ఒక ఉత్పత్తి" విధానంలో ప్రతిజిల్లానుంచి కనీసం రెండు, మూడు ఉత్పత్తులను గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని పరిశ్రమలు, చేనేత జౌళిశాఖల అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఆదేశాలు జారీ చేసారు. గుంటూరు, విశాఖ, కాకినాడ జిల్లాలనుంచి ఇప్పటికే కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు పరిశ్రమల శాఖ కమీషనర్ ప్రవీణ్ కుమార్ సమావేశంలో సీఎస్ జవహర్‌రెడ్డికి వివరించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎం)ల యూనిట్లను అభివృద్ధి చేసే విషయంలో సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు వేగవంతంగా ఉండాలని సీఎస్ జవహర్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రభంజనంలా సాగిన లోకేష్ పాదయాత్ర

**నెల్లూరు జూలై 2, ప్రభాతవార్త-వైద్యం:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ఆదివారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కాకుపల్లికి చేరుకుంటున్న తరుణంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గుర్రాలు, కీలుగుఱ్ఱాలు, బొమ్మ ఏనుగులు, డీజేలతోపాటు నారాయణ మెడికల్ కళాశాల ప్రాంతం నుండి రూరల్ నియోజకవర్గంలోని లోకేష్ బసచేసిన కాకుపల్లి వరకు టిడిపి కార్యకర్తలు, అభిమానులు, నాయకులతో తరలివచ్చిన జనాలతో రోడ్డు కిక్కిరిసిపోయింది. నగరంలోని మినిబైపాస్‌లో ఉన్న అనిల్ గార్డెన్స్ నుంచి రోడ్లకు ఇరువైపులా నారా లోకేష్, కోటంరెడ్డి బ్రదర్స్ కలిసి ఉన్న ఫ్లెక్సీలను రోడ్ల మధ్యలో పసుపుపచ్చ జెండాలను కాకుపల్లి వరకు ఏర్పాటు చేశారు. కాకుపల్లిలో లోకేష్ విడిది చేసిన దగ్గర భారీగా బాణాసంచా పేల్చి, మేళతాళాల మధ్య సాంప్రదాయ పద్ధతిలో పూర్ణకుంభంతో వేదపండితుల మంత్రోచ్ఛరణలతో లోకేష్‌కు ఘనంగా స్వాగతం పలికారు. మొక్కజొన్న పొత్తులతో ప్రత్యేకంగా తయారు చేసిన 30 అడుగుల భారీ గజమాలను క్రేన్‌తో లోకేష్‌కు వేశారు. యువగళం పాద యాత్ర కోటంరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఎవరూ ఊహించని విధంగా జనసంద్రమైంది. దారి పొడవునా కేరళ నృత్యాలు, 108మంది మహిళలచే లోకేష్‌కు దిష్టి తీసే కార్యక్రమం, క్రేన్లతో 5 రకాల గజమాలల సత్కారాలు, ప్రత్యేక ఆకర్షణగా దిష్టిమాల, పేపర్‌బాంబ్స్, ప్రత్యేక డీజే వ్యాన్, కొమ్ము కోయల నృత్య స్వాగతాలతో అబ్బురపరచే కళాజాతా లతో సింహపురి చరిత్రలో నిలిచిపోయేలా పాదయాత్ర నడిపించారు. కోటంరెడ్డి బ్రదర్స్‌తోపాటు ఆనం రామనారాయణరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం వెంకటరమణారెడ్డి, తదితరులు లోకేష్‌కు స్వాగతం పలికారు.



### శాస్త్రోక్తంగా ముగిసిన

## గోవిందరాజుని జ్యేష్టాభిషేకం

**తిరుమల,జులై 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న గోవిందరాజస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించిన జ్యేష్టాభిషేకం ఆదివారం సాయంత్రం తిరిగి బంగారుకవచం ధారణతో ముగిశాయి. ఉదయం శ్రీదేవిభూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు కల్యాణమండపంలో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలంతో విశేషస్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులకు తిరిగి బంగారుకవచాలు ధరింపజేశారు. ఆదివారం మధ్యాహ్నం శతకలశస్నపనం, సాయంత్రం ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ వీధి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## కదం తొక్కిన శివభక్తులు: శివనామస్మరణతో పునీతం

### రూ.కోట్లతో అతిథి గృహాలు: సమాచారం లేక వెలవెల



శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి నిరీక్షిస్తున్న భక్త జనం

**శ్రీకాళహస్తి,జూలై 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం కిట కిటలాడింది. రెండు రోజులుగా ఆలయానికి భక్తులు పోటేత్తారు. శనివారం త్రయోదశి, ఆదివారం, సోమవారం గురుపౌర్ణమి కావటంతో భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. దాంతో ఎటు చూసినా భక్తులే భక్తులు అన్నట్లు మారింది. శివనామస్మరణతో ఆలయ పరిసరాలు పునీతమయ్యాయి. భక్తి శ్రద్ధలతో ఇక్కడకు వస్తున్న భక్తులకు అన్ని పుణ్యక్షేత్రాల్లోలాగే సమస్యలు ఎదురౌతున్నాయి. వచ్చిన భక్తులకు సమాచార లోపం. మరో వైపు ఆలయ అస్తవ్యస్త విధానాలు, పట్టించుకోని అధికారులతో వ్యవస్థ గందరగోళంగా మారింది. ఆలయం పరిసరాల్లోఎటు చూసినా 'దళారుల దందా'తో వచ్చిన భక్తులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. దోపిడికి గురౌతున్నారు.

**కోట్లు వెచ్చించారు. ప్రచారం మరిచారు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తుల సంఖ్యను పరిగణలోకి తీసుకొని గత ప్రభుత్వ హయాంలో లోబావిలో రూ.12కోట్లతో 125గదుల సత్రాలను నిర్మించారు. ఏడాది క్రితం ఈసత్రాలను అంగరంగ వైభవంగా ప్రస్తుత పాలకులు ప్రారంభించారు. అయితే ఈ సత్రాలు పట్టణానికి దూరంగా ఉంటాయి. కానీ అన్ని సదుపాయాలతో ఉన్న ఈ సత్రాలకు సంబంధించిన సమాచారం అందించటంలో దేవాదాయశాఖ అధికారులు విఫలమౌతున్నారని చెప్పవచ్చు. పట్టణ నడిబొడ్డులోని కృష్ణారెడ్డి మండపం వద్ద సెంట్రల్ రిసెప్షన్ ఏర్పాటు చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ పట్టణంలోని ప్రైవేటు లాడ్జిల వ్యాపారులకు లాభం చేకూర్చుతున్నారు. దాంతో రాత్రి వేళల్లో వచ్చే యాత్రికులు ప్రైవేటు లాడ్జిల మోసాల్లో నష్టపోతున్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. సాయంత్రం రాహుకాల సమయంలో రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆదివారం ఓ వైపు సామాన్య భక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది. రాహుకేతుదోష నివారణ పూజలుసుమారు 5వేలు పైగాజరిగాయి.

**30వేల మంది దర్శనం: 5వేలు దాటిన పూజలు:**

తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలివచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ కెవి సాగర్‌బాబులు తమ సిబ్బందికి దిశ దెశ నిర్దేశం చేసారు. ఆదివారం 30వేలకు పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 5వేలు దాటాయి. అభిషేకాలు వంద, మహాన్యాసపూర్వక ఏకాదశ 30 మృత్యుంజయ అభిషేకాలు 6జరిగినట్లు ప్రకటించారు.

## తిరుమలకు భారీగా పెరిగిన భక్తులు



**తిరుమల,జులై 2 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు ముగింపునకు చేరుకోవడం... వారాంతం కలసి రావడంతో ఆదివారం ఉదయానికి కలియుగ వైకుంఠం తిరుమల భక్తజనసంద్రంగా మారింది. వారాంతపు సెలవులతో శని, ఆదివారాలు వెంకన్న దర్శనానికి దేశంనలుమూలలనుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. దివ్యదర్శనం, టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్ల కోసం భక్తులు తెల్లవారు జామున నుండే బారులుతీరారు. సాధారణ సర్వదర్శనంలో కూడా అనుమతినిస్తుండటంతో వేలాదిగా భక్తులు వైకుంఠమ్ 2కు చేరుకుంటున్నారు. ఆదివారం ఉదయానికి వైకుంఠం2లోని క్యూకాంప్లెక్స్‌ల వెలుపల ఏటిసి వరకుక్యూలైన్లలో బారులుతీరారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి 24గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరు గంటలపైగానే భక్తులునిరీక్షిస్తున్నారు.

## పెళ్లైన మూణ్ణాళ్లకే మృత్యుఒడిలోకి

**నెల్లూరు క్రైమ్, జులై 2, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ పరిధిలోని నారాయణ మెడికల్ కళాశాలలో హౌస్ సర్జన్ చేస్తున్న చైతన్య అనే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల కథనం ప్రకారం.. శ్రీకాకుళంజిల్లా పలాసకు చెందిన చైతన్యకు మూడు నెలల క్రితం వివాహం జరిగింది. చైతన్య భర్త విజయనగరంలోని వైద్యశాలలో పీజీ చేస్తున్నారు. భార్యభర్తలమధ్య ఇటీవల మనస్పర్ధలు చెలరేగాయి. ఈ నేపథ్యంలోనే శనివారం రాత్రి ఫోన్‌లోనే ఇరువురి మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం జరిగినట్లు తెలిసింది. భర్తతో తాను వేగలేకపోతున్నానని, అందువల్లే తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు పలాసలోని తల్లికి ఫోన్ ద్వారా చైతన్య తెలియజేసింది.

దీంతో కంగారుపడిన తల్లి వెంటనే చైతన్య స్నేహితులకు సమాచారం ఇచ్చింది. స్నేహితులు చైతన్య గదివద్దకు వచ్చి తలుపులు తట్టినా ఎంతసేపటికి తెరవకపోవడంతో హాస్టల్ వార్డెన్‌తో పాటు సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు తలుపులు పగలగొట్టి చూడగా అప్పటికే ఫ్యాన్‌కు ఉరివేసుకుంది. వెంటనే చైతన్యను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. చైతన్య ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు వాటిలో వివరాల ఆధారంగా విచారణ చేపట్టారు.

వార్త

మేధావి అంటే ఆశ్చర్యపడేవాడు కాదు,
ఆశ్చర్యపరిచేవాడు.

-డేవిడ్ మెకాల్నే

# పుతిన్ పొగడ్తల ఆంతర్యం!

ఉక్రెయిన్‌పై దండయాత్రతో ప్రపంచ వ్యాప్తంగా తీవ్రనిరసనలు ఎదుర్కొన్న దంతోపాటు పాశ్చాత్యదేశాలనుంచి ఆంక్షలు ఎదుర్కొంటున్న రష్యాఅధ్యక్షుడు పుతిన్ ఒక్కసారిగా భారత ప్రధాని నరేంద్రమోడీని ప్రశంసలతో ముంచెత్తడం ఇపుడు చర్చనీయాంశం అయింది. అంతేకాకుండా మోడీ తనకు గొప్ప స్నేహితుడని, భారత్‌లో ప్రధాని మోడీ చేపట్టిన మేకిన్ ఇండియా అద్భుత విజయం సాధించిందని, ప్రపంచదేశాల్లో అభివృద్ధికి మార్గదర్శకం అయిందని కూడా మోడీని పుతిన్ పొగడ్తలతో ముంచెత్తారు. అయితే ఈ ప్రశంసల్లో అంతుబట్టని రహస్యవైఖరి కూడా దాగి ఉందనిపిస్తోంది. మోడీ ఇటీవలే మూడురోజులపాటు అమెరికాలోపర్యటించారు. పర్యటించిన ప్రతిచోటా భారత ప్రధానికి నీరాజనాలు అర్పించారు. ప్రవాసభారతీయుల నుంచి అమెరికాలోని బడా పారిశ్రామిక వాణిజ్యవేత్తల నుంచి అంచనాలకు మించిన ప్రశంసలు లభించాయి. శ్వేతసౌధంలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ దంపతులు ఇచ్చిన అధికారిక విందులో పాల్గొనేందుకు అమెరికా వ్యాప్తంగా ప్రముఖులు పోటీపడ్డారు. ఇక ఆ సంగతి అటుంచితే ఉభయసభలనుద్దేశించి మోడీ చేసిన ప్రసంగానికి చట్టసభలనుంచి అపూర్వస్పందన లభించింది. మోడీ చేసిన ప్రసంగ ప్రతులను ఆయన సంతకంచేసిన కాపీలను చేజిక్కించుకునేందుకు ఎంపిలే పోటీపడ్డారు. దీనితో మోడీ ప్రతిష్ట అంతర్జాతీయంగా మరింతగా ఇనుమడించింది. తనబద్ధశత్రువు అమెరికాతో తన ఆప్తమిత్రుడు చేరువయిపోతున్నాడనుకున్నాడో ఏమోకానీ పుతిన్ మాత్రం అమాంతం ఒక్కసారిగా ప్రధానిపైనా, భారత్‌పైనా అత్యంత ప్రేమను కుమ్మరించారు. వాస్తవానికి 1950 ప్రాంతంనుంచే భారత్ రష్యాలమధ్య సంబంధాలు కొనసాగుతున్నాయి. రక్షణ, చమురు, అణుశక్తి అంతరిక్ష రంగాల్లో రెండుదేశాలమధ్య పరస్పర సహకారం ఉంది. కానీ చైనాకు రష్యా దగ్గరవుతుండటంతో ఇపుడు భారత్ రష్యా దౌత్యబంధంపై అనుమానాలుపెరిగాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం తర్వాత చైనాకు రష్యా మరింతగా చేరువయిందని నిష్కర్షగా చెప్పవచ్చు. కానీ పూర్వకాలంలో అనేక సమయాల్లో రష్యా తన వీటోను కూడా ఉపయోగించి భారత్‌కు మద్దతుగా నిలిచింది. భారత్ పాకిస్థాన్‌లమధ్య యుద్ధ విరమణకు మధ్యవర్తిగా సోవియట్ వ్యవహరించింది. పాకిస్థాన్‌తో మరోసారి భారత్ యుద్ధం చేసినపుడు ఐక్యరాజ్యసమితిలో భారత్‌కు మద్దతుపరంగా సోవియట్ తన వీటో అధికారాలు ఉపయోగించింది. వాస్తవానికి ఆరుదశాబ్దాలక్రితం చైనాతో జరిగిన యుద్ధం తర్వాత సోవియట్‌రష్యాతో భారత్ రక్షణబంధం మరింతగా బలపడింది. భారత రక్షణ రంగంలో సోవియట్‌తయారీ ఆయుధాలు 70శాతంగాను, ఎయిర్‌ఫోర్స్‌లో 80శాతం, నౌకాదళంలో 85శాతంగా ఉంది. విమాన వాహక నౌకను మొదటిసారి రష్యానుంచే కొనుగోలుచేసింది. వీటన్నింటినేపథ్యంలో రెండుదేశాల మధ్య శాంతి, స్నేహం, సహకారపరంగా త్రైపాక్షిక ఒప్పందాలుకూడా జరిగాయి. సోవియట్‌యూనియన్ కుప్పకూలిన సమయంలో ఇండోరష్యన్ స్నేహబంధం సహకారబంధంగా మారింది. ఈ ఒప్పందాలపై ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ సంతకాలుచేసారు. యుద్ధంలో ఆయుధ సహకారంతోపాటు దౌత్యపరమైన మద్దతుకూడా ఇస్తామని భారత్‌కు అండగా సోవియట్‌నిలిచింది. అప్పటినుంచి రష్యాభారత్ బంధాలు విడదీయలేనివిగా మారిపోయాయి. అదే తీరుతో భారత్‌కూడా ఐక్యరాజ్యసమితిలో ఉక్రెయిన్ యుద్ధంపై ఓటింగ్ జరిపితే భారత్ ముందుకు రాలేదు. రష్యా చేస్తున్న దండయాత్రను కూడా భారత్ ఇప్పటికీ విమర్శలుచేయలేదు. జి20, జి7 దేశాల సదస్సుల్లో కూడా భారత ప్రధానికి ఉక్రెయిన్ యుద్ధంపై ప్రశ్నల పరంపర ఎదురైనా ఇది యుద్ధాలయుగం కాదని, చర్చలు సామరస్యవాతావరణంలో సంప్రదింపులే పరిష్కారవేదికలని వ్యూహాత్మకంగా మోడీ బదులిచ్చారు. వీటన్నింటి నేపథ్యంలో మేకిన్ ఇండియాను ప్రస్తావిస్తూ రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌తో తమబంధం ఇప్పటిది కాదని, దశాబ్దాలుగా విడదీయలేనిదన్నారు. అంతేకాకుండా మోడీ తనకు లభించిన గొప్ప స్నేహితుడని కూడా ప్రశంసలతో ముంచెత్తారు. భారత్‌చేపట్టిన స్థానిక తయారీ విధానం ఎంతో గొప్పదని తయారీ రంగం, ఉత్పత్తుల అసెంబ్లింగ్ వంటివాటితో భారత్ స్థానికంగానే అభివృద్ధికి వేదిక అవుతున్నదన్నారు. మేకిన్ ఇండియా భారత ఆర్థికవ్యవస్థపై ఎంతోప్రభావం చూపించిందని, ఎవ్వరికీ హాని కలుగని రీతిలో మేకిన్ ఇండియాను ప్రవేశపెట్టి విజయవంతంగా తన మిత్రుడు అమలుచేసాడని ప్రశంసలు కురిపించారు. ఇతర దేశాలు కూడా భారత్ చేపట్టిన మార్గాలను అనుసరించాలనిసూచించారు. పశ్చిమదేశాల ఆంక్షలు ఎదురవుతున్నా రష్యాలో కూడా అపార అవకాశాలున్నాయని పుతిన్ ఇన్వెస్టర్లను ఊరించే యత్నంచేసారు. ఉక్రెయిన్‌పై దండయాత్రను కొనసాగిస్తున్నా, పశ్చిమదేశాల ఒత్తిడి ఉన్నప్పటికీ భారత్ రష్యానుంచి ముడిచమురును కొనుగోలుచేసింది. భారత్ చమురు దిగుమతుల్లో 46శాతం రష్యానుంచే వచ్చాయి. వీటన్నింటి దృష్ట్యా భారత్, రష్యాల మైత్రీబంధం ఎంతో పటిష్టమైనదని చెప్పేందుకే పుతిన్ ఈ ప్రయత్నం చేసినట్లు కనిపిస్తోంది. అంతేకాకుండా దేశరాజధానిలోని రష్యా రాయబారి సైతం భారత్ రష్యాకు వ్యూహాత్మక మిత్రుడని భారత్‌లో డిమాండ్ ఉన్నంత వరకూ రష్యా చమురు సరఫరా చేస్తామని చెప్పారు. చైనాతోబంధం బలపడుతున్నదన్న అపోహలు పెరుగుతున్నా, భారత్‌తో తమబంధం చెక్కుచెదరదని చెప్పుకొచ్చారు. అయితే పుతిన్‌ప్రశంసలు మాత్రం మోడీ అమెరికా పర్యటన నేపథ్యంలో చేయడంతో అమెరికాకు ఎక్కడ చేరువవుతున్నారోనన్న భావనతో వ్యూహాత్మకంగా వ్యవహరించారని తెలుస్తోంది. వాణిజ్యపరంగా భారత్‌ను ఉదహరిస్తూ ఇన్వెస్టర్లకు గేలంవేసేందుకుకూడా పుతిన్‌చాకచక్యంగా వ్యవహరించారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

ప్రజల భాషలో మాట్లాడాలి,
మేధావుల ఒరవడిలో
ఆలోచించాలి.



అరిస్టాటిల్

బహిరంగంగా కనిపించే మురికి
గుంటలకన్నా, మనసులో
మాలిన్యంగల వ్యక్తుల వల్లే జాతికి
ప్రమాదం.



డా॥ రాధాకృష్ణన్

# కుంగుబాటుతో కుదేలవుతున్న యువత

**దేనికైనా ఓపిక ఉండాలి. సమస్యలు లేని మనిషి లేడు. మనిషికే కాదు భూమిపైన ఉన్న ప్రతిప్రాణికి కూడా దేని సమస్య దానికుంది. కష్టాలు వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలి. గుండెను సైతం బండరాయి చేసుకోవాలి. కొన్నింటిని వదిలేయాలి. కొన్ని త్యాగాలు చేయాలి. ప్రతి సమస్యకి పరిష్కారం ఉంటుంది. కాబట్టి ఆ దిశగా ప్రయత్నంచేస్తే ఎంతపెద్ద సమస్య అయినా నీ ముందు చిన్నదిగానే కనిపిస్తుంది. మహామహులకే తప్పలేదు అవమానాలు, అవరోధాలు, ఆటంకాలు అలాంటివారు ఎలా పైకెదిగారు అనేది ఆలోచించాలి. మన టార్గెట్ ఏదైతే అనుకొంటామో ఆ టార్గెట్ మీద మనసుపెడితే జీవితం హాయిగా, ప్రశాంతంగా ముందుకుసాగుతుంది.**

మోటె చిరంజీవి

నేటి సమకాలీన ప్రపంచంలో ఆత్మహత్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. దీనికి కారణా లేంటి? దీనికి కారణం ఎవరు? ఆత్మహత్య చేసుకోవడానికి, ఆ దిశగా ఆకర్షితులు కావడానికి ఎవ రైనా ప్రేరేపిస్తున్నారా అనేది ఒకసారి దీనిని మననం చేసుకోవాల్సిన అవ సరం ఎంతైనా ఉంది. ఇందులో ముఖ్యంగా ఆత్మహత్యలతో ఎక్కువగా ఉంటున్న వారిలో యువత శాతం ఎక్కువగా ఉంటుంది. ఉక్కునరాలు, ఇనుపకండరాలు కలిగిన యువతే దేశానికి ప్రధానం అంటారు స్వామి వివేకానంద. కాని అలాంటి యువతే ఎక్కువగా ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. యువతలో మానసిక ఉద్రేకంతో ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ కాలంలో యువతలో ధైర్యం సడలి, సమస్యలను ఎదుర్కోలేక, తల్లిదండ్రులకు కొన్ని విషయాలను చెప్పుకోలేక తమలో తాము మదనపడుతూ కృంగి, కృశించి క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. వీటిలో లవ్ ఎఫైర్స్ ఎక్కువగా కనిపిస్తాయి. కొందరిలో ప్రేయసి మోసం చేసిందని, ప్రియుడు మోసం చేశాడని, మార్కులు తక్కువగా వస్తున్నాయని అయితే మరికొందరిలో తల్లిదండ్రులు మందలించారని ఉపాధ్యాయులు మందలించారనే ఉద్దేశ్యంతో ఇలాంటి బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. నేటికాలంలో ఎక్కువగా మానసిక కుంగుబాటుతో ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఇందులో ఎక్కువగా 25-35 ఏళ్లలోపు వారు 33 శాతం, 15-25 ఏళ్ల వయసుగలవారు 23 శాతం, 35-45 ఏళ్లవయసుగలవారు 21 శాతం ఉండటం ఆందోళన కలిగించే అంశం. అలాగే ఆత్మహత్యలకు పాల్పడేవారిలో 10-15 శాతం మంది క్షణికావేశంతో నిర్ణయం తీసుకుంటున్నారు. మరికొంత మందిని పరిశీలిస్తే పెళ్లిళ్లు చేసుకొని చాలీచాలని జీతాలతో వారి జీవితాలను చీకటిపాలు చేసుకొంటున్నారు. ఆర్థిక పరిస్థితులు మెరుగుపరుచుకొనే ఆలోచన లేక, ఆధారం లేక, ఎవరి ఆసరా దొరకక అప్పుల ఊబిలో చిక్కుకొని చనిపోతున్నారు. మన దేశానికి వెన్నుముక రైతు అంటారు. అలాంటి రైతు నడ్డివిరిగే పరిస్థితి వచ్చింది. పంట దిగుబడి రావాలంటే పైరుకు ఎరువులు, మందులను అప్పులు తెచ్చి కొడితే చివరకు మార్కెట్లోకి పంటను తీసుకెళ్తే గిట్టుబాటు ధర రాక, చేసేది ఏమీ లేక దిగులు చెంది ఉరితాళ్లకు ఊగుతున్నారు. ఇక వృద్ధుల విషయానికొస్తే అంటే 40పై చిలుకు వయస్సున్న వారిలో అత్త కోడలు పోరు, అవ్వబిడ్డల పోరు, అయ్యకొడుకుల తగాదాలు, అన్నదమ్ముల తగాదాలు ఇలా ఉన్నాయి. భూమికొరకు తగాదాలు, ఆస్తి కొరకు అల్లరులు, నీడలేని నిరుద్యోగ యువకులు, అనాథల ఆర్తనాదాలు, ఆకలి కేకలు, ఇవన్నీ కూడా క్షణికావేశంలో మానసిక కృంగుబాటుతో ఆత్మహత్యలకు గురవుతున్నారు. జీవితంలో ఎన్నో రకాలైన ఒత్తిళ్లకు లోనవుతుంటాడు మానవుడు. రోజువారీ జీవన ప్రయాణంలో అందరూ వివిధ సమస్యలను ఎదుర్కొంటున్నవారే. అయితే కొందరు మాత్రం వీటిని భూతద్దంలో పెట్టి చూసి తీవ్ర మానసిక వేదనకు గురై ఇక తనువు చాలించాలని అనుకుంటారు. డిప్రెషన్‌కు గురైనప్పుడు మానసికంగానే కాక, శరీర అవయవాల్లోనూ మార్పులు జరిగి శారీరక సమస్యలకు కూడా కారణం అవుతోంది. ఉదాహరణకు తలనొప్పి, తలతిరుగుట, అతిగా తినడం, పూర్తిగా తిండి మానేయడం, అజీర్ణం, సరైన సమయానికి నిద్రపట్టకపోవడం, అతిగా నిద్రపోవడం, శక్తి తగ్గి నీరసించడం, లేదా శారీరక రుగ్మతలు తగ్గకపోవడం వంటి లక్షణాలు తలెత్తుతాయి. అయితే ఇందు



లోంచి బయటపడాలంటే కొన్ని సూచనలను పాటించాల్సిందే. మనసు ప్రశాంతంగా ఉంచుకోవడం, పుస్తక పఠనం అలవాటు చేసుకోవడం, బాధ కలిగించే విషయాల నుంచి మనసును మళ్లించే ప్రయత్నం చేయడం, పిక్నిక్ వంటి వాటికి హాజరు కావడం, చిన్న విషయాల గురించి అనవసర ఆందోళనను వదిలిపెట్టడం, ప్రశాంత వాతావరణంలో సమస్యలను పరిష్కరించుకోవడం, బ్రీతింగ్ వ్యాయామాలు చేస్తుండటం, తరుచు పిల్లలతో బయటకు వెళ్లి సరదాగా గడపడం, ఇష్టమైన పనులు చేయడం, వంటివి చేస్తే దాదాపు డిప్రెషన్ నుంచి విముక్తులు కావచ్చని నిపుణులు చెబుతున్నారు. కొందరిలో శ్రమ అధికమవడంతోపాటు ఏదో సాధించాలనే తపన ఒక్కోసారి మానసిక స్థిమితం లేకుండా చేయడం, ఏదో జరిగిపోతున్నట్లు అనిపించడం, ఎంత ప్రయత్నించినా అందులోంచి బయటికి రాలేకపోతున్నట్లు ఉండడం, దీనికితోడు ఆత్మన్యూనతాభావం, శారీరక సమస్యలు మరింత దిగజార్చుతాయి. ఇలాంటి పరిస్థితి ఒత్తిడి అని చెప్పవచ్చు. కొన్ని రకాల లక్షణాలను అంచనా వేసి వాటి తీవ్రతను బట్టి డిప్రెషన్‌ను గుర్తించవచ్చు. అలాగే డిప్రెషన్ ఏ స్థాయిలో ఉందో కూడా తెలుసుకోవచ్చు. ఉదాహరణకు నీరసం, చికాకు, నిరాశ, అభద్రతాభావం, అంతా శూన్యమైపోతున్నట్లుగా అనిపించడం, తప్పు చేస్తున్నట్లు మనసుకు అనిపిస్తుండడం, ఏకాగ్రత కోల్పోవడం, జ్ఞాపకశక్తి లోపం, చెడు జరుగుతుందేమోనని భయాందోళనకు గురికావడం, ఇష్టపడుతున్న వాటిని అయిష్టపడటం వంటి మానసిక పరమైన అంశాలు డిప్రెషన్‌కు లోనయ్యారని చెప్పడానికి లక్షణాలు. ఇలాంటి ఆలోచన ఉన్నవారు నిద్రపోరు, తెల్లవారు జామున 3-4గంటలకే లేచి కూర్చుంటారు. ఆహారం సక్రమంగా తీసుకోరు. క్రమేణ బరువు తగ్గుతుంటారు. ఏపనిలోనూ ఉత్సాహం చూపరు. పనులువాయిదా వేస్తుంటారు. ఒంటరిగా గడిపేం దుకు ఇష్టపడతారు. నేను చేయలేను, ఇది నావల్ల కాదు, నాతోనే ఇంట్లో ఉన్నవారికి కష్టాలు, ఈ జీవితం దండగ, చనిపోతే బాగుండు అనే ఆలోచనతో తమ అమూల్యమైన జీవితాన్ని అబాసుపాలు చేసుకుంటున్నారు. ఇది ఇలావుంటే తాగుడుకు బానిసై, చెడు వ్యసనాలకు బానిసై భార్య, పిల్లలను పోషించక, మీ మానాన మీరు బతకండి అన్నప్పుడు ఆ తల్లి, పిల్లలు కూడా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పురుగుల మందు తాగో, తినో తాను తనపిల్లలు కానరాని లోకాలకు వెళ్తున్నారు. కొంతమందిలో సూటి పోటి మాటలు వినడం ఇష్టం లేక, పడడం లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎక్కువ మంది మానసిక వైకల్యం, కుంగుబాటు, ఆందోళన, దురలవాట్లకు బానిసవడం వంటి వాటితోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వీరిలో ఆత్మహత్య అనే ఆలోచన అప్పటికప్పుడు రాదు. ఏదో ఒక సందర్భంలో సన్నిహితులు, స్నేహితులు, కుటుంబ సభ్యుల వద్ద వారు పడుతున్న కష్టాలను వేదనను, వారి దృష్టికి తీసుకు వచ్చినప్పుడు వారి మాటలను ఇతరులు తేలికగా తీసుకోవడం వల్ల అది ఆచరణ వరకువస్తుంది. దీనికి ఇతరులు అప్పుడే ధైర్యం చెప్పిఅండగా ఉంటే ఆత్మహత్యలు చేసుకునేవారి సంఖ్య ఉండనే ఉండదు. దేనికైనా ఓపిక ఉండాలి. సమస్యలు లేని మనిషి లేడు. మనిషికే కాదు భూమిపైన ఉన్న ప్రతిప్రాణికి కూడా దేని సమస్య దానికుంది. కష్టాలు వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలి. గుండెను సైతం బండరాయి చేసుకోవాలి. కొన్నింటిని వదిలేయాలి. కొన్ని త్యాగాలు చేయాలి. ప్రతి సమస్యకి పరిష్కారం ఉంటుంది. కాబట్టి ఆ దిశగా ప్రయత్నంచేస్తే ఎంత పెద్దసమస్య అయినా నీ ముందు చిన్నదిగానే కనిపిస్తుంది. మహా మహులకే తప్పలేదు అవమా నాలు, అవరోధాలు, ఆటంకాలు అలాంటివారు ఎలా పైకెదిగారు అనేదిఆలోచించాలి. మన టార్గెట్ ఏదైతే అనుకొంటామో ఆ టార్గెట్ మీద మనసుపెడితే జీవితం హాయిగా, ప్రశాంతంగా ముందుకుసాగుతుంది. అందుకే ఆత్మహత్యలు వద్దు, అప్యాయత, అనురాగాలతో జీవించాలి. ఇలాగే అన్నింటినీ భరిస్తూ ఒడిదుడుకులను ఎదుర్కొని జీవితాన్ని ముందుకు సాగించాలి. అప్పుడే జీవితానికి ఒక సార్థకత వస్తుంది. ●

# అభివృద్ధి పథంలో భారత్, ఈజిప్ట్ సంబంధాలు!

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

ఈజిప్ట్ పర్యటనలో ప్రధాని మోడీ ఆదేశ గ్రాండ్ ముఫ్తీ షాకీ ఇబ్రహీం అబ్దుల్ కరీమ్‌తో భేటీ అయ్యారు. ఉగ్రవాద నిరోధక చర్యలతోపాటు సామాజిక సామరస్యం, రాడికలిజం, పలు అంశాలలో పరస్పర సహకారం వంటి కీలక విషయాలపై చర్చించారు. ఈజిప్ట్ సామాజిక న్యాయశాఖ ఆధ్వర్యంలో ఇస్లామిక్ న్యాయ పరిశోధన కోసం దార్-అల్-ఇఫ్తాలో భారతదేశం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఐటి' ఏర్పాటు చేస్తుందని మోడీ ఈ సందర్భంగా వెల్లడించారు. భారతదేశంలో మోడీ పరిపాలన అద్భుతంగా ఉందని, భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అల్లామ్ వ్యాఖ్యానించారు. భారతదేశానికి గొప్ప సంస్కృతి ఉందని, ఇటీవల తాను భారత్‌లో పర్యటించినప్పుడు ప్రత్యక్షంగా చూశానని చెప్పారు. 'అల్లామ్'ను కలుసుకోవడం అత్యంత గౌరవంగా భావిస్తున్నానని మోడీ అన్నారు. భారత్-ఈజిప్ట్ దేశాల మధ్య సంబంధాలపై ప్రజల మధ్య ఉన్న సంబంధాలపై లోతైన చర్చలు జరిపారు. అంతేకాకుండా భారత్-ఈజిప్ట్ సంస్కృతి, ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలపై చర్చించారు. అదే విధంగా మోడీతో భేటీ కావడం తనకి ఎంతో సంతోషంగా ఉందని అల్లామ్ పేర్కొన్నారు. కాగా గత నెలలో గ్రాండ్ ముక్తి భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పెంచుకోవాలని ఈజిప్టు భారతదేశ అధినేతలు సంకల్పించారు. ఇందుకు సంబంధించిన అనేక రంగాల్లో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈజిప్ట్ దేశ అధ్యక్షుడు అబ్దుల్ పత్తా ఎల్‌సిసి ఆహ్వానం మేరకు రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పెంచుకునేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆ దేశంలో రెండు రోజులు పర్యటించారు. ఈ సందర్భంగా వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, పునరుత్పాదక ఇంధనం, సంస్కృతి రంగాల్లో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఇద్దరు అధినేతలు కట్టుబడి ఉన్నారు. ఎల్‌సిసితో సమావేశమైన సందర్భంగా ద్వైపాక్షిక, వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాలపై మోడీ సంతకాలు చేశారు. వ్యవసాయం, పురావస్తు, తత్వశాస్త్రం, పోటీ చట్టానికి సంబంధించి మూడు అవగాహన ఒప్పందాలతోపాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగాల్లోనూ భారత్ ఈజిప్ట్ మధ్య ఒప్పందాలు జరిగాయి. ఈజిప్టులో ఎంతో ప్రతిష్టాత్మక అవార్డు 'ఆర్డర్ ఆఫ్ ది నైల్'తో మోడీని అబ్దుల్ సత్తా ఎల్‌సిసి సన్మానించారు. 1915లో ప్రారంభించిన ఈ పురస్కారాన్ని మానవాళికి విశేష సేవలు అందించే దేశాధినేతలు, రాజులు ఉపాధ్యక్షులకు అందిస్తూ ఉంటారు. అంతర్జాతీయ స్థాయిలో మోడీకి ఇది 13వ పురస్కారం. కైరోలోని 1000 నాటి 13,560 చదరపు మీటర్లలో విస్తరించిన పురాతన అల్ హాకీమ్ మసీదును ప్రధానమంత్రి మోడీ సందర్శించారు. మసీదు గోడలు తలుపులపై చెక్కిన శాసనాలను పరిశీలించారు. 11వ శతాబ్దానికి చెందిన ఈ మసీదులో ఇటీవల చేపట్టిన పునరుద్ధరణ పనులను దావూదీ బోహ్రా వర్గానికి చెందిన మతపెద్దలు మోడీకి వివరించారు. కైరోలోని ఆల్ హాకీమ్ మసీదును సందర్శించడం చారిత్రాత్మకం. ఈజిప్టు గొప్ప వారసత్వం, సంస్కృతికి గొప్ప చిహ్నం అని మోడీ అనంతరం ప్రకటించారు. మొదటి ప్రపంచ యుద్ధ వీరుల స్మారకమైన కైరోలోని హెలియో పోలీసువార్ సిమెట్రీని సందర్శించి అమరులకు మోడీ నివాళులర్పించారు. ప్రపంచంలోని ఏడు వింతలో ఒకటేనా గ్రేట్ పిరమిడ్స్ ఆఫ్ గీజాను ప్రధాని మోడీ సందర్శించారు. గీజా పిరమిడ్‌కు సంబంధించిన విషయాలను మోడీ అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కైరో ఈజిప్టు ప్రధాని ముస్తఫా మడ్ బౌలీతో భేటీ అయ్యారు. అలాగే ఈజిప్ట్‌లోని ప్రముఖ వాణిజ్యవేత్త హసనఅల్లంతోనూ ఫలప్రదంగా చర్చలు జరిపారు. పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో సహకారాన్ని పెంచుకునేందుకు ఉన్న అవకాశాలపై ఇద్దరు చర్చించారు. ఈ మేరకు హరిందమ్ బాగ్చీ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. తొలుత విమానాశ్రయంలో దిగిన మోడీకి ఈజిప్ట్ ప్రధాని ముస్తఫా ఆత్మీయ స్వాగతం పలికారు. మోడీ అనంతరం సైనిక గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఇరు దేశాలవ్యూహాత్మక భాగస్వామ్యం ద్వైపాక్షిక సంబంధాలు వాణిజ్య పెట్టుబడులు, ఇంధనం, రక్షణవంటి అంశాలపై చర్చకు సంబంధాలను మరింత పెంపొందించుకునే వ్యూహాత్మక భాగ స్వామ్యం ఒప్పందంపై సంతకాలు చేశారు. ప్రముఖ మేధావి పెట్రోలియం కర్త తారీకుహగ్గీతో ప్రపంచ రాజకీయాలు, ఇంధన భద్రత వంటి అంశాలపై మోడీ చర్చించారు. 26ఏళ్లలో భారత ప్రధాని ఈజిప్టులో పర్యటించడం ఇదే తొలిసారి. ●

# ఎమ్మెల్యేగా పోటీ చేయాలని తహతహలాడుతున్న ఎంపిలు!



అన్నవరపు బ్రహ్మయ్య

ద్వితీయశ్రేణి నాయకులలో చాలా మందికి మంత్రికావడం ఒక కల. అయితే మంత్రి కావాలంటే ముందు ఎమ్మెల్యే (శాసనసభ్యుడు)గా ఎన్నిక కావాలి. మంత్రి సంగతి ఎలా ఉన్నప్పటికీ ఎమ్మెల్యే అయితే చాలు. చాలా కార్యక్రమాలను చక్కబెట్టవచ్చు. విచిత్రమేమిటంటే పార్లమెంటు సభ్యులు కూడా కొంత మంది శాసన సభ్యులుగా పోటీ చేయాలని తహతహలాడుతున్నారు. ఎందుకంటే రాష్ట్రంలో ముఖ్యమంత్రిదే తిరుగులేని అధికారం. ఆ ముఖ్యమంత్రికి కూడా మెజారిటీ శాసన సభ్యుల మద్దతు కావాలి. అందువల్ల ముఖ్యమంత్రి దృష్టిలో శాసన సభ్యులే కీలకం. ఒక్కమాటలో చెప్పాలంటే ముఖ్యమంత్రి దృష్టిలో ప్రథమ ప్రాధాన్యం శాసనసభ్యులే, ఆ తర్వాతే ఎవరైనా. ఉదాహరణకి రాజ్యాంగపరంగా శాసనసభ్యుని హోదా కంటే పార్లమెంటు సభ్యుని హోదా పెద్దది. కానీ ముఖ్యమంత్రికి పార్లమెంటు సభ్యుల మద్దతు అవసరం లేదు. ఈ కారణంగానే లోక్‌సభ సభ్యులు, రాజ్యసభ సభ్యులు హోదా పెద్దది అయినప్పటికీ ముఖ్యమంత్రిగాని, ఉన్నతాధికారులు వారికి ప్రాధాన్యత ఇవ్వరు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రులు శాసనసభ్యులు చెప్పినట్లు వ్యవహరించాలని అనధికారిక ఉత్తర్వులు జారీచేస్తారు. ఉద్యోగులు, అధికార బదలీలు, కాంట్రాక్ట్‌లు, లీజులు, లైసెన్స్ వంటి పనుల కేటాయింపు విషయంలో శాసనసభ్యుల మాటే చెల్లుబాటు అవుతుంది. అందుకే ఎన్నికలలో శాసనసభ్యునిగా పోటీ చేయాలని తహతహలాడుతున్నారు. తమ అవసరాల రీత్యా ముఖ్యమంత్రులు తమ పార్టీ శాసనసభ్యుల మాట వినాలని వివిధ సమావేశాలలో మౌఖికంగా వివిధ శాఖల అధికారులకు చెబుతున్నారు. దాంతో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అటెండర్లు, క్లర్క్ మొదలుకొని గజిటెడ్, జిల్లాస్థాయి అధికారులు వరకు ఎవరిని బదలీ చేయాలన్నా, ప్రమోషన్ పొందాలన్నా స్థానిక శాసనసభ్యుని ఆమోదం పొందడం అనివార్యంగా మారింది. ఈ అంశాన్ని ఆసరా చేసుకొని కొంతమంది శాసన సభ్యులు ప్రభుత్వఉద్యోగులు, అధికారాలను తమ చెప్పుచేతల్లో పెట్టుకొంటున్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు కూడా ప్రతి అంశంలో అంటే లీజులు లైసెన్సులు, కాంట్రాక్ట్ తరహా పనులకే కాకుండా గృహాల కేటాయింపు, పింఛన్ల మంజూరు, రేషన్‌డీలర్లు, అంగన్‌వాడి కార్యకర్తల నియామకం వంటి సాధారణ అంశాలలో కూడా శాసనసభ్యులు చెప్పినట్టుగా అధికారులు వ్యవహరించాల్సి వస్తోంది. లేదంటే ఇతర ప్రాంతాలకు బదలీకి సిద్ధం కావాలసి వస్తోంది. భారత రాజ్యాంగంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా నిర్వహించే అంశాల గురించి నిర్దిష్టంగా వివరించాలి. కేంద్రప్రభుత్వ అధికారాలు,



విధులకు సంబంధించిన చట్టాలను పార్లమెంటులోని లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు రూపొందిస్తారు. రాష్ట్రాలకు సంబంధించి ప్రజారోగ్యం, పోలీసు, స్థానిక సంస్థల నిర్వహణ, జైళ్లు వంటి 66 అధికారాలు, విధులకు సంబంధించిన అంశాలను రాష్ట్రాల్లోని శాసనసభ, శాసన మండలి సభలు రూపొందిస్తారు. ఉమ్మడికి సంబంధించిన 47 అధికారాలు, విధులకు సంబంధించిన చట్టాలను పార్లమెంటుతోపాటు రాష్ట్రాలకు చెందిన చట్టసభలు ఆమోదించాల్సి ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ చట్టాలు చేసినా రాజ్యాంగానికి లోబడే చూడాలి. చట్టాలు చేయడంలో ఒకరికొకరు మరొకరి అధికారాలలో జోక్యం చేసుకోవడం ద్వారా తలెత్తే అంశాలను సుప్రీంకోర్టుతోపాటు కొన్ని సందర్భాలలో రాష్ట్రాలకు చెందిన హైకోర్టు పరిష్కరిస్తాయి. రాజ్యాంగం ప్రకారం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన చట్టాలు, విధానాలు రూపొందించడం చట్టసభలకు చెందిన సభ్యుల బాధ్యత. వాటిని అమలు చేసే బాధ్యత కార్యనిర్వాహక వ్యవస్థది. ఉదాహరణకి ఒక నదిపై వంతెన నిర్మించాలా, వద్దా అనేది శాసనసభ్యులు నిర్ణయిస్తారు. నిర్ణయం చేసిన తర్వాత వంతెన నిర్మించే బాధ్యత కార్యనిర్వాహక వ్యవస్థది. నిర్మాణం ప్రారంభం అయిన తర్వాత, పనులు ఎలా జరుగుతున్నాయి? నాణ్యత వంటి అంశాలను స్వయంగా పరిశీలించవచ్చు. ఇక కార్యనిర్వాహక విభాగం విషయానికి వస్తే వివిధ శాఖలకు సంబంధించి ప్రభుత్వం రూపొందించిన పథకాలను ఆయా శాఖల అధికారులు అమలు చేయాలి. అదేవిధంగా గనుల లీజు, లైసెన్స్‌ల మంజూరు వంటి అనేక పాలనా అంశాలన్నీ ఆయా శాఖల అధికారులు నిర్వహించాలి. కానీ ప్రస్తుతం కార్యనిర్వహక వ్యవస్థకు సంబంధించి ఇంచుమించు అన్ని వ్యవహారాల్లో శాసనసభ్యులు జోక్యం చేసుకొంటున్నారు. చివరికి వివిధ శాఖలలో అధికారుల, ఉద్యోగుల బదలీలు, ప్రమోషన్లు వంటి అంశాలలో కూడా చొచ్చుకువస్తున్నారు. శాసనసభ్యులకు గతంలో అంటే2000 సంవత్సరానికి ముందు నియోజకవర్గంలో శాసనసభ్యులకు ప్రత్యేకంగా కార్యాలయాలు ఉండేవికావు. శాసనసభ్యుల నివాస గృహాలే కార్యాలయాలుగా ఉండేవి కావు. శాసన సభ్యునితో ఏదైనా పని ఉంటే స్థానికంగా ఉండే నాయకుడిని వెంటపెట్టుకొని ఎమ్మెల్యే ఇంటిలో ఆయనను కలిసి పనులు చేయించుకోనేవారు. అయితే 2000 సంవత్సరం నుంచి శాసనసభ్యులకు డిప్యూటేషన్‌పై సీనియర్ అసిస్టెంట్ స్థాయి ప్రభుత్వ ఉద్యోగిని పర్సనల్ అసిస్టెంట్‌గా నియమించడం ప్రారంభించారు. ఆ అంశాన్ని ఆసరా చేసుకొని మెజారిటీ శాసనసభ్యులు తమ నియోజకవర్గ కేంద్రంలో కార్యాలయాలను ప్రారంభించారు. ప్రభుత్వంకేటాయించే ఉద్యోగితోపాటు తన సొంతంగా మరో ప్రైవేట్ సెక్రటరీ, అటెండర్లను నియమించుకొంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగిఅధికార కార్యక్రమాలను చూస్తుంటే, ప్రైవేట్ వ్యవహారాలను సొంతంగా నియమించుకొన్న సెక్రటరీ చూస్తున్నారు. ఇదేసమయంలో నియోజకవర్గంలో జరిగే ప్రతి అంశానికి శాసనసభ్యుని ఆమోదంఉండాలనే నిబంధన నేపథ్యంలో ఆయా నియోజకవర్గాలలోని ప్రజలు వివిధపనుల నిమిత్తం తహశీల్దారు, మండలపరిషత్ కార్యాలయాలకు వెళ్లినట్టుగా శాసన సభ్యుల కార్యాలయాలకు కూడా క్యూ కడుతున్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంటు సభ్యుల నుంచి సామాన్యుల వరకు శాసన సభ్యునిగా పోటీచేయాలనే తపనలో ఉన్నారు. ●

(రచయిత: సీనియర్ పాత్రికేయులు)

## ప్రజావాక్కు



### బీటీ రోడ్డు నిర్మించండి

యాదాద్రి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామం నుంచి నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి (జాతీయ రహదారి-65) వరకు రెండు దశాబ్దాల క్రితం బీటీ రోడ్డు నిర్మించారు. పదేళ్ల క్రితం నుంచి పూర్తిగా ఈ రోడ్డు ధ్వంసమై, కంకర తేలి ప్రయాణాలకు ఇబ్బందిగా మారింది. ఈ దారిలో దాదాపు 8గ్రామాల ప్రజలు హైదరాబాద్, చౌటుప్పల్‌కు వెళ్లడానికి అనుకూల మార్గంగాఉంది. అంతేకాకుండా చుట్టుపక్కల కర్మాగారాల్లో, జిఎంఆర్ టోల్‌గేట్ పంతంగి వద్ద పనిచేయడానికి కార్మికులు ఎంతోమంది వెళ్తుంటారు. ఈ రోడ్డులో ఒకానొక సమయంలో ప్రయాణం చేస్తున్నప్పుడు ద్విచక్ర వాహనదారులు కిందపడి తీవ్రగాయాలైన సందర్భాలూ ఉన్నాయి. రోడ్డు నిర్మాణంకోసం ప్రభుత్వం గత యేడాది రూ.1.46 కోట్ల నిధులు మంజూరు చేసింది. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సమస్యను తీర్చడం లేదు. నకిరేకల్ ఎమ్మెల్యేచిరుమర్తి లింగయ్యకు, ఆయా గ్రామాల సర్పంచ్‌లకు విజ్ఞప్తిచేసినా సమస్య పరిష్కారం కావడం లేదు.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### భ్రూణహత్యలు నివారించాలి

ఇటీవలకాలంలో మనదేశంలో ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లో పుట్టబోయేది ఆడపిల్ల అని తెలుసుకొని తల్లిదండ్రులు డాక్టర్ల ద్వారా ఆడవాళ్లకు గర్భస్రావాలు చేయిస్తున్నారు. స్త్రీ, పురుషులు సృష్టికి అవసరం. నారుపోసిన ఆ భగవంతుడు నీరుపోస్తాడు. ఆడపిల్లల శాతం తగ్గిపోతే సమాజానికి పెనుముప్పు. ప్రైవేట్ ఆస్పత్రుల వారు ఈ గర్భస్రావాలు ఎక్కువగా చేస్తున్నారు. సైన్సు అభివృద్ధిచెంది వెర్రితలలు వేస్తుంది. ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### మేధావులు నోరువిప్పాలి

రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఉద్యోగుల వేతనాలుజమకాక ఆందోళనచెందుతున్నారు. బిల్లులురాక గుత్తేదార్లు వైకాపా నేతలు మాత్రం దోపిడీలో తమకు సరైన వాటా దక్కక మోసపోయామని గగ్గోలు పెడుతున్నారు. స్థూలంగా రాష్ట్ర పరిస్థితిఇది. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా అయినదానికి కాని దానికిప్రతిచిన్న విషయానికి రాద్ధాంతం చేసిన మేధావులు నోరు విప్పడంలేదు. ఇది వారి భావ దారిద్ర్యానికి పరాకాష్ట. ఇంకా ఉన్నామంటూ నీతి సూత్రాలు చెప్పడానికి మీడియా ముందుకు వస్తారు మహానుభావులు.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

### ఆహార ధరలను అదుపు చేయాలి

దేశవ్యాప్తంగా ఆహార పదార్థాల ధరలు వేగంగా పెరుగుతూ సామాన్యులకు భారమవుతున్నాయి. గతనెలలో టమోట ధర కన్నా ఈ నెల రెండింతలై 100 రూపాయలైంది. (ఇదే టమోట మార్కెట్‌లో రూపాయి కూడా పలకనందుకు రెండు నెలల క్రితం రైతులు పొలాల్లోనే వదిలేయడం ఒక బాధాకర దృశ్యం. అలాగే పప్పులు, పాలు, కూరగాయలు ఇతర నిత్యావసర ధరలన్నీ పైపైకే చూస్తున్నాయి. వాతావరణ మార్పుల్ని ముఖ్యంగా తగ్గిన వర్షాల్ని చూస్తే రానున్న ఖరీఫ్ కాలంలో కూడా దిగుబడి తగ్గబోతోంది. ఉన్నంతలో ప్రభుత్వం సరైన చర్యలు తీసుకుంటే సామాన్యులపై తిండి ధరల భారం తగ్గుతుంది. లేదంటే సరైన తిండికి, పోషకాహారానికి ఎక్కువ మంది ప్రజలు దూరమవుతారు. గతంతో పోల్చినప్పుడు జనంలో వ్యక్తిగతంగా చేసే ఆహారవ్యయం తగ్గినట్టు గణాంకాలుచెప్తున్నాయి. అంటే దానర్థం తక్కువ ఖర్చుతో తిండి గడుస్తున్నట్లు కాదు. తిండి తగ్గించడం ద్వారా ఆహారం కోసం తక్కువ ఖర్చు చేస్తున్నట్టు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### తలసరి ఆదాయం ఎలా పెరిగింది?

రాష్ట్రంలో తలసరి ఆదాయం పెరిగిందంటూ పాలకులు యధావిధిగా ప్రజల ముందుకు దొంగ లెక్కలు తీసుకువచ్చారు. పలు కారణాలతో వ్యవసాయ రంగం పూర్తిగా కుదేలు అయింది. 70 శాతం ప్రజలు వ్యవసాయరంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. మరోవైపు కొత్తగా ఉద్యోగాలు వచ్చిందీ లేదు. పరిశ్రమలు మూతపడుతున్నాయి. బతుకుతెరువుకోసం ప్రజలు పెద్ద సంఖ్యలో రాష్ట్రం వదిలిపోతున్నారు. ఉన్నఉద్యోగుల వేతనాలు పెరగలేదు. దేశమంతా ద్విచక్రవాహనాల కొనుగోళ్లు పెరుగుతుంటే మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి మరి తలసరి ఆదాయం ఎలా పెరిగింది. తలసరి ఆదాయం అంటే మంత్రుల ఆదాయమా?

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

### ఆదేశాలు ప్రచారం కోసమే

వైద్య, ఆరోగ్యశాఖలో ఖాళీలను నాలుగు వారాల్లోగా భర్తీ కావాలని ముఖ్యమంత్రితాజాగా మరోసారి ఆదేశాలుజారీ చేశారు. ఈ విధమైన ఆదేశాలు గతనాలుగు సంవత్సరాలుగా తరచూ ఇస్తూనే ఉన్నారు. అయినా ఖాళీల సంఖ్య పెరగడమే కానీ తగ్గింది లేదు. ఫ్యామిలీ డాక్టర్ అంటూ ఓసంవత్సరం పాటు ఊదరగొట్టారు. ఫలితం చూస్తే ప్రచార ఆర్భాటం, ప్రకటనల హోరు తప్పితే ఒక్క కుటుంబానికి కూడా ఈ ఫ్యామిలీ డాక్టర్ సేవలు అందిన దాఖలాలు లేవు. పైగా ఇప్పుడు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశాలు ఇస్తున్నారు.

-పొన్నాల నరహరి, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మూడు రాష్ట్రాల్లో ఎన్ఐఏ సోదాలు



**న్యూఢిల్లీ, జులై 2:** తీవ్రవాద గ్రూప్ ఘజ్వా-ఇ-హింద్‌తో సంబంధం ఉన్న మూడు రాష్ట్రాల్లోని పలుచోట్ల ఆదివారం జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) దాడులు నిర్వహించింది. ఈ ఉగ్ర సంస్థ పాకిస్థాన్‌కు చెందిన అనుమానితులు నిర్వహిస్తున్నారు. కాగా ఎన్ఐఏ బీహార్‌లోని దర్భాంగతోపాటు పాట్నాలోని రెండు చోట్ల, యుపిలో బెల్లారిలో, గుజరాత్‌లోని సూరత్‌లో మొత్తం ఐదు చోట్ల ఎన్ఐఏ సోదాలు నిర్వహించింది. ఈ సందర్భంగా ఎన్ఐఏ ఆయా ప్రాంతాల్లో డిజిటల్ పరికరాలు, సిమ్ కార్డులు, డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నది. బీహార్ పోలీసులు పాట్నాలోని ఫుల్వారీషరీఫ్‌కు చెందిన వ్యక్తి మార్ఘూబ్ అహ్మద్ డానిష్ అక తాహీర్‌ను అరెస్టు చేయడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. గతయేడాది జులై 14న ఇతనిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కాగా, ఈ కేసు దర్యాప్తును ఎన్ఐఏ 8 రోజుల తర్వాత చేపట్టింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం, ఐపిసిలోని వివిధ నిబంధనల కింద జనవరి 6న మార్ఘూబ్‌పై పోలీసులు చార్జిషీటు దాఖలు చేశారు.కాగా, ఎన్ఐఏ దర్యాప్తులో నిందితుడు మార్ఘూబ్ ఘజ్వా-ఇ-హింద్ సభ్యుడని తేలింది. దేశంలోని యువతను ఈ ఉగ్రవాద సంస్థలో చేరేదిశగా నిందితుడు ప్రేరేపిస్తున్నాడని, అలాగే సదరు ఉగ్ర సంస్థను దేశంలో నెలకొల్పేలా యువతను రెచ్చగొడుతున్నాడని ఆదివారం ఎన్ఐఏ ఒక ప్రకటనలో పేర్కొన్నది. అంతేగాకుండా నిందితుడు.. ఘజ్వా-ఇ-హింద్ శీర్షికతో వాట్సాప్ గ్రూప్‌ను కూడా నిర్వహిస్తున్నాడు. అయితే ఈ గ్రూప్‌ను పాకిస్థాన్ జాతీయుడు జాయిన్ ఏర్పాటు చేశాడు. ఈ గ్రూప్‌లో అతడు ఎంతోమంది భారతీయులతోపాటు పాకిస్థానీయులు, బంగ్లాదేశీయులు, యెమన్ జాతీయులను కూడా జత చేశాడు. అయితే వీరందరినీ స్లీపర్‌సెల్స్‌గా మార్చి దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలను కొనసాగించాలనేది ఈ గ్రూప్ ఉద్దేశమని ఎన్ఐఏ వివరిం చింది. ఆదివారం ఎన్ఐఏ మూడురాష్ట్రాల్లోని ఆయా ప్రాంతాల్లోని అనుమానిత స్లీపర్‌సెల్స్ ప్రాంగణాల్లో సోదాలు నిర్వహించింది.

# కేబినెట్ ప్రక్షాళనపైనే అందరి ఫోకస్

**న్యూఢిల్లీ,జులై 2:** కేంద్ర కేబినెట్‌ప్రక్షాళన ఉంటుందన్న ఊహాగానాల నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికలకుముందు మోడీ మంత్రివర్గసమావేశం నిర్వహిస్తున్నారు. సోమవారం ప్రగతిమైదాన్‌లో కొత్తగా నిర్మించిన కన్వెన్షన్ హాలులో ప్రధాని మోడీ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. బిజెపి పార్టీపరంగాను ప్రక్షాళనకు శ్రీకారం చుడుతోంది. కేబినెట్ సమావేశానికిముందే మోడీ పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా, సం స్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జి కెఎల్ సంతోష్, హోంమంత్రి అమిత్‌షా తదితరులతో సుదీర్ఘ భేటీ నిర్వహిం చారు. ఇపుడు కొత్తగా మహారాష్ట్రలో ఎన్సీపీ కూడా బిజెపితో చేతులు కలిపింది. ప్రభుత్వంలో చేరింది. డిప్యూటీగా అజిత్ పవార్‌తోపాటు మరో ఎనిమిది మంది మంత్రివర్గంలో చేరారు. దీనితో ఇపుడు మిత్రపక్షంగా ఎన్సీపీ అజిత్ వర్గానికి కూడా కేంద్రంలో బెర్త్‌కేటాయించాల్సి ఉంది. పవార్‌కు అత్యంత విధేయుడుగా కొనసాగిన ప్రఫుల్‌పటేల్ మంత్రిగా సుదీర్ఘ అనుభవం ఉన్న నేత కావడంతో కేంద్రంలో ఇపుడు ఎన్సీపీ అజిత్‌వర్గానికి బెర్త్ ఖాయం అని అదే జరిగితే ప్రఫుల్‌పటేల్ మంత్రివర్గంలోకి వస్తారన్న అంచనాలున్నాయి. బిజెపి సంస్థాగతంగా కూడా మిత్రపక్షాలకు కేబినెట్‌లో స్థానం కల్పించాలని నిర్ణయించినట్లు చెపుతున్నారు. సార్వత్రిక ఎన్నికలు వచ్చే ఏడాదిజరగనున్నందున అటు పార్టీ బలోపేతం తోపాటు, ఇటు మిత్రపక్షాలతో బంధాన్ని కూడా పటిష్టంచేసుకునేందుకు బిజెపి నిర్ణయించింది. ఇందులోభాగంగానే ఇపుడు కొత్తగా కలిసిన పార్టీలకు కేంద్రకేబినెట్ లోస్థానం కల్పించాలనినిర్ణయించినట్లు సమాచారం. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈనెల 20వ తేదీనుంచి ప్రారంభం కాబోతున్నాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగే ఈ కేబినెట్ మార్పులుచేర్పులు ఇక ఇదే చివరి విడత అవుతుంది. ఇక పార్టీపరంగా కొన్ని రాష్ట్రాల్లో చీఫ్‌లను కూడా మార్చే యోచనతో ఉంది. సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి వారికి కీలక బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. గతనెల 28వ తేదీనే ప్రధానిమోడీ పార్టీ అధ్యక్షుడు జెపినడ్డా, హోంమంత్రి అమిత్‌షాలతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. సంస్థాగతంగాను, పార్టీని పటిష్టంచేసేప్రక్రియను కూడా ఇపుడు బిజెపి ఏకకాలంలో చేపట్టింది. అలాగే ఈ ఏడాదివివరిలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇపుడు బిజెపి ఫోకస్ అంతా వీటిపైనే ఉంది.

రాజస్థాన్, చత్తీస్‌ఘర్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మిజోరం రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ఇపుడు కేబినెట్‌లో ఈ రాష్ట్రాల ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ లేని రాష్ట్రాలకు కల్పిస్తారన్న ప్రచారంకూడా ఉంది. మూడు రాష్ట్రాల్లో బిజెపికి ప్రతిపక్ష కాంగ్రెస్ గట్టిపోటీనిచ్చే స్థాయిలో ఉంది. అందుకోసమే ఇపుడు కేబినెట్ ప్రక్షాళన వ్యూహంతోపాటు పార్టీ పటిష్టతవైపు కూడా బిజెపి హైకమాండ్ దృష్టిసారించింది. కాగా మోడీ కేబినెట్ సమావేశం అనంతరం జరిగే మార్పులపైనే ఇపుడు పార్లమెంటుఎంపిల్లోను, ప్రస్తుత కేబినెట్ సభ్యుల్లోను ఉత్కంఠగా ఉంది. కేబినెట్‌ప్రక్షాళన రూపంలో ఎవరికి గండం ఉంటుందో, మరే ఇతర కొత్తముఖాలకు స్థానం కల్పిస్తారన్నది సోమవారంతో స్పష్టం అవుతుంది. ఇపుడు కేబినెట్ సభ్యులంతా కూడా మోడీ కేబినెట్ మీట్‌పైనే ఎక్కువ ఆసక్తితో ఉన్నారు.



ఎన్సీపీ ఎంపి ప్రఫుల్‌పటేల్ కేబినెట్‌లోకి?
ఎవరికి ఉద్వాసన?
మరెవరికి కేబినెట్ పదవి?
నేడు మోడీ అధ్యక్షతన పూర్తి కేబినెట్ సమావేశం


# ఫ్రాన్స్ సఫ్రాన్ సంస్థతో భారత్ ఒప్పందం



**పారిస్, జులై 2:** ఫ్రాన్స్ జాతీయ దినోత్సవం సందర్భంగా ఈనెల 14న ప్యారిస్ వెళుతున్న ప్రధాని మోడీ పర్యటనకు ముందే ఇరుదేశాలమధ్య కీలక ఒప్పందం జరిగింది. ఫ్రాన్స్ ప్రభుత్వ ఆహ్వానంపై ప్రధాని మోడీ విశిష్ట అతిథిగా ఈ వేడుకలకు హాజరవుతున్నారు. మోడీ అమెరికా పర్యటన సందర్భంగా ఎంతోకీలకమైన జెట్ ఇంజన్ ఒప్పందం కుదిరింది. ఆధునికయుద్ధ విమానాలకు గుండెకాయ వంటి జిఇ414 ఇంజన్లను ఇకపై భారత్‌లోనే తయారుచేసేందుకు అవసరమైన టెక్నాలజీని అమెరికా 100శాతం బదిలీచేస్తోంది. ఇపుడు భారత్ ఫ్రాన్స్‌మధ్య కుదిరిన ఒప్పందంకూడా అలాంటిదే. ఫ్రాన్స్‌కు చెందిన అగ్రగామిసంస్థ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజన్ తయారీసంస్థ సఫ్రాన్ భారత్ చేపడుతున్న అడ్వాన్స్‌డ్ మల్టీరోల్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టులో పాలుపంచుకోనుంది. ఈమేరకు సంయుక్తభాగస్వామ్యానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆమోదం తెలిపారు. ప్రధాని మోడీ ఫ్రాన్స్ పర్యటనకు ముందే ఈఒప్పందం తెరపైకి వచ్చింది. ఇది కార్యరూపందాల్చితే 100కెకిలోల న్యూటన్‌ఇంజన్ పూర్తిగాభారత్‌లోనే తయారవుతుంది. దీనిపై కేంద్రప్రభుత్వపరంగా ఎలాంటి అధికారిక ప్రకటన జారీ చేయలేదు. అంతా గోప్యంగానే ఉంచారు.

# మాసైన్యానికి శిక్షణ ఇవ్వండి

## ప్రిగోజిన్‌కు బెలారస్ అధ్యక్షుడు లుకాషెంకో పిలుపు



**మిన్స్క్(బెలారస్),జులై 2:** రష్యాలో తిరుగుబాటుచేసి తాజాగా బెలారస్‌లో తలదా చుకున్న వాగ్నార్‌ప్రైవేటు సైన్యానికి కొత్త టెండర్ లభించింది. తమ దేశ సైనికులకు వాగ్నార్ సైనికులు శిక్షణ ఇవ్వాలని బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో సూచించారు. ఇటీవల బెలారస్ ఇండిపెండెంట్స్‌డే కార్యక్రమంలో లుకాషెంకో మాట్లాడుతూదురదృష్టవశాత్తూ వాగ్నార్ శిక్షకులు ఇక్కడలేరు. నేను ఇప్పటికీ వారికి ఒక సమాచారం చెప్పా. వారి శిక్షకులు వచ్చి మన సైన్యానికి శిక్షణ ఇస్తే స్వీకరిస్తామని చెప్పాను అని అన్నారు. ఈ సమాచారం బెలారస్ అధికారపత్రిక బెల్టాన్యూస్‌ఏజెన్సీ ప్రకటించింది. తాను వాగ్నార్ సభ్యులనుచూసి భయపడటంలేదని లుకాషెంకో అన్నారు. వారు తనకు చాలా రోజులనుంచి తెలుసన్నారు. ప్రపంచవ్యాప్తంగా సాధారణపరిస్థితులు నెలకొల్పేందుకు ఈబృందాలు పోరాడాయని అన్నారు. పశ్చిమదేశాలు మాత్రమే వీరిని ద్వేషిస్తాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా సైనిక రాజకీయ సంక్షోభం ఏర్పడుతోందని లుకాషెంకో ఆందోళన వ్యక్తం చేసారు. పశ్చిమదేశాలు చర్చల అవసరాన్ని గుర్తించడం లేదన్నారు. రష్యాలో తిరుగుబాటును విరమించిన తర్వాత వాగ్నార్ అధిపతి ప్రిగోజిన్ బెలారస్‌కువెళ్లారు. ఇకమిగిలిన వాగ్నార్‌దళ సభ్యులు రష్యాలో చేరడంకానీ, ఇళ్లకువెళ్లిపోవడంకానీలేదా బెలారస్‌లో తలదాచుకోవడం వంటి అవకాశాలు పొందారు.

# శృంగారానికి సమ్మతి వయసు 16కు తగ్గించాలి

## గ్వాలియర్ హైకోర్టుబెంచ్ కేంద్రానికి సూచన



**గ్వాలియర్, జులై 2:** సామాజిక పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో శృంగారానికి సమ్మతి తెలిపే వయసును బాలికలకు 18 నుంచి 16 ఏళ్లకు తగ్గించాలని మధ్య ప్రదేశ్ హైకోర్టు గ్వాలియర్ ధర్మాసనం అభిప్రాయం వ్యక్తంచేసింది. కిశోరప్రాయం అంటే టీనేజి బాలురను చట్టపరమైన చర్యలనుంచి కాపాడవచ్చని కేంద్ర ప్రభు త్వానికి సూచించింది. 2020లో ఒక బాలికను పదేపదే మానభంగంచేసి గర్భవతిని చేశాడంటూ ఒక యువకుడిపై దాఖలయిన ఎఫ్ఐఆర్‌ను హైకోర్టు జూన్ 27న కొట్టివేసింది. ఈ సందర్భంగా కేంద్రానికి ఈసూచనను పంపించింది. ప్రస్తుత కేసు లో ఫిర్యాది 2020లో ఒకబాలిక. అప్పట్లో ఆమె ఒక వ్యక్తివద్ద విద్యాపరమైన శిక్షణ పొందేది. అతడు ఒకరోజు మత్తుమందు కలిపిన పానీయం ఇచ్చి తనను అత్యాచారంచేసేవాడని దాన్ని విడియోతీసి బెదిరిస్తూ పదేపదే తనను లొంగదీసుకుంటున్నాడని ఆరోపించింది. తర్వాత ఆమెకు ఒక సన్నిహిత బంధువుతోనూ శారీరక సంబంధం ఉన్నట్లు తేలిందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈరోజుల్లో సామాజిక మాద్యమాలు ఇంటర్నెట్‌వల్ల బాలబాలికలకు 14ఏళ్ల వయసులోనే పెద్దరికం వస్తోందని,బాలికలు 14 ఏళ్లకే యవ్వన దశకు చేరుకుంటున్నారని హైకోర్టు న్యాయమూర్తి దీపక్‌కుమార్ అగర్వాల్ అన్నారు. యుక్తవయసులోనే బాలబాలికలు పరస్పర శారీరక ఆకర్షణలకు లోనవుతున్నారని తెలిపారు. ఇందులో ఇద్దరి తప్పిదం ఉన్నప్పటికీ బాలురు నేరారోపణలను ఎదుర్కొనాల్సి వస్తున్నదని అన్నారు. ఈ పరిస్థితిలో రతికి సమ్మతి తెలిపే వయసును 18నుంచి 16 ఏళ్లకు తగ్గించాలని సూచించారు. నిజానికి భారతీయ శిక్షాస్మృతి(ఐపిసి)కి సవరణ చేయకముందు ఈవయసు 16 ఏళ్లుగానే ఉండేదని తెలిపారు. దీన్ని పునరుద్ధరించడం ద్వారా బాలురకు అన్యాయం జరగకుండా కాపాడవచ్చని తెలిపారు.

# మొత్తం ఎన్సీపీయే నాకు మద్దతిస్తోంది..

## పార్టీపేరు, గుర్తుపైనే ఎన్నికల్లో పోటీ
## డిప్యూటీ సిఎం అజిత్‌పవార్ స్పష్టీకరణ



**ముంబయి,జులై 2:** ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌పై తిరుగుబాటు ప్రకటించిన అన్నకొడుకు అజిత్‌పవార్ మొత్తం ఎన్సీపీ తనతోనే ఉందని ప్రకటించారు. ఇటీవలే నాగాలాండ్‌లో మా ఎన్సీపీ ఎమ్మెల్యేల సాయంతోనే బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఇపుడు తాను మహారాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు పలకడంలో తప్పే ముందని స్పష్టంచేసారు. డిప్యూటీ సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. గడచిన రెండున్నరేళ్లకాలం లో తాము అధికారంలో ఉన్నపుడు తాము అభివృద్ధిపై దృష్టిసారించాలని నిర్ణయించామని, అనేకమంది ప్రజలు తమను విమర్శించారని, మేం వాటికి స్పందించబోమని అన్నారు. ఇపుడు అభివృద్ధితోనే రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళతామన్నారు. మెజార్టీ ఎన్సీపీ ఎమ్మెల్యేలు మొత్తం పార్టీకూడా ప్రభుత్వంలో చేరేందుకు సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. అదేపార్టీగుర్తుతో తాము ఎన్నికల్లోపోటీచేస్తామని ప్రకటించారు. రాజ్యాంగంలోని పదవ అధికరణం ప్రకారం తిరుగుబాటు ఎమ్మెల్యేలను అనర్హతవేటువేస్తే ఎన్నికల్లో పోటీచేసి మరీ గెలుస్తామని అన్నారు. అయితే మొత్తం ఎన్సీపీయే తనకు మద్దతి స్తోందని, అధికార కూటమిలో చేరా లని తనపై ఒత్తిడితీసుకు వచ్చిందని, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రభు త్వంలో చేరినట్లు తెలిపారు. పార్టీ సీనియర్‌నాయకుడు జయంత్‌పాటిల్ స్పందిస్తూ ఎన్సిపి బిజెపిని ఎట్టిపరిస్థితుల్లోను మద్దతి వ్వదని, మా ఉత్తర్వులు ఆదేశాలు పాటించకుండా మంత్రులయిన వారితో తమకు ఎలాంటి సంబంధం ఉండదని ప్రకటించారు. చాలాకాలం నుంచే ఈప్రయత్నాలు జరుగుతున్నాయని అనుమానం వ్యక్తం చేసారు. మహారాష్ట్ర ప్రజల మద్దతుతోను, తన సహ చరులు, ఎన్సీపీ పార్టీ సీనియర్ల ఆశీస్సులతోను, వారునాపై ఉంచిన నమ్మకం తోనే తాను డిప్యూటీ ముఖ్యమంత్రిగా నేడు ప్రమాణస్వీకారం చేసినట్లు ప్రకటించారు. ప్రజల సంక్షేమంకోసమే నా పదవి హక్కులు అధికారాలను వినియోగి స్తానన్నారు. మహారాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తామన్నారు.

# ఇపుడు మాది ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం


## మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే



**ముంబయి,జులై 2:** మహారాష్ట్ర ప్రభుత్వంలో ఎన్సీపీనేత అజిత్ పవార్ వర్గం చేరడంతో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే హర్షం ప్రకటించారు. ఇపుడు మా ప్రభు త్వం డబుల్ ఇంజిన్ ప్రభుత్వం కాదని, ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వమని పేర్కొన్నారు. మహారాష్ట్ర అభివృద్ధి కోసమే అజిత్‌పవార్‌తో చేతులు కలిపామని ఇందులో మా ప్రోద్బలం ఏమీ లేదని, ఆయనంతటఆయనే వచ్చి మాతో చేతులు కలిపారని షిండే అన్నారు. అజిత్‌తోపాటు వచ్చినవారిలో తొమ్మిది మంది ఎమ్మెల్యేలకు షిండేప్రభుత్వంలో మంత్రులుగా స్థానం లభించింది. ఇపుడు ఒక సిఎం ఇద్దరు డిప్యూటీలతో మహారాష్ట్ర ప్రభుత్వం మరింత బలోపేతం అయింది. సార్వత్రిక ఎన్నికలకుముందు చోటుచేసుకున్న ఈపరిణామం తమకు ఎంతో లాభిస్తుందని బిజెపి, ఎన్‌డిఎ వర్గాలు భావిస్తున్నాయి.

# నాకివేమీ కొత్తకాదు.. ఎన్నోచూశాను..

## కఠిన చర్యలు తప్పవు: ఎన్సీపీ అధినేత శరద్‌పవార్



**ముంబయి,జులై 2:** ఎన్సీపీలో చీలిక తెచ్చి ప్రఫుల్‌పటేల్ వంటి సీనియర్లతో వెళ్లి మహారాష్ట్ర షిండే ప్రభుత్వంలో చేరిన అజిత్‌పవార్‌పై ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇలాంటివి తన రాజకీయ జీవితంలో చాలా చూసానని పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడినవారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పవార్ ఎన్సీపీ వర్గీయులు మీడియాతోమాట్లాడుతూ పార్టీ ధిక్కరణకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. నాకు ఇలాంటివి కొత్తేమీ కాదని, 1980లో కూడా ఇలాగే 58 మంది ఎమ్మెల్యేలు ఉన్న మా పార్టీకి కొంతమంది వెన్నుపోటు పొడిచారు. ఆరోజునాతో ఆరుగురు మాత్రమే మిగిలి ఉన్నపుడు కూడా నేనుభయపడకుండా మళ్లీపార్టీనియధాస్థితికి తీసుకువచ్చాను. అప్పుడు నన్ను విడిచి వెళ్లినవారంతా వారినియోజకవర్గాల్లో ఓటమి పాలయ్యారని గుర్తుచేసారు. పార్టీ అభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరించిన ప్రతి ఒక్కరిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని, పార్టీని పునర్నిర్మించుకుంటామని పవార్ చెప్పారు. పార్టీని విడిచివెళ్లినవారిలో కొంతమందిపై బిజెపి ప్రభుత్వం అవినీతి ఆరోపణలు కూడాచేసింది. అందువల్లనే ఈనిర్ణయం తీసుకున్నారని పవార్ ఆరోపించారు. అయితే నాతోపాటు చాలాకాలం కలిసి పనిచేసి నేను వర్కింగ్‌ప్రెసిడెంట్లుగా నియమించిన ప్రఫుల్‌పటేల్, సునీల్ తత్కరే కూడా వారితో వెళ్లడమే నన్ను బాధిస్తోందని అన్నారు. అజిత్ పవార్ పార్టీద్రోహి అని ఆయన అన్నారు. కాగా రెండురోజులక్రితమే ప్రతిపక్ష నాయకుడి పదవికి రాజీనామాచేసిన అజిత్‌పవార్ ఆదివారం 40 మంది ఎమ్మెల్యేలతో షిండేప్రభుత్వానికి మద్దతు తెలిపి డిప్యూటీ సిఎంగా ప్రమాణస్వీకారం కూడాచేసారు. దీనితో హుటాహుటిన ఒకచోటచేరిన ఎన్సీపీ వర్గాలు పార్టీధిక్కారణకు పాల్పడ్డారని ఆరోపించారు.

# మేయర్ ఇంటిని దగ్ధం చేసిన నిరసనకారులు

## మేయర్, భార్య, కుటుంబసభ్యులకు గాయాలు

**పారిస్, జులై 2:** 17 ఏళ్ల నాహెల్ అనే యువకుడిని పోలీసులు కాల్చి చంపిన ఘటనతో ఫ్రాన్స్‌లో మొదలైన అల్లర్లు రానురానుహింసాకాండగా మారిపోయాయి. 1400 మంది ఆందోళనకారులను అరెస్టుచేసిన ప్రభుత్వం అణిచివేతకు ఏకంగా 45వేల మంది పోలీసులను నియమించింది. భాష్పవాయుగోళాలు, లాఠీఛార్జి వంటి ప్రయోగాలుచేపడుతున్నా నిరసనకారులు ఎక్కడా తగ్గడంలేదు. పలుచోట్ల హింసాత్మక ఘటనలు మళ్లీ కొనసాగుతున్నాయి. పారిస్ శివారులోని ఒక పట్టణ మేయర్ ఇంటిపై దాడికి పాల్పడ్డారు. మేయర్ కుటుంబం నిద్రిస్తున్న సమయంలో వారి ఇంట్లోకి ఒక మండుతున్న కారును పంపించి నిప్పంటించారు. ఈ ఘటనలో మేయర్‌తోపాటు ఆయన భార్య, కుమారుడు గాయాలపాలయ్యారు. స్పందించిన



మేయర్ ఆందోళనకారులది పిరికిపంద చర్య అన్నారు ఐదోరోజు కూడా ఫ్రాన్స్ ఆందోళనలతో అట్టుడుకుతోంది. పారిస్, మార్సెయిల్, లియాన్‌సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వేల సంఖ్యలో ఆందోళనకారులు వీధుల్లోకి వచ్చి విధ్వంసం సృష్టిస్తూనే ఉన్నారు. వీరిని అదుపుచేసేందుకు 45వేల మంది పోలీసులతోపాటు ఇతర సాయుధ సిబ్బందికూడా రంగంలోకి దిగారు. అయినా రెచ్చిపోయిన ఆందోళనకారులు పది షాపింగ్‌మాళ్లు, 200కిపైగాసూపర్‌మార్కెట్లు, 250 బ్యాంకు సేవా కేంద్రాలతోపాటు ఇతరషాపులు, వీధి విక్రయశాలలపైనా దాడులుచేసిలూటీ చేసారు. ఇప్పటివరకూ సుమారు రెండువేలమందిఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేసారు. ఆదివారం ఉదయం ఒక్కరోజే 719 మందిని అరెస్టుచేసినట్లు ప్రకటించారు. 17ఏళ్ల నాహెల్ అనే యువకుడు ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించాడన్న నేరాలతో అత్యంతరద్దీగా ఉన్న కూడలిలో పోలీసులు ఛేదించారు. అయినా తప్పించుకుని పోతున్నాడని ఆతనిపై అనుమానాలు వ్యక్తంచేసి అతడిని అదుపులోకి తీసుకుని హింసకు గురిచేయడంతో ఆతడు చనిపోయినట్లు నిరసనకారులు ఆగ్రహంతో ఊగిపోయారు. గడచిన పదిరోజులుగా ఫ్రాన్స్ మొత్తం అల్లర్లతో అట్టుడికిపోతోంది.

# మణిపూర్ హింసలో విదేశీ హస్తం

## సిఎం బీరేన్‌సింగ్



**ఇంఫాల్,జులై 2:** మణిపూర్‌లో మెయిటీ, కుకీ తెగలమధ్య రగులుతున్న హింసాకాండలో విదేశీ శక్తుల హస్తం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ సందేహం వ్యక్తంచేసారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే ఈ హింసాకాండను అమలుచేసి ఉంటారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీపై కూడా బీరేన్‌సింగ్ విమర్శలుచేసారు. ఒపక్క మణిపూర్ కల్లోలం అవుతుంటే హస్తం పార్టీమాత్రం రాజకీయ లబ్ధిక ి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రాజకీయ అజెండాతోనే మణిపూర్‌లోపర్యటించారని ఆరోపించారు. దేశానికి సరిహద్దున ఉన్న రాష్ట్రం కారణంగా విదేశీశక్తుల కుట్రలతో మణిపూర్ అతలా కుతలం అవుతోందని బీరేన్‌సింగ్ ఆందోళన వ్యక్తంచేసారు. మయన్మార్‌తో మణి పూర్ సరిహద్దులు పంచుకుంటోందని, చైనా కూడా 398 కిలోమీటర్ల దూరంలోనే ఉందని ఆయన అన్నారు. మణిపూర్ సరిహద్దులు పూర్తిగా తెరిచే ఉంటున్నాయని, అక్కడ సైనిక బందోబస్తు కూడా తక్కువేనన్నారు. మణిపూర్ సరిహద్దుల్లో సైనిక బలగాలున్నప్పటికీ విశాలమైన ప్రాంతాన్ని అణువణువునా పర్యవేక్షించడం సాధ్యం కాదన్నారు. ప్రస్తుతం మణిపూర్‌లో జరుగుతున్న హింసాత్మక ఘటనలకు సంబంధించి ముందస్తు వ్యూహంతోనే జరుగుతున్నట్లు బీరేన్‌సింగ్ స్పష్టంచేసారు. ఇప్పటికే కుకీ సోదరసోదరీమణులతో మాట్లాడానని జరిగిన దానికి క్షమించి వదిలేయాలని కోరినట్లు మణిపూర్ సిఎం తెలిపారు. మరోవైపు మణిపూర్‌లో హింస ఎక్కడా ఆగడంలేదు. అర్ధరాత్రి జరిగిన హింసలో కుజుమా ఆదివాసి గ్రామంలో మైటీ వర్గానికి చెందిన ముగ్గురిని కుకీ మిలిటెంట్లు కాల్చి చంపేసారు. ఆగ్రామంలో భారీగా పోలీసు బలగాలు మకాంవేసాయి. చనిపోయిన మృతదేహాలను ఇంఫాల్ తీసుకొచ్చి ఆందోళన చేయాలని కుటుంబసభ్యులు భావించారు. తీవ్ర ఆగ్రహానికి గురయిన మైయిటీలు డుంప్‌కీ కుకీగ్రామాన్ని మొత్తం దహనం చేసారు.

# మొసలితో మేయర్‌కు వివాహం

## దక్షిణ మెక్సికోలో వింత ఆచారం

**మెక్సికో సిటీ, జులై 2:** ప్రపంచంలోని విభిన్న ప్రాంతాల్లోవిభిన్న ఆచారాలు వెలుగులోకి వస్తుంటాయి. ఓప్రాంతంలో ప్రజలంతా కలిసి పట్టణ మేయర్‌కు ఒక మొసలితో కలిసి వివాహంజరిపించడం వింత ఆచారంగా కనిపించింది. దక్షిణ మెక్సికోలోని శాన్‌పెడ్రో హువామెలులా అనే పట్టణంలో ఈ ఆచారం సాంప్రదాయాలుకొనసాగుతున్నాయి. విక్టర్ హ్యూగోసోసా అనే మేయర్ చొంటల్ హువే అనే రెండు సమూహాలమధ్య శాంతిని ఇలాగే కొనసాగించాలనే లక్ష్యంతో అలీసియా ఆడ్రియానా అనే ఆడ మొసలిని వివాహంచేసుకున్నారు. 230 ఏళ్లుగా తమ పూర్వీకులనుంచి ఈ ఆచారాన్ని పాటిస్తున్నారు. ఈ వివాహం తమ ప్రాంత ప్రజలకు మరింత అదృష్టం తెస్తుందని వారి నమ్మకం ప్రజలు పెళ్లికుమారుడిని చొంటల్‌రాజుగాను, మొసలిని రాణిగాను భావిస్తారు. అయితే ఈ వేడుకకు ముందుప్రజలు మొసలిని తమ ఇంటికి తీసుకువెళ్లిప్రత్యేక నృతనయంచేస్తారు. అనంతరం మొసలిని పెళ్లివస్త్రాలతో అలంకరిస్తారు. భద్రతకోసం దాని ముకుక్కు తాడును కట్టేస్తారు. మత్స్యకారులు వలలతో నృత్యాల్లో పాల్గొంటారు. ఈ వేడుకలను ఒక పెద్ద పండగగా నిర్వహిస్తారు.




వరుడు వధువును ఎత్తుకుని నృత్యంచేసి నుదుటిపై ముద్దుపెట్టడంతో వేడుక ముగుస్తుంది. మేం ఒకరినొకరు ప్రేమించుకుంటున్నాం. నేను నాభార్యపట్ల బాధ్యతగా వ్యవహరిస్తానని మేయర్ సోసా తెలిపారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-53, ఒకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై1:** భారత్‌లో కరోనా వైరస్‌వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 53 కేసులు నమోదయ్యాయి. ఒకరు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,94,281కుచేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబసంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,44,60,884 మంది కోలుకోగా 1490 మంది దేశంలోని వివిధఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,907కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతందేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగాఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 81,69,838కి చేరగా, 80,21,202మందివరకు కోలుకున్నారు. 1,48,554మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,988కి చేరింది. అందులో 68,34,002మంది కోలుకున్నారు. 71,943 మంది మరణించారు.

# ప్రపంచం మొత్తం పుతిన్‌ను చంపాలనుకుంటోంది..!

## ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ




**క్యీవ్,జులై 2:** తమ దేశంపై యుద్ధం కారణంగారష్యా రిరాయిసైన్యం వాగ్నార్‌గ్రూప్ భారీగా దెబ్బతిన్నదని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ అన్నారు. అంతేకాకుండా ప్రపంచం ఇపుడు పుతిన్‌ను చంపాలనుకుంటున్నదని తీవ్రమైన వ్యాఖ్యలుచేసారు. స్పెయిన్ ప్రధాని పెడ్రోశాంచెజ్ క్యీవ్‌పర్యటన సందర్భంగా జెలెన్‌స్కీ స్పానిష్‌పత్రికలతో మాట్లాడుతూ ఈ యుద్ధంలో కిరాయి సైన్యం భారీగా నష్టపోయింది. మా దళాలు దాదాపు తూర్పు ఉక్రెయిన్ లోనే 21 వేలమంది వాగ్నార్‌సైనికులను హతమార్చాయి. మరో 80వేల మంది ఆగ్రూపు సైనికులు తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. వాగ్నార్ పిఎంసి భారీగా నష్టపోయిందని, రష్యాసైన్యం ప్రేరేపిత మూకగా మేం వారినిచూస్తామని, వారంతా ఖైదీలని వారిద్ద కోల్పోడానికి ఏమీలేదని అన్నారు. పుతిన్‌పై వాగ్నర్ బాస్ ప్రిగోజిన్ తిరుగుబాటుచేసిన వారంతర్వాత జెలెన్‌స్కీ చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. మీకు ప్రాణభయం లేదా అన్న ప్రశ్నపై స్పందిస్తూ నిజం చెప్పాలంటే ప్రస్తుతపరిస్థిత ఇనాకంటే పుతిన్‌కే ఎక్కువ ప్రమాదకరంగా పరిణ మిస్తోంది. కేవలం రష్యాలోమాత్రమే నన్ను చంపాలనుకుం టున్నారు కానీ ప్రపంచం మొత్తం పుతిన్‌ను చంపాలనుకుంటు న్నదని జెజెలెన్‌స్కీ అన్నారు. ఇదిలా ఉంటే సుమారు 12రోజుల తర్వాత రష్యా మరోసారి ఉక్రెయిన్‌పై విరుచుకుపడింది. డ్రోన్లతో రాజధాని కీవ్‌పై దాడులుచేసినట్లు ఉక్రెయిన్ అధికా రులు ధృవీకరించారు. తమ ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థ వాటినికూల్చివేసిందని తెలిపారు. మరోసారి శత్రువులు కీవ్‌పై దాడిచేసారు. ఈసారి ఎలాంటి ఆస్తినష్టం ప్రాణనష్టం లేదని కల్నల్ సెర్హీ పాప్కోవ్ టెలిగ్రామ్ ఛానెల్‌లో వెల్లడించారు. స్పెయిన్‌ప్రధాని పర్యటనలో ఈ దాడులుజరగడం గమనార్హం.

# హనుమాన్‌మందిర్, దర్గాల కూల్చివేత

## భజన్‌పురాచౌక్‌లో స్థానికుల ఆగ్రహం

**న్యూఢిల్లీ,జులై 2:** దేశరాజధాని నగరంలోని షహరాన్‌పురా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. రహదారి మార్గంలో ఉన్న హనుమాన్ ఆలయం, ఒక ముస్లిం దర్గాను అధికారులు కూల్చివేసారు. భజన్‌పురా చౌక్‌లోఢిల్లీప్రజాపనుల విభాగం ఈ కూల్చివేతలు కొనసాగించింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పెద్దఎత్తున పోలీసులు, సిఆర్‌పిఎఫ్ సిబ్బందిని బందోబస్తుకు నియమించారు. షహరాన్‌పురా జాతీయ రమదారి విస్తరణచేసేందుకు నిర్ణయించిన అధికారులు అడ్డుగా ఉన్న హనుమాన్ ఆలయం దర్గాను కూల్చివేసారు. కూల్చివేత



కార్యక్రమం శాంతియుతంగా సాగుతున్నట్లు ఢిల్లీ నార్త్ ఈస్ట్ డిసిపి జోయ్ ఎన్ టిర్కీ తెలిపారు. హనుమంతుని ఆలయం, మసీదు కూల్చివేతకు ముందు మత పెద్దల కమిటీ అనుమతులు తీసుకు న్నామని అన్నారు. రెండింటినీ మతసామరస్యం తోనే అక్కడినుంచి తొలగించామన్నారు. అయితే స్థానికుల్లో కొంత ఉద్రిక్తత చోటుచేసుకోవడంతో భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేసామని డిసిపి వెల్లడించారు.



ఊర చెరువు ఆధునీకరణ పనులు పరిశీలిస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను.

# ప్రముఖ పర్యాటక కేంద్రంగా జగ్గయ్యపేట

## ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జులై 2, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా, మేటి పట్టణంగా తీర్చిదిద్దుతున్నట్లు ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ప్రకటించారు. జగ్గయ్యపేట పట్టణంలోని ఊర చెర్వు ఆధునీకరణ పనులను ఆదివారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదన్నారు. సిఎం జగన్మోహనరెడ్డి పాలనలో అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్ళుగా ప్రగతిపథంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రూ.5కోట్లతో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ మాదిరిగా ఖమ్మంలోని లకారం పార్కువలె జగ్గయ్యపేట చెర్వును ఆధునీకరిస్తూ సుందరీకరణ పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, బోటు షికారు, విద్యుదీకరణ తదితర హంగులతో సుందరవనంగా మారుస్తున్నామన్నారు. జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా జగ్గయ్యపేట సుందరీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. కాగా ఉదయభాను పర్యటనలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో దుర్యోధన, దుశ్శాసన వధ

### ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు

**శ్రీకాళహస్తి, జులై 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధమైన ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్యోధన, దుశ్శాసన వధ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నేటి తరానికి భారత, భాగవతం, ఇతిహాసాలంటే ఏమిటో తెలియని ఆయోమయ పరిస్థితి చోటు చేసుకుంది. ఈ తరుణంలో ప్రతి ఏటా శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహించే ధర్మరాజుల స్వామి తిరునాళ్ళ సందర్భంగా భారతం అంటే ఏమిటి? సారాంశం ఏమిటి? ఎందుకు యుద్ధాలు చేశారనే అంశాన్ని కళ్ళకు కట్టినట్లు వివరించే రంగస్థల నాటక బృందాలతో ప్రదర్శిస్తున్నారు. దాంతో కొంత వరకు అయినా భారతం గురించి యువతకు అవగాహన రావటానికి ఎంతో దోహద పడుతుంది. సత్యం, న్యాయమే ఎప్పటికి గెలుస్తుందనే సారాంశాన్ని భారతం బోధిస్తుంది. ధర్మాన్ని ఆచరించే వారికి ఎన్ని కష్టాలు, నష్టాలు ఎదురైనా అవమానాల్ని ఎదుర్కొన్నా చివరకు విజయం వారిదే అనే విషయాన్ని చక్కగా అవగాహన కల్పించేందుకు దోహద పడుతుంది.

**ఆకట్టుకున్న దుర్యోధన దుశ్శాసన వధ:** భారత పఠనంలో ఆదివారం చివరి ఘట్టాలు దుర్యోధన దుశ్శాసన వధ వచ్చింది. ఈ కార్యక్రమాల్ని తిలకించుటకు చుట్టుపక్కల నుంచే కాకుండా ఆదివారం కావటంతో పట్టణానికి చెందిన వేలాది మంది



దుర్యోధన,దుశ్శాసన వధ దృశ్యం

భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. దాంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిట కిట లాడింది. ఆలయ ఆవరణలోని ఓ మూల దుర్యోధనుడు, దుశ్శాసనుని మట్టివిగ్రహాల్ని ఏర్పాటు చేశారు. నాడు భారత యుద్ధంలో దుర్యోధనుడు నీటి మడుగులో దాక్కోటం, ఆతన్ని బయటకు రప్పించుటకు భీముడు ప్రయత్నించటం గదా యుద్ధంలో శ్రీకృష్ణుడు గడ్డిపరకను చీల్చి అటుఇటు వేయటం లాంటి సన్నివేశాల్ని ఎంతో చక్కగా ప్రదర్శించి భక్తుల మన్ననల్ని అందుకున్నారు. ప్రదర్శనలో కళాకారులు నాడు భీముడు, దుర్యోధనుడు ఎలా యుద్ధం చేశారో ఏమో కాని ఆదివారం సాక్షాత్తు భారతంలో వారి యుద్ధం ఇలా జరిగిందా అనే విధంగా ప్రదర్శించారు. పాటలే అర్థం కాని నేడు కళాకారులు గ్రామీణ భాషలో రాగం రూపంలో ఆలపించటం ఆకట్టుకుంది. తమ్ముళ్ళందరూ యుద్ధంలో మరణించగా ఏమి చేతును అని దుర్యోధనుడు మానసిక వేదనకు గురైన దృశ్యాల్ని చక్కగా ప్రదర్శించారు. దుర్యోధన, దుశ్శాసనుని చంపిన భీముడు ద్రౌపదీదేవి శపథం నేరవేర్చుటకు వారి రక్తంతో ఆమె సిగముడివేసే సన్నివేశాల్ని ఆకట్టుకునేటట్లు ప్రదర్శించారు. దుర్యోధనుని చంపిన తరువాత మట్టివిగ్రహాల్ని భక్తులు తొక్కి ఆ మట్టిని చల్లటం జరిగింది. కార్యక్రమాల్ని ఆలయ కార్యనిర్వహణాధికారి కె వి సాగర్‌బాబు ఆదేశాలతో ఆలయ సిబ్బంది పూజలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఆద్యంతం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనినివాసులు వారి సహాచరులు ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారు. వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ డెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య, ఎఇఒ లోకేష్ రెడ్డి, అధికారులు శానిటరీ ఇన్స్ పెక్టర్ రఘునాధ్‌రెడ్డి, ఆలయ ఇన్‌చార్జి వెంకటస్వామి, ఉత్సవాల ఇన్‌చార్జి దుర్గా ప్రసాద్, వేదపండితుడు అర్ధగిరి పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న ద్రౌపదీ అమ్మవారి అలంకారం:** ఆదివారం భారతంలో దుర్యోధన దుశ్శాసన వధ ఘట్టాలు రాగా ద్రౌపదీ అమ్మవారిని చక్కగా ముస్తాబు చేసి సిగ విరబోసుకొని అలంకరించారు. ఆలయ పూజారి దయానందం, పురుషోత్తం చక్కగా అమ్మవారిని అలంకరించారు. ఆలయంలో ప్రదక్షిణలు జరిపిన తరువాత ఆవరణలోకి చేర్చారు. ఏర్పాట్లను ఆలయ నిర్వాహకులు, ఉత్సవాల పర్యవేక్షకులు, ఇఒ నూకరత్నం, ఇన్‌చార్జి వెంకటస్వామి, లోకేష్‌రెడ్డి వారి సిబ్బంది పర్యవేక్షించారు.

**తండోపతండాలుగా భక్త జనం:** శ్రీకాళహస్తిలో జరిగే ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు ఉదయం నుంచి ఆలయం వద్ద భక్తుల సందడి చోటు చేసుకుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు. దాంతో ఎటు చూసినా ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది. మజిలి దుకాణాలు, రంగుల రాట్నాలు కనువిందు చేశాయి.

# తాళపత్రాల్లోని జ్ఞానాన్ని భావితరాలకు అందించేందుకు కృషి: టిటిడి జెఇఒ సదాభార్గవి

**తిరుమల,జులై2 ప్రభాతవార్త ప్రతినిధి:** తాళపత్రాల్లో నిక్షిప్తంచేసిన జ్ఞానాన్ని భావితరాలకు అందించేందుకు టిటిడి విశేషంగా కృషిచేస్తోందని జెఈవో సదాభార్గవి తెలిపారు. ఎస్వీ వేదవిశ్వవిద్యాలయంలో రెండు రోజులుగా జరుగుతున్న మాన్‌స్క్రిప్ట్ జాతీయ సదస్సు ఆదివారం ముగిసింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ఆమె మాట్లాడుతూ టిటిడి వద్దగల తాళపత్రాలను డిజిటైజ్ చేసి అందరికీ అందుబాటులో ఉంచేదుకు ఏడాది క్రితం మాన్‌స్క్రిప్ట్ ప్రాజెక్టును ప్రారంభించారని వివరించారు. అనంతరం వేదసురభి అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదా మూర్తి, తాళపత్రాల దాత రాజేంద్రప్రసాద్ దయామా, ఆచార్యపివి వాసుదేవ, ప్రాజెక్టు ప్రత్యేకాధికారి విజయలక్ష్మీ, వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యామ్, తాళపత్రాల పరిశోధకులు పాల్గొన్నారు.

# నేటితో శాకాంబరి ఉత్సవాలు ముగింపు

### నేడు పౌర్ణమి గిరి ప్రదక్షిణ, బంగారు బోనాలతో తెలంగాణ బోనాల మహంకాళి ఉమ్మడి ఆలయాల కమిటీ, భక్తులకు ఉచిత చెప్పుల స్టాండ్ ప్రారంభం

**ఇంద్రకీలాద్రి, జులై 2, ప్రభాతవార్త :** శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ఆషాఢ మాస శాకాంబరి ఉత్సవాలు రెండవ రోజైన ఆదివారం ఉదయం 8.00గంటలకు సప్తశతీ పారాయణం, మహావిద్యా పారాయణం మరియు హోమాలు, సాయంత్రం 5 గంటలకు మూలమంత్ర హవనాలు, మండప పూజ, హారతి, మంత్రపుష్పము, ప్రసాద వితరణ గావించారు. సోమవారం ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణ, మహావిద్యా పారాయణ మరియు హోమాలు, శాంతి పౌష్టిక హోమాలు, మండప పూజ అనంతరం ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, కలశోద్వాసన, మార్జనము, ప్రసాద వితరణతో శాకాంబరి ఉత్సవ పరిపూర్తి అవుతుందని, ఈ మూడు రోజులు భక్తులకు శాఖములతో చేయబడిన ప్రత్యేక కదంబ ప్రసాద వితరణ జరుగుతుందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలియచేశారు. అలాగే ఆదివారం లోకరక్షణార్ధం ఆలయ వేద పండితులు అరుణం, సౌరం మంత్ర యంత్ర పూర్వక పారాయణలతో, సూర్య నమస్కారములతో సూర్యభగవానుని ఆరాదించి, భక్తులకు గోధుమ పాయసం ప్రసాదంగా అందచేశారు. **పౌర్ణమి గిరి ప్రదక్షిణ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము పౌర్ణమి సందర్భంగా శ్రీ దుర్గామల్లేశ్వరులు వెలసిన ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ఉదయం 5 గంటల 55 నిముషాలకు ప్రారంభమై కుమ్మరిపాలెం, నాలుగు స్తంబాల సెంటర్, కబేళా సెంటర్, మిల్క్ ఫ్యాక్టరీ, చిట్టి నగర్, శ్రీనివాస మహల్, బ్రాహ్మణవీధు'ల మీదుగా శ్రీ అమ్మవారి ఆలయానికి గిరి ప్రదక్షిణ చేయుటకు ఏర్పాట్లు చేసినట్లు, ఈ గిరి ప్రదక్షిణలో భక్తులెల్లరూ విరివిగా పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకుపాత్రులయ్యేఅవకాశమును వినియోగించుకోవలసినదిగా ఈవో తెలిపారు.





అమ్మవారికి ఆషాడం సారె అందిస్తున్న బ్రాహ్మణ కార్పొరేషన్ కమిటీ సభ్యులు, ప్లానింగ్ కమిషన్ చైర్మన్ బృందం, ఆశీర్వచన మండపంలో మహంకాళి బోనాల ఉమ్మడి ఆలయాల కమిటీ బంగారు బోనాలు స్వీకరిస్తున్న ఆలయ ఇఒ

**ఆషాడమాస పవిత్ర సారె :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో అమ్మవారికి ఆషాడమాస పవిత్ర సారె సమర్పించుటకు ఆదివారం ఆల్ ఇండియా బ్రాహణ ఫెడరేషన్ మరియు కృష్ణాజిల్లా బ్రాహ్మణ సంఘం మరియు రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, 35వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణి మూర్తి సారె సమర్పణకు రాగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ వేద పండితుల వేదాశీర్వచనాల నడుమ ఆలయ మర్యాదలతో స్వాగతించి అమ్మవారి సారె సమర్పణలో పూజలు నిర్వహించారు, వీరికి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం ప్రసాదము, శేష వస్త్రము, చిత్రపటము అందచేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు నంబూరి రవి, ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ద్రోణంరాజు రవికుమార్, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త పుల్లేటికుర్తి కామేశ్వరరావు తదితర బృందం పాల్గొన్నారు. తెలంగాణ బోనాల మహంకాళి ఉమ్మడి ఆలయాల కమిటీ వారు బంగారు బోనాలు తలపై వుంచుకొని 500 మంది పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు.

**అమ్మవారి సేవలో ప్రముఖులు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి రాగా ఆలయ మర్యాదలతో ఈవో దర్భముళ్ల భ్రమరాంబ స్వాగతించి, అమ్మవారి దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం అందచేశారు. వీరితో పాటు కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు నంబూరి రవి, దేవిశెట్టి బాలకృష్ణ'లు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీకి జై కొట్టిన ప్రజలు

### ఘన విజయం సాధించనుందని సర్వేలు వెల్లడి: ఎంపీ విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, జులై 2, ప్రభాతవార్త:** జాతీయస్థాయి ప్రముఖ మీడియా సంస్థ టైమ్స్ నౌ- నవభారత్ నిర్వహించిన సర్వేలో రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైఎస్ఆర్సీపీ ఘన విజయం సాధించడం ఖాయమని సర్వేలో వెల్లడైందని రాజ్యసభసభ్యులు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి చెప్పారు. పలు అంశాలపై ఆయన ఆదివారం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ సీపీకి ప్రజలు జై కొట్టారని, 51% ఓట్లతో 24 నుంచి 25 లోక్‌సభ స్థానాలు పార్టీ గెలుపొందనుందని ఈ సర్వే వెల్లడించిందని చెప్పారు. ఈ ఎన్నికల్లో టిడిపి ఓటమి ఖాయమని, టీడీపీ కేవలం 36% ఓట్లకే పరిమితం కానుందనన్నారు. ఉద్యమంగా సాగుతున్న జగనన్న సురక్షఅర్జీలు ఏ ఒక్కరూ మిగిలిపోకుండా ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం సాగుతుందని చెప్పారు. రాష్ట్రంలో 1,305 సచివాలయాల వద్ద శనివారం నుంచి జగనన్న సురక్షా క్యాంపులకు శ్రీకారం చుట్టారని, ఈ కార్యక్రమం ఈనెల 31 వరకు జరగనుందని తెలిపారు. తొలి రోజే 3.69 లక్షలకు పైగా వినతులు పరిష్కారం అయ్యాయని వెల్లడించారు. వర్షాకాల సంక్రమించే వ్యాధులతో అప్రవత్తంగా ఉండాలి వర్షాకాలంలో సంక్రమించే వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని ఆయన చెప్పారు. వర్షాకాలం ప్రారంభమయ్యే కొద్దీ మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, బ్లాక్ జార్, జపనీస్ ఎన్‌సేఫాలైటిస్ వంటి వెక్టార్ ద్వారా సంక్రమించే వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు తమ ఇళ్లలో, చుట్టు పక్కల ప్రాంతాల్లో ఈగలు, దోమలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యాధులను నయం చేయడానికి నివారణ ఉత్తమ మార్గమని ప్రజలకు ఆయన సూచించారు.

### సర్పంచ్‌ల సంతకం లేకుండా దారి మళ్లించిన

# రూ. 8660కోట్ల పై పంచాయితీ రాజ్ కమిషనర్ సమాధానం చెప్పాలి

### ఎపి పంచాయితీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య

**తిరుపతి కలెక్టరేట్, జులై 2, ప్రభాతవార్త:** సర్పంచుల సంతకం లేకుండా దారి మళ్లించిన రూ. 8660 కోట్ల పై పంచాయితీ రాజ్ కమిషనర్ సమాధానం విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై ఒకటో తారీఖున ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఎ. సూర్యకుమారి 2022 - 2023 సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం నిధులు 2010 కోట్ల రూపాయిలకు గాను 988 కోట్ల రూపాయిలు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని వాటిని త్వరలో సర్పంచుల పిఎఫ్ఎంఎస్ ఖాతాలో జమ చేస్తామని, రెండవ విడత నిధులకు ప్రతిపాదనలు పంపుతామని కమిషనర్ లిఖిత పూర్వక సమాధానం విడుదల చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. 2022 - 2023వ ఆర్థిక సంవత్సరం పూర్తయి కూడా నాలుగు నెలలు పూర్తయింది. రెండు సంవత్సరాల క్రితం పంపాల్సినటువంటి ప్రతిపాదనలు ఇప్పుడు పంపడం అంటే రాష్ట్ర అభివృద్ధి పైన, గ్రామాల ప్రజల పట్ల సర్పంచుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి అభిప్రాయం ఉందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. సర్పంచుల సంతకం లేకుండా 8660 కోట్ల రూపాయిలు రాష్ట్ర ప్రభుత్వం దొంగలించి దారి మళ్లించిన నిధులను వెంటనే మా సర్పంచుల పిఎఫ్ఎంఎస్ ఖాతా నందు జమ చేయాలన్నారు. గత ఆర్థిక సంవత్సరం 2022 - 2023కు గాను రావాల్సినటువంటి 15వ ఆర్థిక సంఘం నిధులు 2010 కోట్లు వెంటనే సర్పంచుల పిఎఫ్ఎంఎస్ ఖాతాలో జమ చేయాలన్నారు. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం 2023 - 24 సంవత్సరానికి గాను 15వ ఆర్థిక సంఘం నిధులు 2020 కోట్ల రూపాయిలు వెంటనే సర్పంచుల పిఎఫ్ఎంఎస్ ఖాతాలో జమ చేయాలన్నారు. మొత్తం రాష్ట్ర ప్రభుత్వం దొంగలించి దారి మళ్లించిన 8660 కోట్లు 2022 - 23 ఆర్థిక సంవత్సరం రావాల్సిన నిధులు 2010 కోట్లు, 2023 - 24 ఆర్థిక సంవత్సరం రావాల్సినటువంటి నిధులు 2020 కోట్లు మొత్తం ఇప్పటి వరకు ఆర్థిక సంఘం ద్వారా సర్పంచులకు హక్కుగా రావాల్సిన 12690 కోట్ల రూపాయిలు సర్పంచుల ఖాతాలో జమ చేసేంత వరకు రాజీలేని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. భవిష్యత్ ఆందోళన కార్యక్రమాల కార్యాచరణకు త్వరలో రాష్ట్ర కార్యవర్గం సమావేశమై భవిష్యత్ ఆందోళన కార్యక్రమాలను రూపొందిస్తుందని తెలియజేస్తున్నామన్నారు.

# కాంగ్రెస్‌లో ఫుల్ జోష్

- ఇప్పటికే రైతు, యూత్ డిక్లరేషన్‌లు
- ఖమ్మం సభలో వృద్ధులు, వితంతువులకు నెలకు రూ.4,000 పెన్షన్ ప్రకటించిన రాహుల్
- బహిరంగ సభతో నేతల్లో పెరిగిన నూతనోత్సాహం
- కాంగ్రెస్‌లోకి మళ్లీ వలసలు మొదలు?



ఆదివారం జరిగిన ఖమ్మం సభలో వేదికపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, గద్దర్

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నేతల్లో ఉత్సాహం పెరిగింది. ఖమ్మంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ తరువాత అధికారంలోకి వచ్చేది తామే అన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆలోచనలు మొదలయ్యాయి. ఇప్పటికే పలువురు నేతలు కాంగ్రెస్ నేతలతో టచ్ ఉన్నారన్న ఊహాగానాలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఖమ్మం బహిరంగ సభ మరింత ఊతం కానుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టిన తరువాత ఖమ్మంలో నిర్వహించిన బహిరంగ సభకు హాజరు అయ్యారు. ఈ సభలో రాహుల్‌గాంధీ ప్రసంగం, హామీలు నేతలతో పాటు కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ప్రధానంగా ఖమ్మం సభను కాంగ్రెస్ నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించి విజయవంతంగా నిర్వహించారు. గత నెలలో బిజెపి ఆధ్వర్యంలో ఖమ్మంలో సభ నిర్వహించాలని నిర్ణయించారు. కానీ సభను రద్దు చేసుకున్నారు. జూన్ 15వ తేదిన బిజెపి ఖమ్మంలో భారీ సభకు ప్లాన్ చేసింది. ఈ సభకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరు అవుతారని నేతలు ప్రకటించారు. ఖమ్మంలో సత్తా చాటలని ఏర్పాట్లు చేశారు. పలు కారణాల దృష్ట్యా సభను రద్దు చేసుకున్నారు. ఆ తరువాత అక్కడ సభ నిర్వహించేందుకు బిజెపి ఆలోచన చేయలేదు. ఇదే అదనుగా భావించిన కాంగ్రెస్ సభ నిర్వహించి విజయవంతం అయింది. ఆదివారం కాంగ్రెస్ నిర్వహించిన సభ విజయవంతం కావడంతో ఇతర పార్టీల నేతల్లో గుబులు మొదలైంది. ఇంటి పోరుతో సతమతం బిజెపికి ఖమ్మ సభ తలనొప్పిగా మారింది. తాము నిర్వహిస్తే బాగుండేది అన్న ఆలోచనల నేతలు అంటున్నారు. ఖమ్మంలో కాంగ్రెస్ సభ విజయవంతంగా నిర్వహించారు. ఖమ్మంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ఊహించిన దానికంటే జనం వచ్చారు. దీంతో కాంగ్రెస్ నేతల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. రానున్నది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమే అన్న ధీమాకు నాంది పలికింది. వచ్చేది తమ ప్రభుత్వమేనని దీనికి ఈ సభ ఉదాహరణ అంటూ కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానించుకోవడం కనిపించింది.

ఇప్పటికే రాహుల్‌గాంధీ వరంగల్ సభలో రైతు డిక్లరేషన్‌ను ప్రకటించారు. తాము అధికారంలోకి వస్తే రైతులకు భరోసా ఇస్తామంటూ పేర్కొంటూ డిక్లరేషన్‌ను వెల్లడించారు. రైతులకు మద్దతు ధర, పోడు భూములు తదితర వాటి విషయంలో రైతులకు మద్దతు ఇస్తామని రాహుల్‌గాంధీ ప్రకటించారు. రైతు డిక్లరేషన్ తరువాత మరో అగ్రనేత ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్‌ను ప్రకటించారు. యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి తదితర వాటి విషయంలో స్పష్టమైన హామి ఇచ్చారు. తాజాగా రాహుల్‌గాంధీ ఖమ్మం సభలో వృద్ధులు, వితంతువులకు నెలకు రూ.4000 పెన్షన్ ప్రకటించారు. ఒక్కొక్క హామి ఇస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు దగ్గరవుతుందని చెప్పొచ్చు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తీవ్ర స్థాయిలోనే కసరత్తు చేస్తున్నారనే చెప్పచ్చు. నేతల మధ్య సయోధ్య కుదర్చడంతో పాటు గట్టిగా వార్నింగ్ సైతం ఇస్తున్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర పూర్తయిన తరువాత టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేపట్టారు. తాజాగా సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క సైతం పాదయాత్రలు చేపట్టారు. వరంగల్ సభ, భారత్ జోడో యాత్ర, ఖమ్మం సభకు రాహుల్‌గాంధీ హాజరయ్యారు. నేతల్లో ఉత్సహాన్ని నింపుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే నేతల మధ్య సయోధ్య ఉంటే సాధ్యమన్న వాదన వినిపిస్తుంది. అయితే నేతలు బహిరంగ విమర్శలు మానుకుంటే మంచిదని కార్యకర్తలు అంటున్నారు. అంతేకాకుండా పార్టీలో ఉన్న ప్రాధాన్యత ఇవ్వాలని, ఉత్సాహం నింపాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ప్రకటించిన రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, వృద్ధులు, వితంతువులకు సంబంధించి నెలకు రూ.4000 పెన్షన్‌లను క్షేత్రస్థాయిలోకి తీసుకుని వెళ్లే కాంగ్రెస్ పార్టీకి మరింత మైలేజ్ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**పలువురు నేతలకు రాహుల్ షాక్**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పలువురు సీనియర్‌లకు షాక్ ఇచ్చారు. రాష్ట్రంలో పొత్తులపై స్పష్టత ఇచ్చారు. టిఆర్ఎస్‌తో పొత్తు ఉండబోదని స్పష్టం చేశారు. విపక్షాల సమావేశాలకు టిఆర్ఎస్ వస్తే తాము హాజరు అయ్యేది లేదని చెప్పామన్నారు. తాజాగా ఖమ్మం బహిరంగ సభలో టిఆర్ఎస్‌తో పొత్తు ఉండబోదని స్పష్టత ఇచ్చారు. గతంలో పలువురు నేతలు టిఆర్ఎస్‌తో పొత్తు ఉంటుందంటూ పలు రకాలుగా సంకేతాలు ఇచ్చారు. అదే సమయంలో రేవంత్‌రెడ్డి పొత్తు ఉండదని ప్రకటించిన నేపథ్యంలో పలువురు నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. తాజాగా రాహుల్‌గాంధీ ప్రకటన నేతలకు షాక్ ఇచ్చింది. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేయనుందన్న పరోక్ష సంకేతాలను రాహుల్‌గాంధీ ఇచ్చారు.

# వివేకా హత్య కేసులో కీలక పరిణామం

### సుప్రీంకోర్టును ఆశ్రయించిన దస్తగిరి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 1:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన మాజీ డ్రైవర్ దస్తగిరి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన ఆర్థిక స్తోమత అంతంత మాత్రమేనని, అందుకే తన న్యాయ సహాయం అందించాలని సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీకి విజ్ఞాపన పంపాడు. వివేకా హత్య కేసులో తనను బాధితుడిగా పరిగణించాలంటూ ఆయన పిఏ కృష్ణారెడ్డి సుప్రీంకోర్టులో పిటీషన్ వేసిన సంగతి తెలిసిందే.

వివేకా హత్యపై మొదట ఫిర్యాదు చేసింది తానే గనుక బాధితుడిగా చూడాలని కోరారు. కానీ కృష్ణారెడ్డి అభ్యర్థనను వివేకా కుమార్తె సునీత వ్యతిరేకించారు. అదే సమయంలో సిబిఐకి.అప్రూవర్‌గా మారిన దస్తగిరికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసుల నేపథ్యంలోనే దస్తగిరి స్పందిస్తూ తనకు న్యాయ సహాయం అందించాలని అర్థించాడు. సుప్రీంకోర్టులో తన తరఫున న్యాయవాదిని నియమించుకునేంత ఆర్థిక స్తోమత తనకు లేదని దస్తగిరి తెలిపాడు.

అందుకే తనకు న్యాయ సహాయం కల్పించాలని అత్యున్నతి న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశాడు. మరోవైపు దస్తగిరి అప్రూవర్‌గా మారటాన్ని వివేకా హత్య కేసులో నిందితుడు శివశంకర్‌రెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ ఎం.ఆర్.షా ధర్మాసనం... ఈ పిటీషన్‌ను డిస్మిస్ చేసింది. నిందితులకు ఇలాంటివి కోరే హక్కు లేదని స్పష్టం చేసింది.

# లారీ ఢీకొని ఇద్దరు యువకులు దుర్మరణం

**షాద్‌నగర్, జులై 2, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలోని పరిగిలోని ఎలికట్ట గ్రామ శివారులో లారీఢీకొని ఇద్దరు యువకులు మృత్యువాత పడ్డారు. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం.. ఫరూఖ్‌నగర్ మండలం మాల్ ఎలికట్ట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు, షాద్‌నగర్‌కు చెందిన మరో యువకుడు ముగ్గురు బైక్‌పై వెళుతూ పరిగి రోడ్డులో యూటర్న్ తీసుకుం టుండగా లారీ ఢీకొట్టింది. ఎలికట్టకు చెందిన రాజు (16) ఘటనాస్థలంలోనే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఎలికట్టకు చెందిన మరో యువకుడు మధు(19) మృతి చెందాడు. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదం జరిగిన సమాచారాన్ని తెలుసుకున్న షాద్‌నగర్ సీఐ ప్రతాప్ లింగం, ఎస్సై విజయ్, పోలీస్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు.



హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను సత్కరిస్తున్న దృశ్యం

## జీవితాలకు దారి చూపేవారే గురువులు

### హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 2, ప్రభాతవార్త:** ఏ వ్యక్తి జీవితాన్ని అయినా సక్రమ మార్గంలో నడిపించే వారే నిజమైన గురువులని హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో విశ్వధర్మ చేతన మంచ్, హైదరాబాద్ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన గురు పూర్ణిమ మహోత్సవ్-2023 కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ గురువు అంటే మతంతో కూడుకున్నది కాదని, జీవనపర్యంతం నైతిక విలువలను తెలుపుతూ, ఒక క్రమశిక్షణ కలిగి ఉండి, సమాజసేవ చేస్తూ జీవితాన్ని సమాజానికి అర్పించాలనే ఆలోచనను పెంచుతారని పేర్కొన్నారు. ద్వేషం, హింస పక్కకుపెట్టి, అహింస, సత్యం అనేవి పాటించాలని చాటిచెప్పే వారు గురువులని అన్నారు. వేదాలు, పురాణాలు అనేకం అధ్యయనం చేసిన సద్గురు శ్రీ సిద్దేశ్వర బ్రహ్మర్షి గురుదేవ్ వంటివారు సమాజహితం కోసం కృషిచేస్తూ ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రచనశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## చెరకు రైతులకు బకాయిలు చెల్లించండి

### ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశాలు

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** చెరకు రైతులకు పెండింగ్ ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని ఆర్థిక శాఖ మంత్రి టి హరీశ్‌రావు ఆదేశించారు. రైతులకు బకాయిల చెల్లింపు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత చెరకు ఫ్యాక్టరీ లైసెన్సును రద్దు చేస్తామని యాజమాన్యాలను హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో చెరకు రైతుల పెండింగ్ బకాయిలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జహీరాబాద్ మండలంలోని కొత్తూరు గ్రామంలోని ట్రైడెంట్ చక్కెర కర్మాగార యాజమాన్యం గత సీజనులో చెరుకు సరఫరా చేసిన రైతులకు 12.05 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉందన్నారు. గత నెల 25వ తేదీలోగా చెల్లిస్తామని గతంలో ట్రైడెంట్ చక్కెర కర్మాగార యాజాన్యం హామ ఇచ్చిన ఇంత వరకూ వాటి తాలూకా బకాయిల సొమ్మును చెల్లించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేవారు. అదేవిధంగా ఉద్యోగులకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఆదేశించారు. రైతులకు సకాలంలో బకాయిల సొమ్మును చెల్లించకపోయినట్లయితే రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చెరకు ఫ్యాక్టరీ ఆస్తులు వేలం వేసి రైతులకు పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర షుగర్ కేన్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూరు ఐటిడిఎ పిఒగా చహత్ బాజ్‌పేయ్

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్టు అధికారిగా చహత్‌బాజ్‌పేయ్ నియమితులయ్యారు. ఈ మేరకు దీనికి సంబంధించి ఆదివారం తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ ప్రాజెక్టు అధికారిగా పనిచేస్తున్న వరుణ్‌రెడ్డి నిర్మల్ జిల్లా కలెక్టరుగా గతంలోనే బదిలీఅయ్యారు. అయితే ఇప్పటి వరకూ ఆయన ఇన్‌చార్జి ప్రాజెక్టు అధికారిగా కొనసాగుతున్నారు. కాగా ఆసిఫాబాద్ జిల్లా జాయింట్ కలెక్టరుగా విధులు నిర్వహిస్తున్న చహత్‌బాజ్‌పేయ్‌ను ఉట్నూరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థకు పూర్తి స్థాయి ప్రాజెక్టుకు అధికారిగా ప్రభుత్వం బాధ్య తలు అప్పగించింది. చహత్‌బాజ్‌పేయ్‌ను నియమించింది.

## పాలీసెట్ కౌన్సెలింగ్‌లో వెబ్‌ఆప్షన్లకు నేడు తుది గడువు

### ఫైనల్ ఫేజ్‌లో 8,808 మంది వెబ్‌ఆప్షన్లు

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని పాలీసెట్ కౌన్సెలింగ్‌లో వెబ్ ఆప్షన్లకు నేడు(సోమవారం) తుది గడువు. ఇప్పటి వరకు ఫైనల్ ఫేజ్‌లో 8808 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి నేడు తుది గడువు. ఆదివారం రోజు 1002 మంది విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన విద్యార్థులకు ఈ నెల 7న సీట్ల కేటాయింపు చేయనున్నారు. ఇప్పటికే మొదటి విడత సీట్ల కేటాయింపు పూర్తయిన విషయం తెలిసిందే. ఇప్పటికే వారు సీటు పొందిన కాలేజీల్లో చేరుతున్న పరిస్థితులు ఉన్నాయి. ఇపుడు ఫైనల్ ఫేజ్‌లో వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి 7వ తేదిన సీట్ల కేటాయింపు చేయనున్నారు.

## ఐఎస్‌బిసి చైర్మన్ బాధ్యతలు చేపట్టిన సినీడైరెక్టర్ రాజమౌళి

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** ఇండియన్ స్కూల్స్ బోర్డ్ ఫర్ క్రికెట్ (ఐఎస్‌బీసీ)కి నూతన చైర్మన్‌గా తెలుగు చలన చిత్ర పరిశ్రమ (టాలీవుడ్) డైరక్టర్ ఎస్ఎస్ రాజమౌళి బాధ్యతలు చేపట్టారు. ఢిల్లీలోని ఐఎస్‌బీసీ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటికే ఇండియన్ స్కూల్స్ బోర్డ్ ఫర్ క్రికెట్‌కు జాయింట్ సెక్రటరీగా రాజమౌళి కుమారుడు కార్తికేయ ఉన్నారు. అలాగే ఈ క్రికెట్ బోర్డుకు చీఫ్ ప్యాట్రన్‌గా బిజెపికి చెందిన రాజ్య సభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ వ్యవహరిస్తున్నారు. వెటరన్ క్రికెటర్ దిలీప్ వెంగ్‌సర్కార్ ప్రధాన సలహాదారునిగా ఉన్నారు. కాగా ఇండియాలో స్కూల్ స్థాయి నుంచే తమ టాలెంట్‌ను నిరూపించేందుకు ఓ వేదికను అందించడంతో పాటు, గ్రామీణ స్థాయి నుండి ప్రతిభను ప్రోత్సహించేందుకు మాజీ క్రికెటర్ దిలీప్ వెంగ్‌సర్కార్ మార్గనిర్దేశంలో ఇండియన్ స్కూల్స్ బోర్డ్ ఫర్ క్రికెట్ ఏర్పడింది.

## ఎంసెట్ కౌన్సెలింగ్‌కు 72,335 మంది దరఖాస్తు

### 5 వరకు స్లాట్‌బుక్ చేసుకోవడానికి..

### 8 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

### సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** తెలంగాణ ఎంసెట్-2023 కౌన్సెలింగ్‌కు సంబంధించి ఇప్పటి వరకు 72,335 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్‌బుక్ చేసుకోవడానికి దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం నుంచి ఎంసెట్ కౌన్సెలింగ్ ప్రారంభమైన సంగతి తెలిసిందే. మొదటి రోజు 36,747 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి.. స్లాట్ బుక్ చేసుకున్నారు. ఆ తరువాత నుంచి దరఖాస్తు చేసుకుంటున్నారు. జూన్ 28 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించారు. ఆదివారం నాడు 8387 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసుకున్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ఈ నెల 6వ తేది వరకు కొనసాగనుంది. ఇప్పటి వరకు 19,997 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఈ నెల 8 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించినట్టు సాంకేతిక విద్య శాఖ కమిషనర్, అడ్మిషన్ల కమిటీ కన్వీనర్ వాకాటి కరుణ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి ప్రారంభమైన ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడాన్ని జులై 5 వరకు అవకాశం కల్పించారు.

# 'పరివర్తన్ భారత్'తోనే దేశంలో గుణాత్మక మార్పు సాధ్యం

● మహారాష్ట్ర నుంచి మాజీ సైనికులు కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 1:** అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో ముందుకు సాగుతూ, 'పరివర్తన్ భారత్'తోనే దేశంలో గుణాత్మక మార్పు సాధ్యమని బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు దేశ ప్రజలకు పిలుపు ఇచ్చారు. దేశ మాజీ సైనికులు కూడా బిఆర్ఎస్‌తో చేయి కలిపేందుకు ముందుకు వచ్చారు. దేశాన్ని కాపాడేందుకు ఇన్నాళ్లు దేశ సరిహద్దుల్లో పనిచేసిన మాజీ జవాన్లు నేడు బిఆర్ఎస్ వేదికగా కిసాన్‌తో జత కట్టారు. జై జవాన్, జై కిసాన్ నినాదానికి సంపూర్ణ అర్థానిచ్చే దిశగా ఐక్యత చాటారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీలో మహారాష్ట్ర అన్ని జిల్లాల నుంచి మాజీ సైనిక సంఘాల నేతలు, మాజీ సైనికులు కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు, సిఎం కెసిఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ పరివర్తన చెందిన భారతదేశంతోనే గుణాత్మక మార్పు సాధ్యమని సిఎం కెసిఆర్ పునరుద్ఘాటించారు. సాంప్రదాయ పద్దతుల్లో ఏడు దశాబ్దాలుగా కొనసాగుతున్న పాలనను సమూలంగా మార్పు చేసుకొని రైతుల సంక్షేమం, అభివృద్ధి, సబ్బండ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగాలని పిలుపనిచ్చారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ పిలుపునందుకొని రైతు రాజ్య స్థాపన కోసం దేశ జవాన్లు ముందుకు రావడం గొప్ప పరిణామమని, ఇది దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పునకు సూచనగా బిఆర్ఎస్ అధినేత, సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన సైనికాధికారులకు సిఎం స్వాగతం పలికారు.

తెలంగాణలో అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించిన సిఎం కెసిఆర్ మహారాష్ట్రలో కూడా వీటిని అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పునకు దోహదం చేసే దిశగా మరోసారి వీర సైనికులై కర్తవ్య నిర్వహణను కొనసాగించాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ సైనికులకు సిఎం కెసిఆర్ పిలుపునిచ్చారు.

ఈ మేరకు నాసిక్ జిల్లాకు చెందిన్ ఫౌజీ జనతా పార్టీ' కార్యదర్శి, ప్రజాదరణ కలిగిన మాజీ సైనికుడు సునిల్ బాపురావు పగారె బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు సైన్యంలో పలు ర్యాంకుల్లో పనిచేసిన మాజీ సైనికాధికారులు, మాజీ కల్నళ్లు, మాజీ లెఫ్టినెంటులు, పలువురు మాజీ సైనికులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాల్క సుమన్, మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, బిఆర్ఎస్ నాయకులు శంకరన్న దోంగ్డే, కల్వకుంట్ల వంశీధర్‌రావు తదితరులు ఉన్నారు.

## 16 నుంచి ఒపిఎస్ సాధన సంకల్ప రథయాత్ర

### 31 వరకు 33 జిల్లాల్లో కొనసాగింపు

### సిపిఎస్‌ను రద్దు చేయాల్సిందే

### పోస్టర్ ఆవిష్కరణలో సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ




**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పాత పెన్షన్ స్కీమ్ (ఒపిఎస్)ను అమలు చేయాలని కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) యూనియన్ డిమాండ్ చేసింది. ఇప్పటికే దేశంలోని 6 రాష్ట్రాల్లో సీపీఎస్‌ను రద్దు చేశారని.. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోనూ ఆ స్కీమ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16 నుంచి ఒపిఎస్ సాధన సంకల్పయాత్రను చేపట్టనున్నట్టు సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ తెలిపారు. సంకల్పయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం హైదరాబాద్‌లోని సంఘ రాష్ట్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, కోశాధికారి నరేష్‌గౌడ్‌తోపాటు 33 జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇప్పటికే 6 రాష్ట్రాల్లో సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 1,72,000 సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల కంట్రిబ్యూషన్ నిలుపుదల చేసి సామాజిక భద్రత ఇచ్చే పాత పెన్షన్‌ను అమలు చేయాలన్నారు. పారిశ్రామికవేత్తలకు పెట్టుబడిదారులుగా ఉద్యోగ, ఉపాధ్యాయుల కంట్రిబ్యూషన్ ఉందేగానీ ఎక్కడా కూడా ఉద్యోగికి ఆర్థిక భద్రత లేదన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మరియు ప్రభుత్వ గ్రాండ్ కలపి రూ. 16వేల కోట్లు ద్వారా షేర్ మార్కెట్లో పెట్టుబడులుగా ఉంటాయి. తక్షణమే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో ప్రతి సీపీఎస్ ఉద్యోగి, ఉపాధ్యాయున్ని కలిసి పాత పెన్షన్ ఆవశ్యకతను తెలియజేస్తూ పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్ర నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందన్నారు. జులై 16 నుంచి 31 వరు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో అభీ నహీతో.. కభీ నహీ అనే నినాధంతో సంకల్ప యాత్ర సాగుతుందని స్పష్టం చేశారు.

## గ్రూప్-3లో చేర్చిన మరో 13 పోస్టులు

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-3 పోస్టుల సంఖ్య పెరిగింది. ఇప్పటి వరకు ప్రకటించిన పోస్టులకు అదనంగా మరో 13 పోస్టులను చేర్చుతూ తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ఉన్న పోస్టులతోపాటు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లోని ఇంజనీర్ ఇన్ చీఫ్‌లో అదనంగా 13 జూనియర్ అసిస్టెంట్ పోస్టులను చేర్చారు. దీంతో గత ఏడాది డిసెంబర్ 30న జారీ చేసిన నోటిఫికేసన్ నంబర్ 29-2022లో ఉన్న 1375 పోస్టులకు అదనంగా 13 పోస్టులు కలిపి 1388 పోస్టులను గ్రూప్-3 ద్వారా భర్తీ చేయనున్నారు. ఇప్పటికే గ్రూప్-1కు సంబంధించిన ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. మెయిన్స్ పరీక్షకు సంబంధించిన తేదిలను ప్రకటించాల్సి ఉంది. అలాగే గ్రూప్-4కి సంబంధించిన పరీక్షను ఈ నెల 1న నిర్వహించిన సంగతి తెలిసిందే. గ్రూప్-4 పరీక్షకు సంబంధించి 80 శాతం మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. గ్రూప్-3కి సంబంధించి పరీక్ష తేదీని త్వరలో ప్రకటించే అవకాశం ఉంది.

## కారంపొడి ఉత్పత్తిలో మహబూబాబాద్ అగ్రగామి

### ఐటి, పరిశ్రమ శాఖ మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా ఉన్న మహబుబాబాద్ తెలంగాణ రాష్ట్ర ఏర్పటు తరువాత అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతిని సాధిస్తుందని, కారం పొడి ఉత్పత్తిలో రాష్ట్రంలోనే మహబుబాబాద్ జిల్లా అగ్రగామిగా నిలిచిందని మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. సంవత్సరానికి 1.5లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉందన్నారు. రెండు మిర్చి ప్రాసెసింగ్ యూనిట్లకు కేంద్రంగా మహబుబాబాద్ తయారైందన్నారు. తెలంగాణ మొత్తంలో ఉత్పత్తి అయ్యే మిర్చి పంటను పరిశీ లిస్తే, ఒక మహబుబబాద్ జిల్లా నుంచే 25 శాతం ఉత్పత్తి అవుతుందన్నారు. ఇక్కడి నుంచి ఉత్పత్తి అవుతున్న నాణ్యమైన మిర్చికి ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందన్నారు. జిల్లాకు చెందిన మిరప రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో రెండు చిల్లీ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేశామని, ఇవి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. కురవి మండలంలో రూ.70కోట్లతో ప్లాంట్ లిపిడ్స్ పేరుతో, మరిపెడ మండలంలో విద్యా హెర్బ్స్ రూ.50కోట్లతో చిల్లి ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పింది. ఈ రెండు యూనిట్లు రోజుకు 150 మెట్రిక్ టన్నుల మిర్చిని ప్రాసెసింగ్ చేస్తున్నాయన్నారు. ఈ రెండు కంపెనీలు తమ కార్యకలాపాలను విస్తరించేందుకు సిద్దంగా ఉన్నాయన్నారు. ఈ యూనిట్ల ఏర్పాటుతో రైతులకు 10 నుంచి 20శాతం వరకు ఆదాయం పెరిగిందన్నారు. ఇప్పటి వరకు ప్లాంట్ లిపిడ్స్ రూ.100కోట్ల విలువైన సుమారు 5000 మెట్రిక్ టన్నుల మిర్చిని సేకరించిందన్నారు.

## దక్షిణాదిలో అధికారం కోసం వైరుధ్యాలు సృష్టిస్తోన్న సంఘ్ పరివార్

### విప్లవ రచయితల సంఘం సదస్సులో వక్తలు




**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 2 ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో సంఘ్ పరివార్ అధికారం కోసం ప్రజల మధ్య వైరుధ్యాలు సృష్టిస్తోందని వక్తలు పేర్కొన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విప్లవ రచయిత సంఘం ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ సభ, సదస్సు జరిగింది. విరసం పతా కాన్ని అధ్యక్షుడు అరసవిల్లి కృష్ణ ఆవిష్కరించారు. ఇటీవల మరణించిన మావో యిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు కటకం సుదర్శన్ సోదరులు అమరుల స్తూపాన్ని ఆవిష్కరించి సదస్సును ప్రారంభించారు. అరసవిల్లి కృష్ణ మాట్లాడుతూ విప్లవ రచయితల సంఘం ఆవిర్భవించిన నాటినుంచి దాదాపు 53 యేళ్లుగా సంఘ్ పరివార్ ఫాసీజాన్ని వ్యతిరేకిస్తోందని, దళిత మైనారిటీ సామ్యవాద శక్తుల పట్ల అది అనుసరిస్తున్న అణిచివేత విధానాల గురించి విరసం ప్రజలను చైతన్య పరు స్తుందన్నారు. 'భారతదేశ చరిత్రలో ఫాసీజం' అంశంపై ప్రముఖ పాత్రికేయుడు కల్లూరి భాస్కరం మాట్లాడుతూ ఈ దేశంలో వందేళ్లకు ముందునుంచే సంఘ్ పరివార్ వేళ్లానుకుందని, దాని విధ్వంసకరపూరిత అణచివేత విధానాలను అమలుపరుస్తుందన్నారు. గుజరాత్‌లో మారణహోమంతో అప్రతిష్టపాలైన మోడీ కార్పొరేట్ శక్తుల అండతో అధికారంలోకి వచ్చారన్నారు. హిందూ రాష్ట్ర స్థాపన దిశగా పరివార్ ఫాసీజం అనే అంశానికి సిఎస్ఆర్ ప్రసాద్ అధ్యక్షత వహించగా మురళీధరన్ ప్రసంగించారు. ఈ దేశంలో ఫాసిస్టు పాలన ప్రారంభం కాలేదని, అయితే దాని ప్రమాదం పొంచి ఉన్నదన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, ప్రముఖ రచయిత, కవి సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, శివరాత్రి సుధాకర్, విరసం కార్యదర్శి రవేర తదితరులు పాల్గొన్నారు.

## భగన్నామ స్మరణతోనే సమాజ సేవ

● ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (మన్సూరాబాద్), జులై 2, ప్రభాతవార్త:** భగవంతుని మీద ప్రేమ, పండుగల గొప్పతనాన్ని నేటి యువతకు నేర్పించాల్సిన భాద్యత కుటుంబ పెద్దలపై ఉందని, అందుకనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ డాక్టర్ కే. వి. రమణాచారి సూచించారు. శ్రీ వైష్ణవ సేవా సంఘం, సత్సంప్రాధాయ పరిరక్షణ సభ ట్రస్ట్, ఉభయ వేదాంత పండిత పరిషత్‌ల సంయుక్త ఆధ్వర్యములో ఎల్‌బినగర్‌లో ఆదివారం ముగింపు ఉభయ వేదాంత పండిత సభలు శ్రీ వైష్ణవ సేవా సదనంలో జరిగాయి. ఈ సభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వైష్ణవ కుటుంబంలో ఉన్నత విద్య నభ్యసించుటకు ఈఎస్‌విఎస్ ట్రస్ట్ ఎంతో దోహద పడుతుందని అన్నారు. అదే విధంగా ప్రపంచ దేశాలకు నేటి యువత ఎక్కువగా వెళ్తున్నారని, వారికి మన సంస్కృతి, సాంప్రదాయలను నేర్పించాలని కోరారు. భగవత్ స్మరణతో సమాజ సేవా సాధ్యమవుతుందన్నారు. త్వరలో వైష్ణవ సంఘం వారి రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని అందుకు తన సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా పలువురి పండితులను వారు శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా కెవి రమణాచారికి నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమములో ఆచార్య వేణు, బద్రీనాథ్, స్వామినాథ్ చార్యులు, లక్ష్మణమూర్తి, శ్రీ వైష్ణవ సేవ సంఘం అధ్యక్షుడు ఎస్‌టిచారి, ప్రధాన కార్యదర్శి మోహన్, యాదగిరిచార్యులు, ఇంఛార్జి భాష్యం యదు మోహన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ సలహాదారు కెవి రమణాచారిని సన్మానిస్తున్న నిర్వాహకులు

## ఒకే గొడుగు కిందికి పవర్ ఎక్స్చేంజీలు

### సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీకి కేంద్రం ఆదేశాలు

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** దేశంలోని పవర్ ఎక్స్చేంజీలను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ (సిఇఆర్‌సి)కి కేంద్రం సూచించింది. దేశంలోని అన్ని ప్రాంతాలు ఇప్పటికే కలిసి ఉన్నాయని, ఇప్పటికే ఒకే మార్కెట్, ఒకే ధర ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో పవర్ ఎక్స్చేంజీలను కూడా కలపాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ఏర్పాట్లు చేయాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ పేర్కొంది. దేశంలోని బహుళ పవర్ ఎక్స్చేంజీలను కలిపే ప్రక్రియను ప్రారంభించాలని తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఇది ట్రేడింగ్ ప్లాట్ ఫారమ్‌ల వద్ద విద్యుత్ ధర ఆవిష్కరణలో ఏకరూపతను నిర్ధారించడానికి ప్రయత్నించే విధానానికి అవకాశం ఏర్పడుతుంది. ప్రభుత్వం దేశంలో మూడు పవర్ ఎక్స్చేంజీలు ఉన్నాయి. వీటిలో ఇండియన్ ఎలక్ట్రిసిటీ ఎక్స్చేంజ్ (ఇఎక్స్), పవర్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా (పిఎక్స్ఐఎల్), హిందుస్తాన్ పవర్ ఎక్స్చేంజ్ (హెచ్‌పిఎక్స్) ఉన్నాయి. ప్రస్తుతం ప్రతీ ఎక్స్చేంజీలో రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలైన కొనుగోలుదారులు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలైన (జెన్‌కో) విక్రేతలు కరెంటుకు సంబంధించిన లావాదేవీలను నిర్వహిస్తున్నాయి. అంతేకాకుండా వేటికవే వివిధ రేట్లకు విద్యుత్‌ను విక్రయిస్తున్నాయి. కొన్ని ఎక్కువ, మరికొన్ని తక్కువ ఇలా ఒక రేటు లేకుండా విద్యుత్ విక్రయాలు చేస్తున్నాయి. ఈ పవర్ ఎక్స్చేంజీలన్నింటినీ ఒకే చోటకు చేర్చడం ద్వారా విద్యుత్ ధరలు ఒకే రీతిన ఉంటాయని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు.

## కొనసాగుతున్న కామన్ పిజి ప్రవేశ పరీక్షలు

### ఆదివారం జరిగిన పరీక్షలకు 89 శాతం హాజరు

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సాంప్రదాయక డిగ్రీ, పీజీ కోర్సులను అందిస్తున్న 7 యూనివర్సిటీల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీఎంట్రన్స్ టెస్ట్-2023 పరీక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం జరిగిన పరీక్షకు 21,241 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 18,945 మంది హాజరైనట్టు సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం జరిగిన పరీక్షలకు 89.19 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 7 యూనివర్సిటీల్లో 45 సబ్జెక్టుల్లోని పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సీపీజీఈటీ-2023ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఎంట్రన్స్ పరీక్షలు జూన్ 30 నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. పరీక్షలు ఈనెల 10 వరకు కొనసాగనున్నాయి. ఎంట్రన్స్ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తుంది. ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, పాలమూరు, శాతవాహన, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలోని పీజీలోని 45 సబ్జెక్టులకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నారు.

## మహబూబాబాద్ జిల్లా సమగ్ర స్వరూప గ్రంథావిష్కరణ

**ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్:** తెలంగాణ 33 జిల్లాల చరిత్ర సంస్కృతి, భాషాసాహిత్యాలు, పురావస్తు కట్టడాలు, జిల్లా ప్రముఖులు తదితర రంగాలకు సంబంధించి తెలంగాణ సారస్వత పరిషత్తు వెలువరుస్తున్న గ్రంథాల పరంపరలో రూపొందించిన మహబూబాబాద్ జిల్లా సమగ్ర స్వరూప గ్రంథావిష్కరణ ఆదివారం నూతన కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ గ్రంథాన్ని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, జిల్లా కలెక్టర్ శశాంక అవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అస్థిత్వం, చరిత్ర, సంస్కృతి, సాహిత్యవైభవాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ముఖ్యంగా ఈ తరానికి తెలియచెయ్యాల్సిన అవశ్యకత ఉందన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలకు వివిధ అంశాలపైన పుస్తక పఠనం అలవాటు చెయ్యాలని, మనదైన సాహిత్యం, సమాజం నైతిక విలువలు, మానవ సంబంధాలపై బాల్యంలోనే అవగహన కలిగించాలని ఆయన సూచించారు. మహబూబాబాద్ జిల్లా ప్రాచీన, ఆధునిక సాంస్కృతిక చారిత్రక వారసత్వ సంపదను 56 వ్యాసాల రూపంలో నిక్షిప్తం చేసిన తెలంగాణ సారస్వత పరిషత్తు వారి కృషి అభినందనీయమని అన్నారు. ప్రతి పాఠశాలలో, కళాశాలలో విద్యార్థులకు ఈ గ్రంథాలను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం తరపున కొనుగోలుచేసి అందజేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.



మద్దినేని గుట్టయ్యను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు, కలెక్టర్ శశాంక

శాసనమండలి సభ్యుడు రవీందర్‌రావు మాట్లాడుతూ మహబూబాబాద్‌కు తెలంగాణలో విశిష్టస్థానం ఉందని, ఈ ప్రాంత ప్రత్యేకతను నిలబెట్టుకునేందుకు ముఖ్యమంత్రి స్థాయిలో ప్రయత్నించి జిల్లాను సాధించుకున్నామని తెలిపారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య అధ్యక్షోపన్యాసం చేస్తూ పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా విభజించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు స్ఫూర్తితో సురవరం ప్రతాపరెడ్డి రచించిన ఆంధ్రుల సాంఘిక చరిత్ర ప్రేరణతో తాము జిల్లా సమగ్ర స్వరూప గ్రం థాలను తీసుకొస్తున్నామని, ఇప్పటివరకు 12 జిల్లాల గ్రంథాలు పూర్తి అయ్యాయని వివరించారు. ఇంకా సభలో జిల్లా విద్యాశాఖ అధికారి పి రామారావు, సహకార శాఖ అధికారి సయ్యద్ ఖుర్షీద్, కోర్ కమిటీ కన్వీనర్ డాక్టర్ మద్దెర్ల రమేష్, సభ్యులు గుండెల రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తకంలో వ్యాసాలు రాసిన 41 మందిని ఘనంగా సన్మానించారు.

## ఈతకొలనులో మునిగి హెచ్‌పిసిఎల్ ఉద్యోగి మృతి

**ఘట్‌కేసర్, జులై 2, ప్రభాతవార్త:** ఈతకొలనులో మునిగి హెచ్‌పిసిఎల్ ఉద్యోగి మృతిచెందిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..కుశాయిగూడ సైనిక్‌పురి ఆఫీసర్స్ కాలనీకి చెందిన పుడత రవి (58) ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని పోచిరెడ్డి వ్యవసాయక్షేత్రంలోని ఈతకొలనులో మునిగి చనిపోయాడు. మృతుని పుట్టినరోజు శనివారం కాగా తోటి సహచర ఉద్యోగులతో కలిసి ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు కొండాపూర్ శివారులోని హెచ్‌ఎండిఏ వెంచర్ లేఔట్ వెనుక ఉన్న ఇంటి వద్దకు చేరుకొని ధావత్ (మద్యం పార్టీ) చేసుకున్నారు. భోజనాలు చేసిన అనంతరం సమీపంలోని పోచిరెడ్డి వ్యవసాయక్షేత్రం దగ్గర ఉన్న స్విమ్మింగ్‌పూల్‌లో ఈత కొట్టడానికి దిగారు. రవి నీటిలోకి దిగి మునిగిపోయి అపస్మారకస్థితిలోకి వెళ్లగా తోటి ఉద్యోగులు నీటి నుంచి బయటకు తీసి సీపీఆర్ చేసి అతన్ని బ్రతికించడానికి ప్రయత్నించిన అనంతరం ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రికి తరలించగా వైద్యులు ప్రయత్నించి అప్పటికే మృతిచెందాడని నిర్ధారించారు. రవికి ఈత వచ్చినప్పటికి మద్యం మత్తులో నీటిలో మునగడంతోనే ఊపిరాడక మృతిచెందినట్లు తెలుస్తోంది. మృతుడు రవి అంకుశాపూర్‌లోని హెచ్‌పీసీఎల్‌లో ఉద్యోగం చేస్తుండేవాడని ఈమేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు.

# ‘ఉస్తాద్ భగత్‌సింగ్’ రెండో షెడ్యూల్‌కు సన్నాహాలు

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్, బ్లాక్‌బస్టర్ దర్శకుడు హారీష్ శంకర్ కలిసి గబ్బర్‌సింగ్ కంటే చాలా పెద్ద బ్లాక్ బస్టర్ అందించానికి పనిచేస్తున్నారు. డెడ్లీ కాంబినేషన్‌లోరూపొందుతున్న ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై వై.రవిశంకర్, నవీన్ యెర్నేని భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఈసినిమా సెకండ్‌షెడ్యూల్ త్వరలో హైదరాబాద్‌లో ప్రారంభంకానుంది.. ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయి , అతని టీం నెక్ట్స్ షెడ్యూల్ కోసం భారీ సెట్‌ను నిర్మించారు.అక్కడ పవన్‌కల్యాణన,



ఇతర తారాగణంపై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. రెండో షెడ్యూల్ ప్రారంభానికి ముందు మేకర్స్ కొన్ని వర్కింగ్ స్టిల్స్‌ను విడుదల చేశారు.. పవన్ కల్యాణ్ విభిన్నమైన గెటప్‌ల్లో కన్పిస్తున్నారు. ఖాకీ యూనిఫాంలో డాషింగ్‌గా కన్పిస్తుండగా, ఇతర స్టిల్స్‌లో తన స్వాగ్‌తో ఆకట్టుకున్నారాయన.. హారీష్ శంకర్, పవర్‌స్టార్‌తో సన్నివేశాలను చర్చిస్తున్నట్టు కన్పిస్తున్నారు. ఈచిత్రంలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది..అశుతోష్ రానా, నవాబ్‌షా, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్, గౌతమి,నర్రా శ్రీను, నాగమహేష్, టెంపర్ వంశీ సపోర్టింగ్ రోల్స్‌లో నటిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు..ఈప్రతిష్టాత్మక ప్రాజెక్టు సక్సెస్‌ఫుల్ రన్‌ను కొనసాగించటానికి సిద్ధంగా ఉంది..

# ‘బోయపాటి-రాపో’ గ్లింప్స్ రిలీజ్ డేట్


బ్లాక్‌బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్‌పోతినేని కాంబినేషన్‌లో రూపొందిన బోయపాటిరాపో’ చిత్రం సెప్టెంబర్ 15న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోది.. నిర్మాతలు ఇటీవల రామ్ పుట్టినరోజు సందర్భంగా టీజర్‌తో ప్రమోషన్లను ప్రారంభించారు.. టీజర్ మాస్ తుఫాన్ సృష్టించింది.. జూలై 3న గ్లింప్స



ద్వారా టైటిల్‌ను లాంచ్ చేయనున్నారు.. యాక్షన్‌తో కూడిన రగ్గడ్ అవతార్‌లో రామ్‌ను ప్రజెంట్ చేసి ఊర మాస్ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేశారు. పోస్టర్ సూచించినట్టుగా టైటిల్ గ్లింప్స్ తుఫాన్ క్రియేట్ చేసింది. మోస్ట్ హ్యాపెనింగ్ నటి శ్రీలీ రామ్ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. రామ్ పుట్టినరోజు సందర్భంగా విడుల చేసిన ఫస్ట్ థండర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు.. జీస్టూడియోస్, పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.

# జానీమాస్టర్ హీరోగా ‘రన్నర్’

ప్రముఖ కొరియోగ్రాఫర్ తెలుగుతోపాటు కన్నడ, తమిళ, హిందీ, భాషల్లో ఎన్నో బ్లాక్‌బస్టర్ సాంగ్స్‌కు నృత్యరీతులు సమకూర్చిన జానీమాస్టర్ హీరోగా రూపొందుతున్న సినిమా రన్నర్...అరవింద్2 చిత్ర ఇర్మాతలు విజయభాస్కర్, జి.ఫణింద్ర , ఎం.శ్రీహరి విజయ డమరుక ఆర్ట్స్ పతాకంపై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. విజయ్ చౌదరి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. జానీమాస్టర్ పుట్టినరోజు సందర్భంగా టైటిల్ వెల్లడించటంతోపాటు ఆయనఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. పోలీసు నేపథ్యంలో తండ్రీ కుమారుల మధ్య అనుబంధంతో సాగే కథతో సినిమా రూపొందిస్తున్నామని చిత్ర బృందం తెలిపింది. రన్నర్ ఫస్ట్‌లుక్ చూస్తే. ఖాకీ ప్యాంట్ వేసిన జానీమాస్టర్ షర్టలో వేరియేషన్ చూపించారు. ఒకవైపు ఖాకీ, మరోవైపు ఖద్దరు ఉంది.. ఎందుకు అలా డిజైన్ చేశారు? ఆయన ఎవరికి వమస్తే పెడుతున్నారు? అనేది సస్పెన్స్‌గా చూపించారు. దర్శకుడు విజయ్ చౌదరి మాట్లాడుతూ, మా హీరో, డ్యాన్సింగ్ స్టార్ జానీ మాస్టర్‌గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు అని తెలిపారు. ఆయనతో సినిమా చేస్తుండటం చాలా సంతోషంగా ఉందన్నారు. జానీగారి నటన, ఆయన క్యారెక్టరైజేషన్ కథలో తండ్రి కుమారుల మధ్య సెంటిమెంట్ సీన్స్ హైలెట్ అవుతాయి.. డిఫరెంట్ థ్రిల్లర్ సినిమా . మణిశర్మ మంచి సంగీతం అందిస్తున్నారని



అన్నారు. ఇతర నటీనటుల వివరాలను త్వరలో తెలియజేస్తామని అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, దర్శకుడు మంచి కథ రాశారని, స్క్రిప్టు వర్క్, ప్రీప్రొడక్షన్ పనులు చాలా కార్లిటీతో చేశారని అన్నారు.. హైదరాబాద్‌లో కొన్నాళ్ల క్రితం జరిగి వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్న చిత్రమన్నారు. ఈనెల 20 నుంచి రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

# ‘శకపురుషుడు’ ఎన్టీఆర్: విజయేంద్రప్రసాద్

తెలుగు జాతికి గుర్తింపు, గౌరవాన్ని తీసుకొచ్చిన మహనీయ నటుడు, నాయకుడు ఎన్టీ రామారావు అని, ఆయన తెలుగు జాతికి ఎప్పటికీ స్ఫూర్తినిస్తూనే ఉంటారని ఎన్టీఆర్ శకపురుషుడని ప్రముఖ రచయిత,రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్ అన్నారు. ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఎన్టీఆర్‌శాసన సభ ప్రసంగాలు, ఎన్టీఆర్ చారిత్రక ప్రసంగాలతోపాటు శకపు రుషుడు ప్రత్యేక సంచికపై సమాలోచనను ఎన్టీఆర్ సెంటినరీ కమిటీ ఆదివారంనిర్వహించింది.. ఈసభలో ముఖ్యఅతిథిగా విజయేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఎన్టీఆర్‌పై రూపొందించిన పుస్తకాలను క్రమం తప్పకుండా చదవాలని, ఎన్టీఆర్ నుంచి స్ఫూర్తి పొందాలని అన్నారు.. లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ, పేదల కోసంఎన్టీఆర్ కృషిచేశారని, సిఎంగా అలాంటి వారు ప్రపంచంలోనే గొప్ప అరుదుగా ఉంటారని అన్నారు. ఆయన ఏది అనుకుంటే అదిసాధించేదాకా నిద్రపోరని, 40 సంవత్సరాల క్రితమే ప్రతిపక్షాలను ఐక్యం చేసిన ఘనత ఎన్టీఆర్‌ది అని అన్నారు. ఈ గ్రంథలు ప్రజలందరికీ చేరాలని తాను కోరుకుంటున్నానని అన్నారు. డాక్టర్ పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ, ఎన్టీఆర్ తనకు దైవంతో సమానమని అన్నారు. ఆయనతో పనిచేసే అవకాశం అదృష్టం కలిగాయని అన్నారు. ఆయన శతాబ్ది సందర్భంగా కమిటీ వెలువరించిన మూడు గ్రంథాలల్లో శకపురుషుడు అత్యున్నతమైనది అని అన్నారు. అలాంటి



గ్రంథం ఈ తరం పాఠకులకు అందించినందుకు కమిటీని అభినందిస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో సుమన్, దర్శకుడు బి.గోపాల్, నందమూరి రామకృష్ణ, కమిటీ చైర్మన్ టిడి జనార్ధన్, కమిటీ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి,దొప్పలపూడి రామ్ మోహనరావు,డి.మధుసూనరాజు, మండవ సతీష్, శ్రీపతి సతీష, కాట్రగడ్డ ప్రసాద్,విక్రమ్ పూల తదితరులు ప్రసంగించారు. సభను సీనియర్ జర్నలిస్టు, కమిటీ సభ్యుడు భగీరధ ఘనంగా నిర్వహించారు.




# ‘అన్నపూర్ణ ఫొటోస్టూడియో’ ట్రైలర్


అన్నపూర్ణ ఫొటో స్టూడియో సినిమాకు మంచి హైప్ ఏర్పడిన సంగతి తెలిసిందే. పాటలు, టీజర్‌తో అందరలోనూ ఆసక్తిని పెంచేసింది.. ఈచిత్రాన్ని బిగ్‌బెన్ సినిమాస్ పతాకంపై యష్. రంగినేని నిర్మించారు.. చెందు ముద్దు దర్శకత్వం వహించారు.. చైతన్యరావ్, లావణ్య జంటగా నటించిన ఈచిత్రంలో మిహిరా, ఉత్తర, వైవా రాఘవ, లలిత్ ఆదిత్య ఇతర కీలకపాత్రలు పోషించారు. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. రౌడీహీరో విజయ్ దేవరకొండ ఈ మూవీ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు.. ట్రైలర్ అందరినీ ఆకుట్టకునేలా ఉంది.. కామెడీ, ప్రేమ, సస్పెన్స్, థ్రిల్లర్, క్రైమ్‌డ్రామా ..ఇలా అన్నీ ఉన్నాయి.. ఇక 80, 90ల నేపథ్యాన్ని ఎంచుకోవటంతో



ఒక్రెష్ ఫీలింగ్ వచ్చింది.. నాటి వాతావరణాన్ని చక్కగా క్రియేట్ చేశారు. ఇక పాటలు, నేపథ్య సంగీతం, కెమెరా వర్క్ అన్నీ బాగా కుదిరాయి.. ఈసందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడారు.. రంగమ్మ అనే పాట రెట్రో ఫీలింగ్‌ను ఇచ్చిందన్నారు. టీజర్ బాగా నచ్చిందన్నారు.. జూలై 21న ఈచిత్రం థియేటర్లలో వస్తోందని అన్నారు.. టీంకు ఆల్‌దిబెస్ట్ అన్నారు.. బిగ్‌బెన్ స్టూడియోస్ నా కెరీర్‌లో ఎంతో ఇంపార్టెంట్ అన్నారు.ఈ సంస్థ వల్లే పెళ్లిచూపులు సినిమా రిలీజ్ అయ్యిందన్నారు. కార్యక్రమంలో నిర్మాత యష్.రంగినేని, దర్శకుడు చెందు ముద్దు, చైతన్యరావ్, హీరోయిన్ లావణ్య తదితరులు మాట్లాడారు

# అలరించే ఇన్సిడియస్: ది రెడ్ డోర్..

ఇన్సిడియస్: ది రెడ్ డోర్ అనేది స్కాట్ టీమ్స్ స్క్రీన్‌ప్లే, లీ వాన్నెల్ కథ నుంచి పాట్రిక్ విల్సన్‌దర్శకతనం వహించిన రాబోయే అమెరికన్ సూపర్ నాచురల్ హారర్ చిత్రం.. ఇది ఇన్సిడియస్ అండ్ ఇన్సిడియస్ చాప్టర్2కి ప్రత్యక్ష సీక్వెల్.. ఇన్సిడియస్ ప్రసిద్ధి హారర్ ఫ్రాంచైజీకు 5వ భాగం ఈ సిని మా,. సోనీ పిక్చర్స్ ద్వారా ఇంగ్లీషు, తమిళం, తెలుగు, హిందీ భాషల్లో జూలై6న గురువారం విడుదల కానుంది.. ఇన్సిడియస్ చాప్టర్2కి



ముగింపు సంఘటనల తర్వాత అనగా పది సంవత్సరాల తర్వాత ప్రారంభం అవుతుంది..జోష్ లాంబెర్జ్ తన కొడుకు డాల్టన్‌ను ఒక ఇడిలిక్, ఐవీలీగ్ విశ్వవిద్యాలయంలో దింపటానికి తూర్పువైపునకు వెళ తాడు.. అయినప్పటికీ డాల్టన్ కళాశాల జేరటానికి ఒక పీడకలగా మారుతుంది.. అతని చేత గతంలోని పినిష్ చేయబడ్డ వారు (దెయ్యం లాంటి రాక్షసులు) అకస్మాత్తుగా వారిద్దరినీ వెంటా డటానికి తిరిగి వచ్చారు.. హాంటింగ్‌ను అంతం చేయటానికి రాక్షసులను ఒక్కసారిగా కంట్రోల్ తీసుకోవటానికి, లాంటెర్జ్ పీడకలని ఆపటానికి జోష్, డాల్టన్

# ‘రంగబలి’ బ్లాక్‌బస్టర్ అవుతుంది: హీరో నాగశౌర్య

యంగ్ డైనమిక్ హీరో నాగశౌరయ ,కొత్త దర్శకుడు పవన్ బాసంశెట్టి దర్శకత్వం వహిస్తున్న కంప్లీట్ ఎంటర్‌టైనర్ రంగబలితో వస్తున్నారు. ఎస్ఎల్‌వి సినిమాస్ పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో యుక్తి తరేజ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసినిమా టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. జూలై 7న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. హీరో నాగశౌర్య మాట్లాడుతూ, సుధాకర్‌గారు నేను ఎప్పటి నుంచో కలిసి సినిమా చేయాలని అనుకున్నామని, పవన్ చెప్పిన కథ మా ఇద్దరికీ నచ్చిం



దన్నారు..చేస్తే ఇలాంటి కథ చేయాలని అన్పించిందన్నారు. చాలా నమ్మకంగా చెబుతున్నా నని అన్నారు. బ్లాక్‌బస్టర్ అవుతుందన్నారు.. నాకు ఈసినిమా నుంచి బ్లాక్‌బస్టరే కావాలని అన్నారు.. చాలా మంచి సినిమాను ప్రేక్షకులకు, అభిమానులకు ఇవ్వబోతున్నామనే నమ్మకం ఉందన్నారు. యుక్తి చక్కగా నటించిందని తెలిపారు. ఇందులోఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుందన్నారు. పవన్ చాలా మంచి ఆల్బమ్ అందించారని అన్నారు.. దర్శకుడు పవన్ చాలా నిజాయితీగా బాధ్యతగా సినిమాను తీశారన్నారు. తను పెద్ద డైరెక్టర్ అవుతాడని అన్నారు. కార్యక్రమంలో సుమ, దర్శకుడు పవన్ బాసంశెట్టి, యుక్తి తరేజ, కిషోర్ తిరుమల, శ్రీకాంత్ ఓదెల మాట్లాడారు.

# ‘పెద్ద కాపు-1’ టీజర్ రిలీజ్

సెన్సిబుల్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల మొదట్లో సాఫ్ట్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లు చేశారు. ‘నారప్ప’లో అద్భు తమైన టేకింగ్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు.. ఇపుడు సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ ‘అఖండ’ను అందించిన ద్వారకా క్రియేషన్స్ మిర్యాల రవీందర్‌రెడ్డితో కలిసి చేస్తున్న ‘పెద్ద కాపు-1’ కోసం గేర్ మార్చారు.. ఈ న్యూఏజ్ పొలిటికల్ డ్రామాలో విరాట్ కర్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఇంతకుముందు ఫస్ట్ లుక్‌ను విడుదలచేసిన మేకర్స్ ఆదివారం టీజర్‌ను విడు దల చేశారు.. తన గత సినిమాలకు భిన్నంగా ఇంటెన్స్, పొలిటికల్ ఎలిమెంట్స్‌తో ఆశ్చర్య పరిచారు శ్రీకాంత్ అడ్డాల.. ఆంధ్రుల ఆత్మగౌవరం గురించి ఎన్టీఆర్ చేసినప్రముఖ రాజకీయ ప్రసంగంతో టీజర్‌స్టార్ట్ అవుతుంది. ఇద్దరు శక్తివంతమైన వ్యక్తుల ఆధిపత్యం ఉన్న గ్రామంలో ఒక సాధారణ వ్యక్తి పాలనను చేపట్టటం అనేది కథాంశం.. ఈ ఇద్దర ఇమధ్య చావు తప్ప, గ్రామస్థుల కు వేరే మార్గం లేదు.. అణచివేత, ఘర్షణల నేపథ్యంలో సాగే సినిమా ఇది.. శ్రీకాంత్ అడ్డాల కథ, కథనంలో తన బ్రిలియన్స్ చూపించారు. విరాట్ కర్ణ అనుభవం ఉన్న నటుడిగా తన పాత్రలో ఎంతో సహజంగా కన్పించారు. డైలాగులు ఆలోచింప జేసేలా ఉన్నాయి. మిక్కీజె. మేయర్ సంగీతం అందించారు. మిర్యాల సత్యనారాయణరెడ్డి సమర్పి స్తున్నారు.. ఆగస్టు 18న ఈచిత్రాన్ని



# దర్శకుడు అశోక్‌తేజ మరో భారీ యాక్షన్ థ్రిల్లర్

దర్శకుడు అశోక్ తేజ తెరకెక్కించిన ‘ఓదెల రైల్వేస్టేషన్’ ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే..‘ఆహా’లో విడుదలైన ఈచిత్రం ట్రెండింగ్‌లో నిలిచింది.. గ్రామీణ నేపథ్యంలో మర్డర్ మిస్టరీ క్రైమ్‌థ్రిల్లర్‌గా ప్రేక్షకులను ఆద్యంతం అలరించిన ఈ దర్శకుడు అశోక్‌తేజ ఇపుడు యాక్షన్ థ్రిల్లర్‌కు శ్రీకారం చుట్టారు.. కేథరిన్ థ్రెస్సా హీరోయిన్‌గా, సందీప్ మాధవ్ హీరోగా నటిస్తున్నారు.. కేసీఆర్ ఫిల్మ్ , శ్రీ మహావిష్ణు మూవీస్ బ్యానర్లపై ప్రొడక్షన్ నెంబర్1గా ఈచిత్రం





రూపొందనుంది.. దావులూరి జగదీష్, పల్లి కేశవరావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై చివరి వారంలో పూజా కార్యక్రామాలతో ఈచిత్రం ప్రారంభం కానుంది.. ఓదెల రైల్వేస్టేషన్ చిత్రాన్ని చివరి వరకూ సస్పెన్స్ రివీల్ చేయకుండా ఎంతో గ్రిప్పింగ్‌గా రూపొందించిన అశోక్‌తేజ యాక్షన్ థ్రిల్లర్‌ను అంతకుమించి అద్భుతంగా రూపొందిస్తారని నిర్మాతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.. త్వరలోనే ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

# కుంకుడు కాయలు మేలు

ఒకప్పుడు తలస్నానం చేయడానికి కుంకుడుకాయల్ని మాత్రమే వాడేవాళ్లం. సౌకర్యం పేరుతో వాటి స్థానంలోకి ఇప్పుడు షాంపూలను తెచ్చుకున్నాం. కానీ, కుంకుళ్ల ప్రత్యేకత తెలిస్తే.. తిరిగి వాటిని వాడటం ఖాయం. అవేంటంటారా?

❖ కుంకుడు కాయల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాల వల్ల చుండ్రు సమస్య తగ్గుతుంది. జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా ఎదుగుతుంది. కుంకుడు రసంలో కాస్త మెంతిపిండి కూడా నానబెట్టి తలస్నానం చేస్తే.. కురులు పట్టుకుచ్చుల్లా మారతాయి.



❖ చుండ్రు చాలామందిని ఇబ్బంది పెట్టే సమస్య.. దీనికి కుంకుడు కాయలు చక్కటి ఔషధం ఈ రసంలో మందార ఆకులను నూరి కలిపి రుద్దాలి. ఇలా కనీసం రెండు మూడు రోజులకోసారైనా చేస్తుంటే సమస్య దూరమవుతుంది. మాడు ఆరోగ్యంగా మారి రాలిన జుట్టు తిరిగి వస్తుంది.

❖ కుంకుడుకాయలకు యాంటీ అలర్జీ, యాంటీ బ్యాక్టీరియా లక్షణాలు ఎక్కువ అందుకే దీన్ని చర్మానికి క్లెన్సర్‌గానూ వాడుతుంటారు. ఫలితంగా మొటిమలూ, వాటి తాలూకు మచ్చలూ దూరమవుతాయి. ఇందుకోసం కుంకుడు రసంలో ముంచిన దూదితో ముఖాన్ని శుభ్రం చేస్తే చాలు. రోజూ ఇలా చేస్తుంటే క్రమంగా సమస్య దూరమవుతుంది. ❑

# వందే.. గురు పరంపరాం


నేడు గురు పూర్ణిమ



**గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుదేవో మహేశ్వరః**
**గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః**
**సదాశివ సమారంభాం శంకరాచార్య మాధ్యమాం**
**అస్మదాచార్య పర్యంతాం వందే గురుపరంపరాం !!**

**తల్లిజన్మ నిచ్చి చల్లగా పెంచును**
**తండ్రి వెంట నిలచి దన్ను నిచ్చు**
**గురువు విద్యనేర్పి గుణములు గరపును**
**ప్రకృతి పలుకునిచ్చు ప్రజ్ఞ మనకు !!**

మానవ జీవిత చరితార్థానికి, భగవదర్శనానికి బాటలు వేసేవారు గురువులు. గురుపూర్ణిమ, ఆషాడ పూర్ణిమ, వ్యాసపూర్ణిమ ఏదైనా పవిత్రమైనదే. ఈ రోజు వ్యాసభగవానుని జన్మదినము. అష్టాదశ పురణాములను మనకు అందించిన మహనీయుని జన్మదిన కారణంగా గురుస్థానములో ఆ వ్యాసభగవానుని స్మరిస్తూ చేసుకునే పవిత్రమైన రోజు. ఆషాడ పూర్ణిమను గురుపూజతో ఉత్సవం చేయటం మన భారతీయ సంస్కృతిలో భాగమైనది. గురువుని త్రిమూర్తి స్వరూపంగా భావిస్తాము. మానవ చరిత్రలోనే అపూర్వమైన ఆధ్యాత్మిక పర్వదినంగా నిలచినది వ్యాస జన్మతిథి. ముందుగా ఈ తిథికి సంబంధించిన ఒక చక్కని కథను తెలుసుకుందాము.



ఒక శిష్యుడు తన గురువుగారిని వెదుకుతూ చివరికి ఆయన ను కలుసుకుంటాడు. కొంత కాలం తరువాత శిష్యుడు సెలవు తీసుకుంటూ తిరిగి ఎప్పుడు దర్శనమిస్తారు అని గురువుగారిని అడుగుతాడు. అప్పుడు గురువుగారు యిలా చెబుతారు.


**శృణు విప్ర తపేచ్ఛా చేత్ దర్శనార్థం తదా త్వయా**
**పూజనీయో విశేషేణ, కథంవాచయితా స్వయం !**

బ్రాహ్మణోత్తమా! నీవు నన్ను దర్శించాలని కుతూహలంగా ఉన్నావు గనుక విను. ఎవరైనా పురాణగాథలను, వేదగాథలను వ్యాఖ్యానం చేస్తూ వాటి రహస్యాలను ఉపదేశిస్తుంటారో వారే నా నిజ స్వరూపం అని తెలుసుకుని, అతనిని సాక్షాత్తు వ్యాసమూర్తిగా భావించిపూజంప వలసినది. నేను ఎల్లప్పుడూ ఇటువంటి పౌరాణికులందరిలోనూ ఉంటాను అని అంటారు. అందువలన పౌరాణికులు, కథకులు, బోధకులు గురువులుగా పిలవడ˘తారు. పురాణాలలో నిగాఢంగా నిహితం చేయబడిన విషయాలను మానవజాతి జ్ఞానం సంపాదించాలంటే వ్యాస మహర్షి అనుగ్రహం అవసరము. అందుచేత మనం వ్యాస పూర్ణిమ నాడు పౌరాణికులను, మన గురువులను ధూపదీప నైవేద్యాలతో పూజించి తగిన విధంగా సత్కరించాలి. గురువులకు గురువుగా ఖ్యాతి గడించిన మహనీయుడు వ్యాసమహర్షి. అందువలన తెలుసుకోవటానికి ముఖ్యమైన ఆలంబనగా గురువును భావిస్తారు. తమ జీవితాలకు సరైన మార్గ నిర్దేశనం చేయటానికి కావలసిన సాధన సంపత్తి గురువు ద్వారా లభిస్తుందని అందరి విశ్వాసం. గురువులుగా ప్రసిద్ధి గాంచిన, ఆదిశంకరులు, దత్తాత్రేయుడు, శ్రీషిరిడీ సాయినాథుడు మొదలైనవారిని ఈ రోజు కొలుస్తారు.



ఈ గురుపూర్ణిమ ఉత్సవాన్ని శ్రీ ఆదిశంకరులే ప్రారంభించారని కూడా చెబుతారు. ఆజ్ఞనమనే చీకటిని తొలగించి, జ్ఞానమనే జ్యోతిని వెలిగించేవారు గురువు. మనం జన్మించిన తరువాత మన కన్న తల్లిదండ్రులు ప్రథమ గురువులు కాగా, మిగిలిన జీవితం మొత్తం మార్గనిర్దేశనం చేసేవారు గురువు. గురుపూర్ణిమనాడు ఉదయమే మేల్కాంచి, శుచియై తమ ఇంటిలోని పూజామందిరాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇంటి ముఖద్వారానికి చక్కటి మామిడి తోరణాలను అలంకరించాలి. ఒక కొత్త వస్త్రాన్ని పరచి అందులో బియ్యంపోసి, మధ్యలో తమలపాకునుంచి, వాటి మధ్యలో గురు ప్రతిమనుంచాలి. ఉత్తరం వైపుగా కంచు దీపం వెలిగించి, తులసిమాల ధరించి పూజ నిర్వహించాలి. ఆషోడశోపదారములతో పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదములను స్వీకరించాలి. ఈ విధంగా నిర్వహించటం వలన సకల ఈతి బాధలు తొలగిపోతాయని నమ్మకం.

ఈ రోజు దేవాలయాలలో కూడా విశేషపూజలు నిర్వహిస్తారు. ఉదయం పాలాభి షేకాలు, అర్చనలు నిర్వహిస్తారు. రోజంతా గురు ప్రార్థనలు చేస్తారు. సాయంకాలం చక్కటి ఆధ్యాత్మిక ప్రసంగాలు ఏర్పాటు చేస్తారు. భక్తులందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొని ఆనంద పరవశులౌతారు. శ్రీ గురుచరిత్ర. సాయిచరిత్ర వంటిపుస్తకాలను, ఉడకబెట్టిన శెనగలను అందరికీ పంచిపెడ తారు. పూర్వకాలంలో గురుకులాలుండేవి. శిష్యులందరూ ఈ రోజు అమితమైన భక్తిశ్రద్ధలతో గురువును పూజించి వారి ఆశీర్వాదాన్ని స్వీకరించేవారు. గురువులు కూడా శిష్యులను తమ కన్న పిల్లలవలె చూసుకునేవారు. అందుకే ఆనాటి గురు శిష్య పరంపర, సంబంధ బాంధవ్యాలు అవిచ్ఛిన్నంగా కొనసాగేవి. కాని నేటి తరంలో అటువంటి స్థితిగతులు కానరావటం లేదు. సాక్షాత్తు



దేవదేవుడైనశ్రీరాముడు విశ్వామిత్రుని వద్ద విద్యను అభ్యసిస్తారు. శ్రీకృష్ణు డు కూడా తన చిన్న తనంలో గురు ఆశ్రమంలో విద్యనభ్యసించి, గురువుకు గురుదక్షిణ చెల్లిస్తాడు. ఆయనకు ఆసాధ్యమైనది ఏదీ లేకపోయినప్పటికీ, సర్వం ఆయన సృష్టి అయినప్పటికీ, ఆచారాలను పాటించాలని, అందరకూ మార్గనిర్దేశనం చేయటానికి ఆవిధంగా చేస్తాడు.

**కామధేనువు మరి కల్ప వృక్షము కూడా**
**గురువు మనసునందు కొలువుయుండు**
**గురువునకు సరియగు గురదేవులే సుమా**
**ప్రకృతి పలుకునిచ్చు ప్రజ్ఞమనకు !!**

సమస్త ప్రకృతిలో నిండి నిభిఢీకృతుడై జ్ఞానానందాన్ని, ప్రేమను పంచటానికి గురువు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు. ఆ మహత్తర జ్ఞానాన్ని అందుకోవటానికి శిష్యులకు చిత్తశుద్ధి అవసరం. మనిషిలో గుప్తంగా దాగియున్న జ్ఞానాన్ని, విశేష శక్తియుక్లును వెలికితీసి మార్గనిర్దేశనం కలిగించేవారు గురువు. 'గరువులేనివాడు బరువగు నేలకు'

**తల్లిదండ్రి గురువు ధరణిలో పూజ్యులు**
**మరువకున్న దైవ కరుణ కలుగు**
**మరచిపోవువారు పరమహీనులు సుమా**
**ప్రకృతి పలుకునిచ్చు ప్రజ్ఞ మనకు!!**

మనమందరమూ గురువుకు తగిన గౌరవమర్యాదలు కలిగిస్తూ, వారి అడుగుజాడలలో పయనిద్దాం. విశ్వమానవ సౌభ్రాతృత్వానికి బాటలు వేద్దాం. గురువులు కూడా సత్ప్రవర్తన కలిగి, ఉన్నత ఆశయాలతో, నిష్కల్మష ప్రేమనందిస్తూ శిష్యులద్వారా లోకోన్నతికి కృషి చేయాలి. అందరం కలిసి ఈ శుభదినాన ప్రతిన చేద్దాం, విశ్వమానవ శాంతికి బంగారు బాటలు వేద్దాం.

ఓం శ్రీ గురుభ్యోనమః

- దేవులపల్లి పద్మజ

# మామిడి తొక్కలతో సహజ ఎరువు

వేసవంతా మామిడిపళ్ల విందే. వాటితో జ్యూస్, ఆహార పదార్థాలు చేసుకుంటారని మనందరికీ తెలుసు. కానీ సహజ ఎరువునూ తయారు చేయొచ్చని తెలుసా? గార్డెనింగ్, చట్టితోటలు, మిద్దెసాగు చేసేవాళ్లకి ఇది ఉపయోగక రంగా ఉంటుంది. ఎలా చేయాలో చూసేద్దామా.




**ఎరువు:** ఒక గిన్నెలోకి తొక్కల్ని తీసుకోవాలి. అవి మునిగేవరకు నీళ్ల పోసి.. మామిడి తొక్కలకు సరిపడా టీ పొడిని కలపాలి. 15 నుంచి 20 నిమిషాలు తక్కువ సెగపై ఉడికించి రెండు మూడు రోజులు నిల్వ చేస్తే సరి. అవసరమైనప్పుడు కుండీలో మట్టిని వదులు చేసి ఈ కంపోస్టును వేస్తే మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతాయి.

**స్ప్రే:** మామిడి తొక్కలను ఎండబెట్టి పొడి చేయాలి. అరలీటర్ సీసాలో కాస్త ఇంగువ వేసి అది కరిగాక అరకప్పు మామిడి తొక్కల పొడిని వేయాలి. రెండు రోజులు నిల్వ ఉంచిన తర్వాత దాన్ని మొక్కలపై చల్లాలి. దీనివల్ల వర్షాకాలంలో వచ్చే చిరు దోమలు, కీటకాలను నివారించవచ్చు. ❑

## చెలి చిట్కా

వర్షాకాలంలోవచ్చే అనేక జబ్బులకు నీటి కాలుష్యమే కారణం. కనుక కాచిచల్లార్చిన నీళ్ల తాగడం చాలా మంచిది.



# జిడ్డు పోతుందిలా..

వంటింట్లో కొన్ని వస్తువులను ఎంత తోమినా జిడ్డు పేరుకుని వదలదు. దాన్ని వదిలించడా నికి ఖరీదైన ఉత్పత్తులే అక్కర్లేదని తెలుసా? ఇంట్లో దొరకే వాటితోనే సులభంగా వదలగొట్టేయొచ్చు. ఈ చిట్కాలు ప్రయత్నించేయండి.

◗ వంట చేసే క్రమంలో ఒక్కోసారి కుక్కర్లు, పాత్రలు మాడి అడుగు పట్టేస్తుంటాయి. ఇలాంటప్పుడు టబ్ నీళ్లల్లో కప్పు బ్లీచింగ్ పౌడర్ కలిపి.. అందులో అడుగంటిన పాత్రల్ని అరగంట సేపు నానపెట్టి స్క్రబ్బర్‌తో తోమితే సరి.

◗ కూరలు వండే సమయంలో వంట గట్టు మీద, గ్యాస స్టవ్ వెనక గోడ మీద నూనె చింది.. జిడ్డు పేరుకు పోతుంది. దీనిని వదిలించడం కాస్త కష్టమే. సోడాలో చెంచా వంటసోడా, కొద్దిగా వెనిగర్, నిమ్మరసం కలిపి ఈ మిశ్రమాన్ని స్ప్రే చేయాలి. అరగంట తర్వాత స్క్రబ్బర్‌తో రుద్దితే జిడ్డు సులువుగా వదిలిపోతుంది.

◗ మిక్సీ, గ్రైండర్లు కొద్ది రోజులకు జిడ్డు పడుతుంటాయి. నిమ్మచెక్కపై కాస్త వంట సోడా వేసి వీటిని రుద్ది, తర్వాత పొడి



# వేపతో మరింత అందం

మనకు ముఖం మీద ఒక మొటిమో, ముడతో వస్తే చాలా ఆందోళన కదా! వాటిని మాయం చేసేందుకు వేప బాగా పనిచేస్తుందని సౌందర్య నిపుణులు అంటున్నారు. మరి దీన్ని ఎలా ఉపయోగించుకోవాలో చూద్దాం.

**వేప /నిమ్మకాయ:** రెండు టీస్పూన్ల వేప పొడి, ఒక స్పూన్ నిమ్మరసం తీసుకోండి. వీటిని మెత్తగా చేసి మీ ముఖం, మెడ భాగాలల్లో రాయండి. 15 నిమిషాలు ఆగి చల్లటి నీటితో వలయాకారంలో రుద్దుతూ శుభ్రం చేసుకోండి. ఇలా చేస్తే ముఖం వెలిగిపోతుంది.



**వేప/కొబ్బరినూనె:** టేబుల్‌స్పూన్ వేప పేస్ట్‌ను తీసుకుని స్పూన్ కొబ్బరినూనె, చిటికెడు పసుపు వేసి కలపాలి. దీన్ని ముఖంపై అప్లై చేసుకొని అరగంట. ఆరనిచ్చి నీటితో కడిగేస్తే సరి. ఇలా వారంలో ఒక్కసారైనా చేస్తే ఫలితం ఉంటుంది.

**వేప/పెరుగు :** స్పూన్ వేప పేస్ట్‌లో టేబుల్ స్పూన్ పెరుగు, చెంచా పసుపు వేసి బగా మెత్తగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మోముపై పూయంగి. 15 నిమిషాల ఉంచి కడిగేయండి. ఇది చర్మాన్ని కాంతిమంతంగా ఉంచుతుంది. ❑

# అందుకే ఉప్ప తగ్గించాల్సిందే !

ఏ వంటకాల్లోనైనా సరే.. ఉప్పు, కారం సరిగ్గా ఉంటేనే దాని రుచి పెరుగుతుంది. మన జివ్వాకూ రుచిస్తుంది. అయితే కొంత మంది వీటి డోసు పెంచి వాడుతుంటారు. ఈ క్రమంలో ఉప్పు మితిమీరితే మాత్రం బిపి, హైపర్ టెన్షన్, మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. అందుకే ఉప్పును తగ్గించుకునేందుకు కొన్ని చిట్కాలను ప్రత్యామ్నాయం మార్గాలను పాటించమంటున్నారు నిపుణులు. మరి అవేంటో తెలుసుకుందాం..



• జామ పండు, పచ్చి మామిడి కాయ,మొక్కజొన్న, వంటి వాటిపై ఉప్పు చల్లుకొని తినడ చాలామందికి అలవాటు. అయితే ఇలాగే తినాలని ఇష్టపడే వారు ఉప్పుకు బదులుగా నిమ్మ పొడి (నిమ్మతొక్కలను ఎండబెట్టి చేసే పొడి), ఆమ్‌చూర్ పొడి (మామిడి కాయల్ని ఎండబెట్టి చేసే పొడి), వాము, మిరియాల పొడి, బరెగానో.. వంటివి ఉపయెగించుకోవచ్చు. తద్వారా ఉప్పును తగ్గించుకోవచ్చు.

• కూరలు వండుకునేటప్పుడు చాలామంది ముందే కారంతో పాటు ఉప్పు కూడా వేసేస్తుంటారు. కానీ కూర పూర్తిగా ఉడికిన తర్వాత దానిపై నుంచి కాస్త ఉప్పు చల్లినా రుచికి సరిగ్గా సరిపోతుందంటున్నారు నిపుణులు.

• సాస్‌లు, నిల్వ పచ్చళ్లు.. మొదలైన వాటిలో ఉప్పు మోతాదుకు మించి ఉంటుంది. ఇలాంటివి అధికంగా తీసుకుంటే ఆరోగ్యానికి హానికరం. కాబట్టి ఇలాంటి పదార్థాలు తీసుకోవడం బాగా తగ్గించాలి.

• పెరుగు, సలాడ్స్ పండ్లు, వంటి వాటిలో కూడా ఉప్పు చల్లుకొని తినడం కంటే నేరుగా తినడమే మంచిది. తద్వారా వాటిలోని అసలు రుచి జివ్వాకు అందుతుంది. అలాగే ఉప్పునూ తగ్గించుకున్నవాళ్ల మవుతాం.

• ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో నీటి స్థాయిలు పెరుగుతాయి. ఫలితంగా ముఖం, పొట్ట, ఇతర శరీర భాగాలు ఉబ్బినట్లుగా కనిపిస్తాయి. అందుకే ఉప్పు మోతాదు క్రమంగా తగ్గించుకోవాలి.

• చాలామందికి డైనింగ్ టేబుల్‌పై ఉప్పు, డబ్బా ఉంచడం అలవాటు. అలాగే కొంతమంది తినేటప్పుడు ఉప్పు డబ్బాను తమ వెంటే ఉంచుకుంటారు. ఇలా కూడా ఎక్కువ ఉప్పు తీసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ అలవాటును మానుకోవడం వల్ల ఉప్పు వినియోగాన్ని తగ్గించుకోవచ్చు.

ఒక వేళ ఇప్పటికే బిపి, హైపర్‌టెన్షన్, గుండె సంబంధిత సమస్యలు. ఉన్నట్లయితే రోజుకు ఎంత ఉప్పు తీసుకోవాలో వైద్యులను అడిగి తెలుసుకోండి. వారు మీ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి ఎంత మోతాదులో తీసుకోవచ్చో సూచిస్తారు. ❑

# చిట్టి తోటలు..

మొక్కల పెంపకం అందరికీ ఇష్టమే. అయితే, స్థలాభావం వల్ల చాలా మందికి కుదరక పోవచ్చు. ఇలాంటప్పుడు ఒకే జాతికి చెందిన మొక్కల్ని పెంచు కోవ దానికి ఈ సారి గార్డెన్ బెడ్స్ ప్రయత్నించండి. కార్డ్ బోర్డు, టైర్లు ఇటుకలు, రాళ్లు, ప్లాస్టిక్ వంటి వృథా వస్తువులతోనే వీటిని ఏర్పాటు చేసుకోవచ్చు. తోటలో పెరిగే మొక్కలకన్నా ఒకటి రెండు అడుగుల ఎత్తులో మొక్క ఉన్నట్లు ప్రత్యేకంగా కనిపించేలా చేస్తుందీ గార్డెన్ ఈ బెడ్‌ను ఇటుకలు, రాళ్ల లేదా పాత చెక్కలను పేర్చి



కావాల్సిన ఆకారంలో చక్కని ఫ్రేమ్‌గా ఈ బెడ్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు. ఇందులో సేంద్రియ ఎరువులు కలిపిన మట్టి నింపి ఆపై ఆకు కూరల విత్తనాలు వేసి పెంచాలి. రెండు వారాల్లోపే రకరకాల ఆకుకూర మొలకలు ఒక చోట చూడముచ్చటగా పెరుగుతాయి. తోటకూర, పుదీనా, కొత్తిమీరను ఇలా విడివిడిగా ఒక్కొక్క బెడ్‌లో పెంచితే కట్ చేయడానికి వీలుగా ఉంటుంది. బాల్కనీలోనూ పెద్దపెద్ద బ్యాగులు లేదా వృథా చెక్క బాక్సుల నిండా మట్టి నింపితే చాలు. గార్డెన్ బెడ్ సిద్ధమవుతుంది. వీటిలో ఆకుకూరలు లేదా హెర్బ్సును పెంచొచ్చు.

వర్ణ రంజితంగా.. తోటలో కాస్తంత చోటుంటే మనసుకు నచ్చిన రకరకాల పూలమొక్కలన్నీ ఒకేచోట పెంచుతాం. అలాకాకుండా ఇటుకలు, రాళ్లతో గార్డెన్ బెడ్‌ను తయారుచేసి అందులో గులాబీ రకాలన్నీ నాటాలి. దానికి కొంచెం పక్కగా మందార. చామంతి, బంతి వంటి మొక్కలకు విడివిడిగా బెడ్స్ సిద్ధం చేసుకోవచ్చు. ఇలా వివిధ జాతుల పూల మొక్కలు వరుసగా విరగబూస్తే ఎంత బాగుంటుందో కదా!

పాత ఫర్నిచర్‌లోనూ.. ఏళ్లనాటి టీపాయి మధ్య భాగంలో పాడైందని వదిలేస్తాం. పాత డెస్కులు వదులయ్యాయని మూల పడేస్తాం. ఈ వృథా వస్తువులను కాస్త సరిచేసి, ముదురు రంగు పెయింట్ వేసి ఆరనివ్వాలి. వాటిల్లో నచ్చిన పూల మొక్కల రకాలన్నీ నాటినా చాలు. వీటిని బాల్కనీలోనో వరండాలోనే పెడితే ఆ ప్రదేశానికే కళ వస్తుంది. ❑



# పాలకూర బరడా

**కావలసినవి :** పాలకూర-మూడు కప్పులు, ఉల్లిపాయలు-రెండు, పచ్చిమిర్చి-రెండు, కరివేపాకు- రెండు రెబ్బలు, అల్లంవెల్లుల్లి పేస్టు-ఒక టీస్పూన్, పసుపు-పావు టీస్పూన్, కారం- ఒక టీస్పూన్, ధనియాలపొడి-రెండు టీస్పూన్లు, గరంమసాలా-పావు టీస్పూన్, సెనగపిండి-పావు కప్పు, ఉప్పు-తగినంత, నూనె- సరిపడా.



**తయారీ విధానం:** పాలకూరను శుభ్రంగా కడిగి సన్నగా తరిగి పెట్టుకోవాలి. స్టవ్‌పై పాన్‌పెట్టి నూనె వేయాలి. నూనె వేడి అయ్యాక ఉల్లిపాయలు, పచ్చిమిర్చి వేసి దోరగా వేగించాలి. తరువాతపసుపు, అల్లం వెల్లుల్లి పేస్టు, కరివేపాకు వేసి కలపాలి.

ఇప్పుడు పాలకూర, తగినంత ఉప్పు, కారం వేసి కలియబెట్టాలి. పాలకూర మగ్గి నీరంతా పోయిన తరవాత సెనగపిండి, ధనియాల పొడి వేసి కలిపి మూతపెట్టి మరికాసేపు వేగనివ్వాలి. చివరగా గరంమసాలావేసి దింపాలి. **పాలకూరలో** క్యాలరీలు-23, కార్బోహైడ్రేట్లు-3.8గ్రా, ప్రోటీన్లు-3గ్రాగా, ఫైబర్-2.2గ్రా ఉంటాయి.❑




## డైమండ్ లీగ్‌లో మళ్లీ
# నీరజ్‌కు స్వర్ణం
### ప్రధాని మోడీ అభినందనలు

**లూసానె:** గాయంతో మూడు పోటీలకు దూరం అయిన బల్లెం వీరుడు నీరజ్‌చోప్రా మళ్లీ స్వర్ణం సాధించాడు. గాయంనుంచి కోలుకుని డైమండ్‌లీగ్ లూసానె అంచెపోటీల్లో దిగి స్వర్ణం సాధించాడు. డైమండ్‌లీగ్ దోహ అంచెపోటీల్లో పసిడితో ఈసీజన్‌ఘనంగా ప్రారంభించిన నీరజ్‌ను గాయం ఇబ్బంది పెట్టింది. తిరిగి ఫిట్‌నెస్ సాధించిన ఆతడు లూసానెలో 87.66 మీటర్ల దూరం ఈటెను విసిరి అగ్రస్థానంలో నిలిచాడు. తొలి నాలుగు ప్రయత్నాలు ముగిసేసరికి రెండోస్థానంలో కొనసాగిన నీరజ్ ఐదో ప్రయత్నంలో ఉత్తమ ప్రదర్శనతో విజేతగా నిలిచాడు. దోహ 88.67 మీటర్లతోపోలిస్తే ఇపుడు కఠినపరిస్థితుల్లో జావెలిన్‌ను కాస్త తక్కువ దూరమే విసిరాడు. తొలినాలుగుప్రయత్నాల్లో ఫౌల్‌చేసిననీరజ్ మధ్యలో వరుసగా3 83.52మీటర్లు,85.04 మీటర్లు విసిరాడు. చివరి ప్రయత్నంగా ఆరోసారి 84.15 మీటర్ల దూరం సాధించాడు. జర్మనీకి చెందిన జులియన్ వెబర్ 87.03 మీటర్లు, చెక్‌రిపబ్లిక్ జాకబ్ వాద్లెచ్ 86.13 మీటర్లు, వరుసగా రెండుమూడుస్థానాల్లో నిలిచారు. దీనితో 16 పాయింట్లతో నీరజ్ డైమండ్ లీగ్‌లో తన అగ్రస్థానం పటిష్టంచేసుకున్నాడు. దీనితో ఇక నీరజ్ వచ్చేనెల 19న ప్రారంభం అయ్యే ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లోనే పోటీపడుతున్నాడు. బుడాపెస్ట్‌లో జరిగే అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ ఎంతోప్రతిష్టాత్మకమైనదని నీరజ్ అన్నాడు. కాగా స్వర్ణం సాధించిన నీరజ్‌ను ప్రధానిమోడీ అభినందించారు. డైమండ్ లీగ్‌లో నీరజ్‌చోప్రా విజేతగా నిలవడం ఎంతో సంతోషం ఆతడికి అభినందనలు అని ట్వీట్‌చేసారు. నీరజ్ అంకితభావంతోనే ఇది సాధ్యం అయిందని ప్రధాని అన్నారు.

# ఒకే బౌలర్ 11 ఓవర్లు!
### న్యూజిలాండ్ వర్సెస్ శ్రీలంక ఉమన్ మ్యాచ్‌లో తప్పిదం

**గాల్లే(శ్రీలంక):** శ్రీలంకన్యూజిలాండ్ మహిళల జట్లమధ్య వన్డేసిరీస్ లో భాగంగారెండో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ నిర్ణీత ఏడు ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 329 పరుగుల భారీ స్కోరుచేసింది. కెప్టెన్ సోఫియా డివైన్ 138 అమీలియా కేర్ 108 సెంచరీలతో రాణించారు. భారత లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక మహిళల జట్టు 48.3 ఓవర్లలో 213 పరుగులకు ఆలౌట్ అయింది. అయితే ఈమ్యాచ్‌లో అంపైర్ల పొరపాటుతో న్యూజిలాండ్ బౌలర్ ఈడెన్ కార్సన్ తనకోటాకుమించి ఓ ఓవర్ ఎక్కువ బౌలింగ్‌చేసింద.ఇ సాధారణంగా వన్డే మ్యాచ్‌లో 50వరకూ ఓవర్లు ఉంటాయి. ఒక్కోబౌలర్ గరిష్టంగా 10ఓవర్లు వేసేవీలుంటుంది. అంపైర్లు గమనించకపోవడం కెప్టెన్‌కు గుర్తులేకపోవడంతో కార్సన్ 11 ఓవర్లు వేసింది. ఈమ్యాచ్‌లో 11 ఓవర్లు బౌలింగ్‌చేసిన కార్సన్ 41 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీసింది. గతంలో 55 ఓవర్లతో వన్డే మ్యాచ్‌లు ఉండేవి. ఇపుడు ఐదుగురు బౌలర్లు తలో 11 ఓవర్లు వేసేవారు. చివరిగా 1995లో55 ఓవర్ల వన్డేజరిగింది. ఆ తర్వాత వన్డేలను 50 ఓవర్లకు పరిమితంచేసారు. అప్పటినుంచి బౌలర్లు పది ఓవర్లకుమించి వేయకూడదన్న నిబంధన తెచ్చారు. ఇపుడు ఈపొరపాటుపై ఐసిసి నియంత్రణ మండలి దృష్టిసారిస్తుందోలేదో వేచిచూడాలి.

## సాఫ్‌లో ఫైనల్‌కు
# ఛెత్రీసేన



**సియోల్:** సాఫ్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ జట్టు చెలరేగి ఆడుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన ఈ టీమ్ మరోసారి ఫైనల్‌కు దూసుకెళ్లింది. లెబనాన్‌తో హోరాహోరీగా జరిగిన సెమీస్‌మ్యాచ్ డ్రాగా ముగిసింది. అదనపు సమయం ఆడించారు. ఈ టైమ్‌లో కూడా రెంటు జట్లు ఖాతా తెరవలేకపోయాయి. ఇక చివరిలో షూటౌట్ పెట్టగా భారత్ 4-2తో లెబనాన్‌ను ఓడించింది. నిర్ణీత సమయం, ఎక్స్‌ట్రా సమయంలో ఇరుజట్లు గోల్స్‌చేయడంలో విఫలం కావడంతోస్కోరు 0-0గా నిలిచింది. దీనితో షూటౌట్‌కు ఆడాల్సి వచ్చింది. పెనాల్టీ షూటౌట్‌లో భారత్‌తరపున సునీల్ ఛెత్రి, అన్వర్ ఆలీ, మహేష్‌సింగ్, ఉదాంత్‌సింగ్‌లు గోల్‌చేసారు. భారత్‌తరపున తొలిఛాన్స్‌ను గోల్‌గా మార్చిన సునీల్‌ఛెత్రి డగౌట్‌లో ఉత్సాహం తెచ్చాడు. ఇదే సమయంలో లెబనాన్‌వద్దకూడా ఇదేపరిస్థితి కనిపించింది. లెబనాన్ ఆటగాడు హసన్‌కొట్టిన తొలికిక్‌ను భారత గోల్‌కీపర్ అద్భుతంగా అడ్డుకున్నాడు. తర్వాత వలీద్‌షోర్, సాదిక్ గోల్స్ చేసారు. అయితే నాలుగో కిక్‌ను ఖలీల్ బాదర్ బయటకు కొట్టేశాడు. ఈ గోల్‌ముగిసిన వెంటనే టీమిండియా సంబరాల్లో మునిగిపోయింది టోర్నీలో భారత్ ఫైనల్‌కు చేరగడం ఇది 13వ సారి. ఆట ప్రారంభం అయిన పదినిమిషాలు భారత్‌ను లెబనాన్ వణికించింది. రెండోనిమిషంలో నదిర్‌కు ఛాన్స్ లభించినా షాట్ గురితప్పడంతో భారత్ ఊపిరితీసుకుంది. దీనితో ఛెత్రీసేన ఇక దాడులు పెంచింది. 16వ నిమిషంలో లెబనాన్‌గోల్‌పోస్టుపై దాడిచేసినా గోల్‌సాధించలేకపోయింది. 42వ నిమిషంలో లెబనాన్ కెప్టెన్ హసన్‌కొట్టిన కిక్‌ను భారత కీపర్ అడ్డుకున్నాడు. సెకండాఫ్‌లో రెండుజట్లు గోల్‌కోసం తీవ్రంగా పోరాడినా గోల్‌చేయలేకపోయాయి. ఎక్స్‌ట్రా టైమ్‌లో ఛెత్రికి రెండు ఛాన్స్‌లు వచ్చినా టార్గెట్ మిస్‌కావడంతో షూటౌట్ తప్పలేదు. ఇక మంగళవారం జరిగే టైటిల్‌ఫైట్‌లోకువైట్‌తో భారత్ పోటీపడుతుంది. మరో సెమీస్‌లో కువైట్ 1-0తో బంగ్లాదేశ్‌పై గెలిచింది. అదనపు సమయంలో అబ్దుల్లా అల్‌బ్లోషి లేటు గోల్‌తో కువైట్‌కు విజయంతెచ్చాడు.

## ఐసిసి వన్డే వరల్డ్‌కప్‌కు
# శ్రీలంక క్వాలిఫై

**హరారే:** ఐసిసి వన్డేప్రపంచకప్ 2023 క్వాలిఫయర్స్‌లో శ్రీలంక జైత్రయాత్రను కొనసాగిస్తోంది. టోర్నీలో భాగంగా ఆదివారం జింబాబ్వేతో జరిగిన సూపర్‌సిక్స్ మ్యాచ్‌లో 9వికెట్ల తేడాతో శ్రీలంక ఘనవిజయం సాధించింది. ఈ విజయంతో 8 పాయింట్లుసాధించిన శ్రీలంక మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఫైనల్‌కు అర్హతసాధించింది. తద్వారా



భారత్ వేదికగాజరిగే వన్డేప్రపంచకప్ 2023కు శ్రీలంక క్వాలిఫై అయింది. ఫైనల్‌కు చేరిన రెండు జట్లు ప్రధాన టోర్నీలో భాగం కానున్నాయి. ఇక మ్యాచ్ విషయానికి వస్తే తొలుత బ్యాటింగ్‌చేసిన జింబాబ్వే 32.2 ఓవర్లలో 165 పరుగులకు ఆలౌట్ అయింది. జింబాబ్వే బ్యాటర్లలో సీన్ విలియమ్స్ 57 బంతుల్లో 56 పరుగులుచేసాడు. ఆరుఫోర్లు, ఒకసిక్స్‌కూడా సాధించాడు. శ్రీలంక బౌలర్లలో మహీశ్ తీక్షణ నాలుగు వికెట్లతో రాణించాడు.మధుషంక మూడు, పతిరణ రెండు వికెట్లు తీసారు. అనంతరం 166 పరుగుల స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక 33.1 ఓవర్లలో కేవలం ఒక్క వికెట్‌నష్టంతోనే లక్ష్యంఛేదించింది. లంక బ్యాటర్లలో ఓపెనర్ నిస్సంక 101 అజేయశతకంతో చెలరేగాడు. ఆతడితోపాటు కరుణరత్నే 30 పరుగులతో రాణించాడు.



# రెండోటెస్టులోనూ ఆసీస్‌దే గెలుపు
### 43 పరుగుల తేడాతో ఇంగ్లీష్‌జట్టు ఓటమి

**లండన్:** యాషెస్‌సిరీస్‌లో రెండో టెస్టులో కూడా ఆస్ట్రేలియా జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా వరుసగా 416 పరుగులు, 279 పరుగులుచేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చి, ఇంగ్లండ్ జట్టు కేవలం 325 పరుగులు మరుసటిరోజు 327 పరుగులకే పరిమితం కావడంతోఆస్ట్రేలియా 43 పరుగుల తేడాతో విజయం సాధించింది. 317 పరుగుల లక్ష్యంతోచివరి ఇన్నింగ్స్‌ప్రారంభించిన ఇంగ్లండ్ నాలుగోరోజు ఆటముగిసేసమయానికి 4 వికెట్లనష్టానికి 114పరుగులేచేసింద.ఇ చివరిరోజు ఇంగ్లీష్‌జట్టు విజయానికి 257 పరుగులు అవసరం కాగా ఆసీస్ విజయానికి ఆరువికెట్ల దూరంలో ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 269 పరుగులుకు ఆలౌట్‌కాగా 371 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్‌ను ఆసీస్‌పేసర్లు స్టార్క్,కమిన్స్‌లు ఆరంభంలోనే దెబ్బతీసారు. ఇన్నింగ్స్ 3వ ఓవర్‌లోనే జాక్‌క్రాలీ, ఒలిపోప్‌లు పెవిలియన్‌కు చేరారు. బెన్ డకెట్, జోరూట్‌లను కమిన్స్ దెబ్బకొట్టాడు. ఒకే ఓవర్‌లో రూట్, హ్యారీబ్రూక్‌లను పెవిలియన్‌చేర్చాడు. జట్టుస్కోరు 113 పరుగులవద్దగ్రీన్ బౌలింగ్‌లో స్టార్క్‌కు క్యాచ్ ఇవ్వగా సరిగా అందుకోకపోవడంతో ఇంగ్లండ్ ఊపిరిపీల్చుకుంది.

# యాషెస్‌లో ఆసీస్ ఛీటింగ్!

**లండన్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న యాషెస్‌సిరీస్ రెండోటెస్టులో ఇంగ్లండ్ స్టార్ బెయిర్‌స్టో ఔట్ అయిన విధానం వివాదం అయింది. ఔట్‌చేసేందుకు ఆసీస్‌జట్టును ఫ్యాన్స్ అందరూ తిట్టిపోస్తున్నారు. ఇంగ్లండ్‌కెప్టెన్ బెన్‌స్టోక్స్ సెంచరీతో చేలరేగాడు. ఓపెనర్ బెన్‌డకెట్ మరోసారి సెంచరీ మిస్‌చేసుకున్నాడు. ఈ క్రమంలో బెయిర్‌స్టోపై ఫ్యాన్స్ ఆశలు పెట్టుకున్నారు. పది పరుగులకే బెయిర్‌స్టో ఫెయిల్ అయ్యాడు. కామెరూన్‌గ్రీన్‌వేసిన షార్ట్‌బాల్‌ను బెయిర్‌స్టో తప్పుకున్నాడు. బంతి కీపర్‌వైపు వెళ్లగానే క్రీజులోనుంచి ముందుకొచ్చాడు. సాధారణంగా బంతినివదిలిన తర్వాత క్రీజులో ఒకసారి బ్యాట్ ఉంచో లేదంటే అంపైర్‌కు సైగచేసో బ్యాటర్లు ముందుకు వస్తారు. బెయిర్‌స్టోకూడా అదేచేసాడు. అయితే ఆసీస్‌కీపర్ అలెక్స్ కేరీ ఒక ఛాన్స్‌గా తీసుకున్నాడు. బెయిర్‌స్టోక్రీజు వదలగానే తన చేతిలోని బంతిని వికెట్లమీదకు విసిరాడు. అది వికెట్లను కూల్చగానే స్టంపౌట్‌కోసం అప్పీల్‌చేసాడు. ఆతనితోపాటు ఆసీస్ టీమ్ అంతా అప్పీలుచేసింది. అంపైర్ దీన్ని పరిశీలించి బెయిర్‌స్టోను ఔట్‌గా ప్రకటించాడు. ఇంగ్లండ్ ఫ్యాన్స్ షాకైపోయారు. వదిలేసిన బంతితో రనౌట్‌చేయడం క్రీడాస్ఫూర్తికి విరుద్ధం అన్నారు. ఆసీస్‌టీమ్‌ను బూచేస్తూ తమ అసంతృప్తిని వ్యక్తంచేసారు. ఆసీస్ దిగ్గజం బ్రాడ్‌హాగ్‌కూడా అసహనం వ్యక్తంచేసారు. క్రీడాస్ఫూర్తిని చివరి హద్దువరకూ తోసేసారని వ్యంగ్యంగా కామెంట్‌చేసాడు. ఇలా బెయిర్‌స్టో ఔట్ కావడంతో ఇంగ్లండ్ దెబ్బతిన్నది. జట్టును గెలిపించేభారం మొత్తం కెప్టెన్ బెన్‌స్టోక్స్‌పైనే పడింది. ఈ క్రమంలోనే ఆసీస్ టీమ్ ఎప్పుడూ ఇలా చీటింగ్‌చేస్తూనే ఉంటుందని ఫ్యాన్స్ మండిపడుతున్నారు.

# స్వదేశీ కరెన్సీ పేమెంట్‌తో డాలర్ ఆధిపత్యానికి చెక్

**వాషింగ్టన్, జులై 2:** అనేక దశాబ్దాలుగా అమెరికా తన పెత్తనాన్ని ప్రపంచ దేశాలపై కొనసాగించడానికి ఒక కీలక కారణం డాలర్. దీనిని బైపాస్ చేయడానికి గతంలో కొన్ని దేశాలు చేసిన ప్రయత్నాలను యుఎస్ నిలువరించగలిగింది. ప్రపంచ పెద్దన్నగా ఉండడానికి మారిక కరెన్సీగా



ఉన్న అమెరికన్ డాలర్‌ది అగ్రపాత్రనే చెప్పుకోవాలి. అయితే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డి-డాలరైజేషన్ ధోరణి అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని సవాలు చేస్తోంది. ఇది వాషింగ్టన్ స్వయంగా సృష్టించిన పరిస్థితని చెప్పవచ్చు. భారత్ కూడా డాలర్ పేమెంట్లను బైపాస్ చేయాలని గత కొంత కాలంగా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. దీంతో డాలర్‌పై ఆధారపడడం తగ్గనుంది. కరెన్సీ అస్థిరతను కూడా తగ్గించవచ్చని నిపుణులు భావిస్తున్నారు. యుఎస్ డాలర్‌కు ప్రత్యామ్నాయాల కోసం ప్రపంచవ్యాప్తంగా దేశాలను బలవంతం చేసే పరిస్థితులను వాషింగ్టన్ సృష్టించిందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)లోని రష్యా ప్రతినిధి అలెక్సీ మోజిన్ అన్నారు. ఇప్పటికే ఇరానియన్లు, బ్రెజిలియన్లు, సౌదీలు ఇప్పటికే చైనాతో మాత్రమే కాకుండా, ఇతర దేశాలతో కూడా యువాన్‌లో వాణిజ్య చెల్లింపులు చేస్తున్నాయి. అమెరికా డాలర్లను జాతీయ ప్రయోజనాలు, ఆర్థిక బాధ్యతల కోసం ఉపయోగిస్తోంది. ఇది ఒక దేశానికి చెందినది, అలా అని అందరూ దీనినే ప్రపంచవ్యాప్తంగా విస్తృత స్థాయిలో ఉపయోగించాలనడం తప్పని అనేక దేశాలు అభిప్రాయపడుతున్నాయి. దశాబ్దాలుగా అంతర్జాతీయ చెల్లింపుల్లో పాతుకుపోయిన అమెరికా డాలర్ గ్లోబల్ దేశాల మధ్య చెల్లింపులు, విదేశీ నిల్వల రూపంలో డిపాజిట్లను కలిగి ఉంది. అందువల్ల ప్రపంచవ్యాప్తంగా దాని ప్రాబల్యం ఏర్పడింది. కానీ ఇప్పుడు దానికి చెల్లుచీటీ పడుతోంది. ఇరాన్, బ్రెజిల్, సౌదీ అరేబియా వంటి దేశాలు తమ జాతీయ కరెన్సీలను వాణిజ్యంలో ఎక్కువగా ఉపయోగిస్తున్నాయి. అయితే సెంట్రల్ బ్యాంకుల వార్షిక సర్వే ప్రకారం, డాలర్ రానున్న దశాబ్దంలో ప్రపంచంలోని ఆధిపత్య రిజర్వ్ కరెన్సీగా దాని స్థానాన్ని కొనసాగించవచ్చని భావిస్తున్నారు.

# సీనియర్ సిటిజన్లకు అధిక వడ్డీరేట్లు

**ముంబై, జులై 2:** ద్రవ్యోల్బణం కట్టడికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెపో రేటును పెంచిన విషయం విదితమే. అయితే ఈ మధ్యకాలంలో రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడంతో గత రెండు మానిటరీ పాలసీ కమిటీ సమావేశాల్లో రిజర్వ్ బ్యాంకు రెపోరేటను యధావిధిగా కొనసాగించింది. ప్రభుత్వ బ్యాంకుల నుంచి మొదలుకుని ప్రైవేట్ రంగ బ్యాంకుల వరకు అన్నీ కూడా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచాయి. అయితే ప్రభుత్వ రంగ బ్యాంకులతో పోలిస్తే ప్రైవేట్‌బ్యాంకులు ఎక్కువ వడ్డీరేట్లను అందిస్తూ వినియోగదారులను తమ వైపు తిప్పుకుంటున్నాయి. ముఖ్యంగా సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేకంగా ఎక్కువ వడ్డీరేట్లను ఆఫర్ చేస్తున్నాయి. అందులో ఐదు బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు అధిక వడ్డీ రేటును అందిస్తున్నాయి. సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు: ఈ బ్యాంకులో 5 సంవత్సరాల పాటు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినట్లయితే అధికంగా 9.6 శాతం వడ్డీరేటును పొందవచ్చు. ఇంకా 999 రోజుల పాటు ప్రత్యేక ఫిక్స్‌డ్




డిపాజిట్‌పై 9శాతం వడ్డీరేటు అందుబాటులో ఉంది. యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు: ఈ ప్రైవేట్ రంగ బ్యాంకులో ప్రత్యేకంగా 181 నుంచి 201 రోజుల మధ్య గల ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం అందుబాటులో ఉంది. ఈ ఎఫ్‌డిపై వడ్డీరేటు 9.25 శాతంగా ఉంది. అలాగే బ్యాంకు 1001 రోజుల ప్రత్యేక మెచ్యూరిటీ ఎఫ్‌డిపై 9.50 శాతం వడ్డీరేటును అందిస్తుంది. ఇఎస్ఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు: ఈ బ్యాంకు 2 నుంచి 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్‌లకు 9శాతం వడ్డీరేటును అందిస్తుంది. ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు: సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేకంగా 1000 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను తీసుకొచ్చారు. ఈ ఎఫ్‌డిలో వారికి 9.11 శాతం వడ్డీ రేటును ఆఫర్ చేస్తుంది. జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్: సీనియర్ సిటిజన్ల కోసమే ప్రత్యేకంగా 366-499 రోజులు, 501-730 రోజులు, ఓన్లీ 500 రోజుల మెచ్యూరిటీ వ్యవధి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 9శాతం వడ్డీరేటు లభిస్తుంది.

# ఐపిఒకు సెన్‌కో గోల్డ్

**ముంబై, జులై 2:** ప్రముఖ ఆభరణాల తయారీ సంస్థ సెన్‌కో గోల్డ్ ఐపిఒ ఈ నెల 4-6 తేదీ మధ్య జరగనుంది. ఈ పబ్లిక్ ఆఫర్ ద్వారా సంస్థ రూ.405 కోట్ల నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మొత్తంలో ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.135 కోట్ల విలువైన షేర్లను విక్రయించనుండగా, ప్రైస్ బ్యాండ్ రూ.301-317గా నిర్ణయించారు. యాంకర్ ఇన్వెస్టర్ల కోసం జులై 3న ఐపిఒ ప్రారంభం కానుండగా, 11న షేర్లను కేటాయించనున్నట్లు కంపెనీ తెలిపింది. జులై 14న




కంపెనీ షేర్లు స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అవనున్నాయి. ఐపిఒ ద్వారా వచ్చే నిధులను కంపెనీ కార్యకలాపాలతో పాటు నిర్వహణ అవసరాలకోసం వినియోగించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. దేశంలోని 13 రాష్ట్రాల్లో 136 షోరూమ్‌లను నిర్వహిస్తున్న సెన్‌కో గోల్డ్ అండ్ డైమండ్స్ బంగారంతో పాటు వజ్రాల ఆభరణాలను విక్రయిస్తుంది. ఈ యేడాది మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి కంపెనీ రూ.4,108 కోట్ల ఆదాయన్ని ఆర్జించింది.

# బ్యాంకుల్లోనూ మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ స్కీమ్

**న్యూఢిల్లీ, జులై 2:** మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ 2023 స్కీమ్ ఇక ప్రభుత్వ రంగ, ప్రైవేట్ బ్యాంకుల్లోనూ అందుబాటులోకి రానుంది. ఆర్థిక వ్యవహారాల శాఖ ఈ మేరకు ఒక నోటిఫికేషన్ జారీచేసింది. బాలికలు, మహిళల ఆర్థిక భద్రత లక్ష్యంగా 2023 ఏప్రిల్ నుంచి ఈ పథకం పోస్టాఫీసుల్లో మాత్రమే అమల్లోకి వచ్చిన విషయం విదితమే. ఈ పథకం కింద చేసిన డిపాజిట్ సంవత్సరానికి 7.5 శాతం వడ్డీని కలిగి ఉంటుంది. త్రైమాసిక చక్రవడ్డీని కలుపుకుంటే 7.7శాతం వడ్డీ వరకూ ప్రయోజనం లభిస్తుంది. కనిష్ఠంగా రూ.1,000, గరిష్ఠంగా రూ.2,00,000 వరకూ డిపాజిట్ చేయవచ్చు. మెచ్యూరిటీ వ్యవధి రెండేళ్లు. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో చిన్న పొదుపు పథకాలపై వడ్డీరేటు ఇప్పుడు 4శాతం నుంచి 8.2శాతం వరకు ఉంటుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్, కిసాన్ వికాస్ పత్ర, సుకన్య సమృద్ధి ఖాతా పథకం వంటి పథకాలపై వడ్డీరేట్లు యధాతథంగా ఉంచింది.



## వాణిజ్యం

# భారత్‌లో విదేశీ జమలపై పన్ను పెంపు

**న్యూఢిల్లీ, జులై 2:** పన్ను వసూలు నిబంధనలు మారుతున్నాయి. టాక్స్ కలెక్షన్ సోర్స్ (టిసిఎస్) నిబంధనలలో మార్పులు చేస్తున్నట్లు గతంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ప్రచురించింది. ఈ నిబంధన జులై నుంచి అమల్లోకి రావాల్సి ఉన్నప్పటికీ, కొత్త టిసిఎస్ కలెక్షన్ రేటు అక్టోబరు 1 నుంచి అమల్లోకి వస్తుందని కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్‌లో జులై 1 నుంచి అమల్లోకి రావాల్సిన టిసిఎస్ రేటు పెంపు అక్టోబర్ 1, 2023 నుంచి అమల్లోకి రాబోతోంది. ఒక్కోవ్యక్తికి యేడాదికి రూ.7 లక్షల వరకు విదేశీ టూర్ ప్యాకేజీలపై టిసిఎస్ 5 శాతం విధించబడుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. నివేదిక ప్రకారం, ఎల్ఆర్ఎస్ కింద టిసిఎస్ రేట్లలో ఎటువంటి మార్పు ఉండదు. యేడాదికి ఏడు లక్షల వరకు ఇన్‌కమ్ ఉండే వ్యక్తులకు టిసిఎస్ టాక్స్ నుంచి ఉపశమనం కలుగుతుంది. అక్టోబరు 1 నుంచి విదేశీ క్రెడిట్ కార్డు ఖర్చులపై టిసిఎస్ ఉంటుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకారం, 7లక్షల రూపాయల కంటే ఎక్కువ ఎల్ఆర్ఎస్ చెల్లింపు విషయంలో అదనపు టిసిఎస్ చెల్లించాలి. ఈ సంవత్సరం యూనియన్ బడ్జెట్‌లో ఎల్ఆర్ఎస్ కింద టిసిఎస్ రేటును 5శాతం నుంచి 20శాతానికి పెంచారు. ఎల్ఆర్ఎస్ కింద ఎవరైనా ఒక ఆర్థిక సంవత్సరంలో 2,50,000 డాలర్ల వరకు డబ్బులు విదేశాలకు




పంపొచ్చు. ట్రావెల్, బిజినెస్ ట్రిప్స్, ఉపాధి కోసం విదేశాలకు వెళ్లడం, మెడికల్ అవసరాలు, విద్యా, డొనేషన్, బహుమతులు, వలస పోవడం, బంధువుల మెయింటెనెన్స్ లాంటి చెల్లింపులు చేయవచ్చు. ఇంతకుమించి పంపాలంటే ఆర్‌బిఐ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.

# డ్రోన్ కంపెనీ ఐపిఒ రికార్డుల మోత

**ముంబై, జులై 2:** ఇటీవల మార్కెట్లోకి వస్తున్న ఐపిఒలు ఇన్వెస్టర్ల నుంచి మంచి ఆదరణ పొందుతున్నాయి. ఈ క్రమంలో వచ్చిన డ్రోన్ తయారీ వ్యాపారంలో ఉన్న కంపెనీలు మంచి రాబడులను అందిస్తున్నాయి. తాజాగా మార్కెట్లోకి వచ్చిన డ్రోన్ తయారీ సంస్థ ఐడియాఫోర్జ్ టెక్నాలజీ ఐపిఒ మంచి స్పందనను పొందింది. ఈ క్రమంలో మొత్తం 106.05 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. 2022 తర్వాత 100 రెట్లకు పైగా ఇన్వెస్టర్ల నుంచి డిమాండ్ పొందిన ఏకైక ఐపిఒగా కంపెనీ చరిత్ర సృష్టించింది. రిటైల్ ఇన్వెస్టర్లు కూడా కంపెనీ ఐపిఒపై భారీగా పందెం వేస్తున్నారు. ఐపిఒలో పెట్టుబడి పెట్టిన వారి వివరాలను గమనిస్తే ప్రధానంగా అర్హత కలిగిన సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి భారీగా డిమాండ్ కనిపించింది. వారికి ఎలాట్ చేసిన కోటా 125.81 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఆ తర్వాత రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 84.16 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలు దారుల కోటా 80.58రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. దీంతో కంపెనీ షేర్లకు గ్రేమార్కెట్లో కూడా భారీ ప్రీమియం పలుకుతోంది. ఐడియాఫోర్జ్ టెక్నాలజీ ఐపిఒకి గ్రే మార్కెట్‌లోనూ బలమైన స్పందన లభించింది. ప్రస్తుతం గ్రే మార్కెట్లో కంపెనీ షేర్లు ఒక్కొక్కటి రూ.550 ప్రీమియంతో ట్రేడవుతున్నాయి. ఐపిఒ కోసం ఒక్కో షేరు ధర ప్రైస్ బ్యాండ్ రూ.638-672గా కంపెనీ నిర్ణయించింది. ఇన్వెస్టర్లకు కంపెనీ షేర్లు రూ.672 ఎగువ



ధర వద్ద కేటాయించబడి, గ్రే మార్కెట్ ప్రీమియం రూ.550 వద్ద షేర్లు లిస్టింగ్‌కి అడుగు పెడితే ఒక్కో షేరు రూ.1,222 వద్ద ఎక్ఛేంజీల్లో అడుగుపెడతాయి. అంటే పెట్టుబడిదారులు తమ ఇన్వెస్ట్‌మెంట్‌పై లిస్టింగ్ రోజున 80శాతం కంటే ఎక్కువ లాభం పొందవచ్చు. షేర్ల కేటాయింపు జులై 5న జరగనుండగా, వాటి లిస్టింగ్ జులై 10న జరగనుంది. ఈ ఐపిఒ ద్వారా కంపెనీ 567 కోట్ల రూపాయలను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.